"నీరే నిప్పుగా మారితే వెలుగే చీకటి రువ్వితే పొగలో సెగలో మమతల పూవ్వులు కాలిపోయేనా " వడ్డేపల్లి కృష్ణ పెద్దరికం సినిమాలో రాసిన పాట వ్యక్తీకరించినట్లు తెలుగు తల్లి వేదనకు గురవుతున్న తరుణమిది. నాగార్జునసాగర్ డ్యామ్ కట్ట ఇప్పుడు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య వాఘా బార్డర్‌గా మారింది. అక్కడ ఇరు రాష్ట్రాల పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. ఇరు రాష్ట్రాలు పంతాలకు పోయి దురుసుగా వ్యవహరిస్తుండటంతో సామాన్యులకు ప్రాణాంతకంగా మారుతోన్నది. 2023 ఫిబ్రవరి9 విద్యుత్ తయారీ కేంద్రం నుంచి ఆకస్మికంగా ఏ హెచ్చరిక లేకుండా నీటిని విడుదల చేయడంతో కృష్ణానది తీరంలో ఉపనయం వేడుకలో వున్న నాగరాజు చంద్రకాంత్, వాచస్పతి మృత్యువాత పడ్డారు. ఓవైపు గోదావరి కావేరి నదుల అనుసంధానం కోసం ఇచ్చంపల్లి వద్ద బ్యారేజి నిర్మించి 149.93 టిఎంసిల నీటిని కావేరి బేసిన్‌కు తరలించాలని జాతీయ జల అభివృద్ధి సంస్థ నదుల అనుసంధాన టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్ వెదిర శ్రీరాం కసరత్తు వేగంగా జరుగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రత్యక్షంగా నీటి కోసం తలపడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ నాగార్జునసాగర్ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం నిర్వహించాలి. 2014లో శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రం తమ భూభాగంలో వుందనే సాకుతో తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది. అంతేకాదు అదే సాకు తీసుకొని తెలంగాణ ప్రభుత్వం పులిచింతల విద్యుత్ కేంద్రాన్ని సైతం తన ఆధీనంలో తీసుకొంది. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలంగాణ భూభాగంలో వుండటంతో ఆయన సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా ఆ ప్రభుత్వానికి యాజమాన్య హక్కు వుంటుందని మిన్నకుండిపోయారు. కానీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ వచ్చిన నాటినుంచి రాయలసీమ నీటి హక్కులు కోల్పోతుందని పేచి పెట్టడం ప్రారంభించారు. దీనికి తోడు నాగార్జున సాగర్‌లో నీటి నిల్వాలు అడుగంటడంతో తాగునీటి అవసరాలు కోసం ఒత్తిడిపెరుగుతోన్నది. కృష్ణాజలాల పున:పరిశీలన అనడంతో ఎపికి తీవ్ర మంటపుట్టింది. కృష్ణానది జలాల పంపిణీ పున:పరిశీలిస్తామని కేంద్రం ప్రకటనచేసినాటి నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరం తెలుపుతోన్నది. తెలంగాణ ప్రభుత్వం కేంద్రప్రభుత్వ నిర్ణయం స్వాగతించింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం నుంచి అక్రమంగా తెలంగాణ నీటిని తరలించుకునే అవకాశం వుందని ఏపి ప్రభుత్వం గట్టిగా వాదిస్తున్నది. కృష్ణానది యాజమాన్య బోర్డుకు తెలంగాణ గత మూడు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ తనకు కేటా



యించిన నీటి పరిమాణం కంటే ఎక్కువ మొత్తం వాడుతోన్నదని ఈ యేడు తెలంగాణ అవసరాలకు నాగార్జున సాగర్ నుంచి అంతే మొత్తం నీటిని తీసుకుంటామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంతో వివాదం చెలరేగింది. గుంటూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాలో తాగునీటి అవసరాల కోసం నీటి విడుదల చేయాలనే ఏపి ప్రభుత్వం విజ్ఞప్తిని తెలంగాణ సర్కార్ పట్టించుకోలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాలుగేళ్లుగా కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తున్నది. గుంటూరు పల్నాడు బాపట్ల ప్రకాశంజిల్లాలో చెరువులు నవంబర్ రెండోవారం వరకు పూర్తిగా ఎండిపోయాయి. భూగర్భజలాలు కూడా అడుగంటి ప్రజలు మంచినీటి కోసం అల్లాడుతున్నారు. దీనితో జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున సిఇ మురళీనాథ్‌రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు జలవనరులశాఖ అధికారులు నాగార్జున సాగర్‌కు చేరుకొని రాష్ట్రభూభాగంలో వున్న నాగార్జునసాగర్ స్పిల్‌వే 13 క్లస్టర్ గేట్లతో సహా కుడికాలువ హెడ్ రెగ్యులేటర్‌ను సాగర్ సగభాగం తమ ఆధీనంలోకి తీసుకున్నారు. తెలంగాణ పోలీసులు మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి అక్కడికి చేరుకొని ముళ్లకంచెలు తొలగించాలని ఆంధ్రప్రదేశ్ పోలీసులను నీటి పారుదల శాఖ అధికారులను కోరారు వారు ససేమిరా అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదలశాఖ అధికారులు కుడికాలు ద్వారా2,300క్యూసెక్కుల నీటిని దౌర్జన్యంగా విడుదలచేశారు. మరోవైపు నాగార్జున సాగర్ వద్ద ఇరు రాష్ట్రపోలీ సులు పెద్ద ఎత్తున మోహరించడం బారికెడ్లు ఏర్పాటుతో ఉద్రికత్త నెలకొంది. కృష్ణానదిపైఉన్న శ్రీశైలం, పులిచింతల, నాగార్జునసాగర్ జలాశయాలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మధ్యగొడవలకు మూల కారణంగా మారింది. తెలంగాణ సర్కార్ అక్రమంగా నిర్మించే ప్రాజెక్టులను నిలిపివేయాలని జగన్ సర్కార్ కేంద్రప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తుండటంతో వివాదం మొదలైంది. ఆంధ్రప్రదేశ్ కూడా తెలంగాణ ప్రభుత్వంవలే శ్రీశైలంనుంచి 800అడుగుల స్థాయిలో నుంచి నీటిని పోతిరెడ్డి పాడు హెడ్‌రెగ్యులేటర్ లోకి రోజుకు 3టిఎం సిలను ఎత్తిపోసేలా రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టడం తెలంగాణ సర్కార్ అభ్యంతం చెబుతోన్నది. శ్రీశైలం ఎడమగట్టుపైవున్న విద్యుత్ కేంద్రాలను తెలంగాణ స్వాధీనం చేసుకొని నిరంతరం జెన్‌కో ద్వారా విద్యుత్ తయారీకి పాల్పడుతుంది. అయితే ఆంధ్రప్రదేశ్ మాత్రం సాగర్‌స్పిల్‌వే 13 గేట్లతోపాటు కుడికాలువ హెడ్‌రెగ్యులరేటర్‌ను రాష్ట్రానికి అప్పగించాలని లేదంటే ఉమ్మడి ప్రాజెక్టులను బోర్డు పరిధిలోకి తీసుకోవాలని జగన్ డిమాండ్ చేస్తూవస్తున్నారు. తెలంగాణలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మాకు సంబంధం లేదని కృష్ణానదిలో మా వాటా మాకు కావాల్సిందే అని ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖమంత్రి అంబటి రాంబాబు గురువారంనాటి వివాదంపై స్పందిస్తూ అన్నారు. నాగార్జున సాగర్‌పై దండయాత్ర కొంతమంది చిత్రీకరణ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ పోలీ సులు నమోదుచేసిన కేసులు చెల్లవు అని అన్నారు. నాగార్జున సాగర్ కుడికాలువ నుంచినీరు తీసుకోకుండా ఆపాలని ఏపిప్రభుత్వానికి కృష్ణాబోర్డు ఆదేశించింది. ఏపి జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శికి కెఆర్‌ఎంబి సభ్య కార్యదర్శి లేఖరాశారు. అక్టోబర్ నెలకోసం అడిగిన 5టిఎంసిల నీటిలో ఇప్పటికే 5.01 టిఎంసిల నీటిని విడుదలచేసినట్లు లేఖలోపేర్కొంది. నవం బర్ 30 తరువాత నీటివిడుదలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఏలాంటి వినతి అందలేదని కెఆర్‌ఎంబి స్పష్టంచేసింది. కెఆర్‌ఎంబి ఆదేశాలు ఏపి ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టించుకోలేదని కుడికాలువ నుంచి నీటి విడుదల కొనసాగుతోంది. మరోవైపు నల్లగొండ జిల్లా సాగర్‌డ్యామ్ వద్ద పోలీసులపహారా కొనసాగుతోన్నది. ముళ్ల కంచెల నడుమ సాగర్‌డ్యామ్‌పై పోలీసులు బందోబస్తు చేస్తున్నారు. ఏపివైపు భారీగా పోలీసులు మోహరించారు. తెలంగాణ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. కృష్ణాబోర్డు అధికారులు సాగర్ వద్ద పరిస్థితి సమీక్షించారు. నాగార్జునసాగర్ నుంచి నీటివిడుదల విషయంలో యథాతస్థితి కొనసాగించాలని కేంద్ర హోంశాఖ కార్యదరి అజయ్‌కుమార్ భల్లా ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలప్రభుత్వ కార్యదర్శులు, డిజిపిలతో శుక్రవారం కేంద్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి శనివారం కూడా హైబ్రీడ్‌మోడ్‌లో తెలంగాణఏపి సిఎస్‌లతో అయ్యారు. సాగర్ జలాల విడుదల విషయంలో నవంబర్ 29కి ముందు ఉన్న పరిస్థితి కొనసాగిస్తూ డ్యామ్ నిర్వహణన బాధ్యత కృష్ణానదియాజమాన్య బోర్డుకు, రక్షణబాధ్యతలు సిఆర్‌పిఎఫ్‌కు అప్పగించ స్తున్నట్లు కేంద్రహోంశాఖ కార్యదర్శి ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలు అంగీకరించాయి. తెలంగాణ ముఖ్యకార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ నవంబర్ 29వతేది రాత్రిఆంధ్రకు చెందిన దాదాపు 500 సాయుధ పోలీసులు ఎన్ఎస్‌పి డ్యామ్‌పైకి వచ్చి సిసి కెమెరాలు ధ్వంసం చేయడంతోపాటు 5,7నంబర్‌గేట్లు తెరి దాదాపు ఐదువేత క్యూసెక్కుల నీటిని విడుదలచేశారని ఆరోపించారు. తెలంగాణశాసన సభ ఎన్నికల నిర్వహణలో ఉండగా ఏపి ప్రభుత్వం చేసిన చర్య రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యసృష్టించింది. ఏపిప్రభుత్వం ఈవిధమైన అతక్రమణలకు పాల్పడటం ఇది రెండోసారి. ఏపి చర్యలతో హైదరాబాద్‌నగరంతో పాటు పరిసరప్రాంతాకు చెందిన రెండు కోట్ల మంది ప్రజలతాగునీటి అసరాలపై తీవ్రఆటంకం కలుగుతోందని ఆమె వివరించారు. 2014నుంచి కొనసాగుతున్న మాదిరిగానే స్టేటస్‌కోని కొనసాగించాలని అనిశాంతికుమారి కోరారు హైబ్రీడ్‌మోడ్‌లో ఏపి సిఎస్‌తో కేంద్ర సిఎస్ సమావేశం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కృష్ణానది జలాల వివాదంపై కేంద్ర సిఎస్ ప్రత్యేక దృష్టిసారించింది. ●

# మృత్యుంజయులు..

ఉత్తరాఖండ్

**ఎ.వి.వి ప్రసాద్**

ఆ 41 మంది నిజంగా మృత్యుంజయులే. ఉత్తర కాశీలోని సిల్‌క్యారా సొరంగంలో చిక్కుకొని 17 రోజులపాటు మృత్యువుతో పోరాడి బయటికి వచ్చిన ఆ కార్మికులందరిని చూసి వారి బంధుమిత్రులే కాదు, దేశ ప్రజలందరు కూడా అమితానందం పొందారు. గత మంగళవారం (28 నవంబరు) రాత్రి ఆ 41 మంది ఒకరొకరుగా బయటకు వస్తుంటే ఆ దృశ్యాన్ని చూడడానికి అంతా టీవీలకు అతుక్కుపోయారు. వారు క్షేమంగా తిరిగి బయటపడినందుకు, దాని వెనుక ఎంతో శ్రమించిన వివిధ ప్రభుత్వ విభాగాల సిబ్బందిని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అందరు ఎంతో అభినందించారు. ఆ కార్మికుల కోసం దేశ ప్రజలందరు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూశారు. చివరికి అవాంఛనీయ ఘటన ఏదైనా జరుగుతుందేమోనని అంతా ఎంతో టెన్షన్ పడ్డారు. అయితే అందరు క్షేమంగా, సురక్షితంగా బయటకు రావడంతో ప్రజలందరు కూడా హాయిగా ఊపిరిపీల్చుకున్నారు. అందుకే అసలైన మృత్యుంజయులంటే వారే అని చెప్పాలి. 17 రోజుల పాటు వారు ఎదుర్కొన్న పరిస్థితిని చూస్తే చివరికి ఏమవుతుందోననే భయం, ఆందోళన అందరిలోను ఆవహించాయి. కేంద్రం, ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఎన్నో మార్గాలను అనుసరించి వారిని బయటకుతెచ్చే ప్రయత్నాలు చేశాయి. అన్నీ విఫలం కావడంతో ఆశలు వదులుకోవలసిన పరిస్థితి కూడా ఏర్పడింది. కానీ చివరగా 'ర్యాట్-హోల్' మైనింగ్ విధానం కూడా అనుసరించి చూద్దామని ప్రయత్నించారు. ఆ విధానం మనదేశంలో గతంలోనే నిషేధానికి గురైంది. అయినా సరే, ఒక ప్రయత్నం చేద్దామని చూశారు. అదే ఫలించి ఆ 41 మంది కార్మికులను జాగ్రత్తగా బయటకు రప్పించిందంటే ఆ తతంగమంతా ఎంతో విచిత్రంగా కనిపించింది. సొరంగాలు తవ్వడం, గనులలో అక్రమతవ్వకాలు జరపడం అప్పుడప్పుడు వినపడుతూనే ఉంటాయి. వాటిలో చిక్కుకొని ఎందరో మరణిస్తూంటారు కూడా. ప్రభుత్వం అధికారికంగా తవ్వకాలు జరిపినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొన్నా, అక్రమ తవ్వకాలలో అటువంటి జాగ్రత్తలు ఉండకపోవడంతో వారు తరచుగా ప్రమాదాలను ఎదుర్కొంటూ ఉంటారు. కానీ ఈ సిల్‌క్యారా సొరంగాన్ని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా నిర్మిస్తుండడంతో చాలా జాగ్రత్తలే తీసుకొని పనులు ప్రారంభించారు. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 900 కి.మీ 'చార్‌ధామ్ యాత్ర ఆల్‌వెదర్ రోడ్' ప్రాజెక్టులో భాగంగా సిల్‌క్యారా సొరంగం నిర్మిస్తున్నారు. ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్‌లో భాగమైన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బదరీనాథ్ క్షేత్రాలను అనుసంధానించడానికి కేంద్రం రూ.12000 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. అన్నిరకాల వాతావరణ పరిస్థితులలో నాలుగు క్షేత్రాలను చుట్టి రావడానికి వీలుగా ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఉద్దేశ్యం మంచిదే.



కార్మికులు

ఈ ప్రాజెక్టు అంచనా ప్రకారం 2020మార్చి నాటికే పూర్తికావలసి ఉన్నా, రకరకాల కారణాలవల్ల నెమ్మదిగా సాగి ఇప్పటిదాకా వచ్చింది. ఇంకా చాలా భాగం ఉంది. కానీ మధ్యలోనే తవ్వుతున్న సొరంగం నవంబర్ 12న కూలిపోయింది. అప్పటికి పనిచేస్తున్న 41 మందికార్మికులు ఆ శిథిలాలమధ్య చిక్కుకుపోయారు. అయితే అదృష్టవశాత్తు వారు చిక్కుకొన్న ప్రదేశంలో భారీ మట్టి పెళ్లలేవీ విరిగిపడకపోవడంతో అంతా ప్రాణాలు దక్కించుకొన్నారు. కానీ ఆ 17 రోజులు నరకయాతను అనుభవించారు. చుక్కనీరులేదు. మెతుకు తిండిలేదు. నాలుగైదు రోజులు తర్వాత అధికారులు పైపు ద్వారా చిరుతిళ్లు, ఆప్రదేశానికి పంపగలిగినా వారందరు చాలాతీవ్రమైన ఆకలి, దప్పిక బాధలు అనుభవించారు. తాము అనుభవించిన దారుణ పరిస్థితిని బయటకు వచ్చిన తర్వాత వారు వివరిస్తుంటే విన్నవారికి కళ్లు చెమర్చాయి. ఎన్డీఆర్ఎఫ్, బిఆర్ఓ, ఐటిబిపి, ఇంకా మరికొన్నిసంస్థలు సహాయక చర్యలు ప్రారంభించినా, ఎవరిలోను ప్రాణాలు దక్కుతాయనే ఆశకలగనేలేదు. కొన్ని స్టీలు పైపులను సొరంగంలోకి పంపించినప్పుడు మట్టిపెళ్లలు విరిగిపడడంతోఅయిదో రోజున ఆ ప్రయత్నాన్ని నిలిపివేశారు. తర్వాత అమెరికా నుంచి తెప్పించిన ఆగర్‌మెషీన్‌తో డ్రిల్లింగ్ జరిపారు కానీ అదికూడా తగిన ఫలితం ఇవ్వకపోవడంతో ప్రత్యామ్నాయం అన్వేషించారు. పదిరోజులు గడిచినా ఆశాజనకమైన పరిస్థితి కనిపించలేదు. ఎంతో శక్తిమంతమైన అగర్ మెషీన్‌బ్లేడ్లు కూడా విరిగిపోయాయి. వాటిని బయటకు తీయడం మరో సమస్యగా మారింది. కార్మికులు చిక్కుకున్న ప్రదేశం ఇంకో 12 మీటర్లు ఉండగా డ్రిల్లింగ్ ఆపవలసి వచ్చింది. ఇకవేరే ప్రత్యామ్నాయంలేక 2014లోనే నిషేధించిన 'ర్యాట్ హోల్' విధానం అవలంభించాలని నిర్ణయించి ఆ నిపుణులను రప్పించారు. టన్నెల్‌పై భాగం నుంచి నిలువుగా 36 మీటర్ల మేర రంధ్రం చేయడంతో ర్యాట్‌హోల్ మైనర్లులోనికి ప్రవేశించి కార్మికులందరిని 17వ రోజురాత్రి జాగ్రత్తగా బయటకు తీసుకురాగలిగారు. చిన్నచిన్న పనిముట్లతో గోతుల్లోకి దిగ ఎలుకలా తొలుచుకుంటూ వెళ్లే ర్యాట్‌హోల్ విధానాన్ని ముందే అనుసరించి ఉంటే ఆ కార్మికులు చాలాతేలికగా బయటకు వచ్చిఉండేవారేమో. అధునాతనమైన విదేశీయంత్రాలు చేయలేని పని 'నాటు మందు' తరహాలో ఆ సాధారణ సిబ్బంది అసాధారణ ప్రయత్నం చేసి కార్మికులందరిని రక్షించగలిగారు. ఇటువంటి చాలా అరుదైన ఘటనలు. వాటి నుంచే పాఠాలు నేర్చుకోవలసి ఉంటుంది. సొరంగ తవ్వకాలు వంటి ప్రమాదకరమైన పనులు చేపట్టినప్పుడు అటువంటి 'ర్యాట్ మైనర్స్'ను పక్కనే ఉంచుకోవాలని ఈ ఉదంతంనుంచి గ్రహించవలసి ఉంటుంది. ఇలాంటి ప్రమాదాలు గతంలో కొన్ని జరిగాయి. వాటి నుంచి ఏమీ నేర్చుకోలేదు గనుకనే సిల్‌క్యారా అనుభవం వచ్చింది. ఇకనైనా తగిన జాగ్రత్తలు తీసుకొంటారని భావించాలి. ●

# జనాభా వృద్ధిపై పుతిన్ ఫోకస్

రష్యా

**గన్ని మోహన్**

పదవీకాంక్షతో ప్రత్యర్థులను ఎలా కట్టడి చేయాలా అన్న ప్రణాళికలతో నిత్యం గడిపే రాజ్యాధినేతలకు ఇప్పుడు జనాభా పెరుగుదలపట్ల ఆసక్తి పెరిగింది. నిన్నమొన్నటివరకూ చైనా జనాభా నియంత్రణను కఠినంగా అమలుచేసి మిలిటరీ తరహాలో అణిచివేత చేసింది. కానీ సామాజిక పరిస్థితులను బేరీజు వేసుకుని దిగివచ్చి ఇద్దరుకంటే ఎక్కువమందిని కూడా కనొచ్చన్న సడలింపులు తెచ్చింది. అయినా కూడా చైనాలోని యువజనాభా ముందుగా పిల్లల్ని కనేందుకు ఇష్టపడటం లేదు. ముందు జీవితంలో స్థిరపడాలి ఆ తర్వాతనే పిల్లలు అంటూ మొండికేస్తున్నారు. ఇపుడు అదే పరిస్థితి రష్యాలో తలెత్తింది. యువజనాభా తగ్గిపోతుండటంతో కార్మిక శక్తి నిర్వీర్యం అవుతోంది. వృద్ధ జనాభాకు ప్రభుత్వపరమైన సంక్షేమ కార్యక్రమాలు అందించాలంటే ఆర్థికవృద్ధి పెరగాలి. అందుకు ఉత్పత్తిరంగం, సేవలరంగంతోపాటు ఇతరత్రా ఆర్థిక విధానాలు కూడా తోడవుతాయి. ఈలోపు యువజనాభా పెరగాలంటే దేశ ప్రజల్లో సంతానోత్పత్తి పెరగాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ బలంగా నమ్ముతూ ప్రతి మహిళా ఎనిమిది మందివరకూ పిల్లల్ని కనాలని రానున్న తరాల సంక్షేమం కోసం మనం ఇప్పటినుంచే బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. గత ఏడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రకటించినప్పటి నుంచి రష్యాపరంగా మూడు లక్షలమందికిపైగా సైనికులు అమరులయ్యారు. అంతేకాకుండా ఆ యుద్ధం కోసం ఉక్రెయిన్‌ను విలీనం చేసుకోవడం కోసం రష్యాలోని ప్రతి ఇంటినుంచి ఒకరు కనీసం సైన్యంలోకి రావాలని, కుటుంబ పెద్దలు యువతను ఒప్పించాలని పిలుపునిచ్చారు. దీనితో కొందరయితే దేశాన్నే వదిలి వెళ్లిపోయారు. రష్యాలో మన ముందుతరాలు మన నాయనమ్మ, ఆపై తరం కూడా ఎక్కువ మంది పిల్లల్ని కన్నారని, ఎనిమిది అంతకుమించిన సంతానం కూడా కలిగి ఉన్నారని గుర్తుచేస్తూ ఇపుడు మనం కూడా ఆ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. రష్యా ప్రజా మండలిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో 1990నుంచి రష్యాలో సంతానోత్పత్తి రేటు గణనీయంగా పెరుగుతోంది. దీనివల్ల జనాభా సమస్య తీవ్రస్థాయిలో ఎదురవుతోంది. దీనికితోడు ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించినప్పటినుంచి రష్యాలో యువజనాభా పెరగాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. ఇందుకోసమే కాకుండా రష్యా ప్రజల అభివృద్ధి కాంక్షించాలంటే ముందు జనాభా పెరగాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ భావించారు. అనేక జాతుల్లో ఇప్పటికీ బహుళ సంతానాన్ని కలిగి ఉన్నఅంశాన్ని గుర్తుచేస్తూ ఇపుడు రష్యా మహిళలు కూడా ఏడెనిమిది మందికి తగ్గకుండా పిల్లల్ని కనాలని పిలుపునిచ్చారు. రష్యాలో ప్రాచీన కాలంనుంచి వస్తున్న సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని చెపుతూ కుటుంబం అనేది దేశం, సమాజానికి పునాది వంటిదని చెపుతూ సంతానోత్పత్తిపై దృష్టి సారించాలనిపిలుపునిచ్చారు. వాస్తవానికి రష్యాలో ప్రజల సగటు జీవిత కాలం 71.34 సంవత్సరాలుగా ఉంది. మొత్తం జనాభాలో యువ జనాభా తగ్గిపోతోంది. కాగా ప్రస్తుతం జననాల రేటు రష్యాలోప్రతి మహిళకు 1.5గాఉంది. అంటే ఇద్దరు కంటే తక్కువగానే ఉంది. అదే యూరోపియన్ దేశాల్లో అయితే సగటున ప్రతి మహిళ 2.1మందికి జన్మనిస్తున్నారు. ఇక మరణాలు చూస్తే ప్రతి వెయ్యి జనాభాలో 13.1 మంది చనిపోతున్నారు. జననాలు మాత్రం 9 మందిమాత్రమే. శిశుమరణాలు ప్రతి వెయ్యిమందిలో 4.5 నమోదవుతున్నాయి. ప్రతి వెయ్యిమందిలో తొమ్మిది మంది వలసలుపోతున్నారు. ఇపుడున్న జనాభాను నిశితంగాపరిశీలిస్తే రష్యాలో 45నుంచి 64ఏళ్లమధ్య వయసున్న వారే ఎక్కువ మందిఉన్నారు. వీరు జనాభాలో 26.55శాతంగా ఉంది. ఇక 65 ఏళ్లకు పైబడిన వారు15.6శాతంగా ఉన్నారు. అందుకోసమే కార్మికశక్తి పడిపోతోందని, ఉత్పత్తి, అభివృద్ధి కుంటుపడకుండా ఉండాలంటే ఇపుడు సంతానోత్పత్తి పెరగాలని, యువ జనాభా పెరిగితేనే దేశంలో కార్మిక ఉపాధి కల్పన మరింతపెరుగుతుందని పుతిన్ నమ్ముతున్నారు. అందుకోసమే ఇపుడు పదిమందిని ప్రసవించినా పర్వాలేదన్న సడలింపులు ఒక్కసారిగా తెచ్చేసారు. రష్యాపై ప్రపంచ దేశాల ఆంక్షలు, ప్రత్యేకించి అమెరికాతో ఆర్థిక ఆంక్షలు వంటివి దేశ ఆర్థికవృద్ధిని దెబ్బతీసాయనే చెప్పాలి. రష్యా పరంగా ఆయుధసామగ్రి విక్రయాలకు పెట్టింది పేరు. అలాగే ముడిచమురు ప్రధాన వాణిజ్యంగా జరుగుతోంది వీటన్నింటికీ మూల కారణం యువజనాభా. కార్మికశక్తిని మరింతగా పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. ఆర్థికవృద్ధికి, దేశంలో ఉత్పత్తి సేవల రంగం కుదుటపడాలంటే ఇతరులపై ఆధారపడని వ్లాదిమిర్‌పుతిన్ జనాభా పెరుగుదలకు సంతానోత్పత్తి ఒక్కటే మూలమని భావించారు. ఇక రష్యాపరంగా చూస్తే మరణాలు కూడా పెరుగుతున్నాయి. ఇటీవలి కాలంలో కొవిడ్ మహమ్మారి ప్రతాపం కూడా జనాభా లోటుకు కారణం అయింది. లక్షలాది మంది వ్యాక్సిన్ అందక, చికిత్సలు అందక మృతిచెందారు. స్పుత్నిక్‌వి అనే వ్యాక్సిన్‌ను తీసుకువచ్చినా రష్యాలో అప్పటికే అమరులయ్యారు. ఇపుడు కొత్తగా ఉక్రెయిన్ యుద్ధం ఒకటి వచ్చిపడింది. దీనికి తోడు రష్యాకు దోస్తులుగా ఉండే దేశాలకు తరచూ మిలిటరీ సాయం కూడా అందిస్తున్నది. ప్రత్యేకించి కార్మికుల కొరతను ఎదుర్కొంటున్న రష్యాలో యువ జనాభా పెంపొందాలంటే ముందు సంతానోత్పత్తి పెరగాలన్నది రష్యా అధ్యక్షుడి సిద్ధాంతంగా ఉంది. అభివృద్ధి, సామాజిక సమతుల్యత కోసం ఇపుడు దేశాధినేతలు సంతానోత్పత్తిపై దృష్టిసారించారనడానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇచ్చిన పిలుపు ప్రత్యక్ష తార్కాణం అని చెప్పుకోవచ్చు. నిత్యం యుద్ధం, సరిహద్దుల్లో చొరబాట్లు, సామ్రాజ్య విస్తరణ కాంక్షలతో రగిలిపోయే దేశాధినేతలు సొంత దేశంలో సామాజిక సమీకరణలపై దృష్టిసారించడం సంతోషకరమైన అంశం. ●



వ్లాదిమిర్‌పుతిన్

# మరోసారి బహిర్గతమైన భాగ్యనగర్ ఓటర్ల బాధ్యతారాహిత్యం



యేచన్ చంద్రశేఖర్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3, 2023న గెజిట్ నోటిఫికేషన్ విడుదలచేయడంతో ప్రారంభమైన నామినేషన్ల పర్వం చివరి తేదీయైన 10 నవంబర్ 2023 వరకు కొనసాగింది. నామినేషన్ల ఉపసంహారణ తేదీ నాటికి 4,798 మంది అభ్యర్థులు, 5176నామినేషన్లు దాఖలు చేయగా అందులో 606నామినేషన్లు తిరస్కరించబడి మొత్తం 119 నియోజకవర్గాలకు గాను 2,898 నామినేషన్లు ఆమోదింపబడ్డాయి. అందులో 608 నామినేషన్ల ఉపసంహారణ అనంతరం 2290 అభ్యర్థులు బరిలో మిగలగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడం కోసం 36,655 పోలింగ్ స్టేషన్లలో 59,779 బాలెట్ యూనిట్లతో ఎన్నికలు నిర్వహించింది. కాగా ఈసారి శాసనసభ ఎన్నికలలో 1,58,71,493 పురుషులు, 1,58,43,339 స్త్రీలు, 2,557 ట్రాన్స్‌జెండర్స్ ఓటర్లు ఉన్నారు. 2,290 అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. నవంబర్ 30వ తేదీన జరిగిన పోలింగ్ ఫలితాలు డిసెంబర్ 3వ తేదీన ఓట్లలెక్కింపు జరుగుతుంది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకు గాను 18 నియోజకవర్గాలు ఎస్సీలకు, 9 నియోజకవర్గాలు ఎస్టీలకు కేటాయించబడినవి. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో నవంబర్ 30, 2023న అక్కడక్కడ చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ పూర్తి కావడంతో ఓట్ల లెక్కింపు కోసం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లను కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన తరువాత కొద్ది గంటల పాటు చురుగ్గా కొనసాగి మధ్యాహ్ననానికి కొంత మందగించినప్పటికీ తిరిగి సాయంతానికి వేగం పుంజుకుంది. రాష్ట్రం మొత్తం మీద 70.74 శాతం (2018తో పోలిస్తే మూడు శాతం తక్కువ) పోలింగ్ నమోదు కాగా భాగ్యనగరంలో మాత్రం ఎప్పటిలాగానే అత్యల్పంగా 39.97 శాతం పోలింగ్ నమోదయింది. ఈ విధంగా జంటనగరాల ఓటర్లు ప్రజాస్వ్యా స్ఫూర్తి పట్ల తమకు గల నిర్లిప్తతను అలసత్వాన్ని మరోసారి ప్రదర్శించుకున్నట్లయింది. రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలైన సిద్ధిపేటలో 77.19 శాతం, రాజన్న సిరిసిల్లలో 71.87 శాతం, కామారెడ్డిలో 71శాతం, కరీంనగర్ 69.22 శాతం పోలింగ్ నమోదయింది. కాగా మునుగోడులో అత్యధికంగా 91.50 శాతం, అత్యల్పంగా హైదరాబాద్ పాతబస్తీలోని యాఖుత్‌పురలో 31.60 శాతం పోలింగ్ నమోదయింది. కొన్ని కేంద్రాలలో ఇవిఎంలు మొరాయించడం తదితర కారణాల వలన పోలింగ్ దాదాపు రాత్రి తొమ్మిదిన్నర గంటల వరకు కూడా కొనసాగింది. అయితే ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకుని క్యూలో నిల్చున్న ఓటర్లను మాత్రమ ఓటు వేయడానికి అనుమతించారు. జంటనగరాలలోని వివిధ శాసనసభ నియోజకవర్గాలలో పోలింగ్ శాతం ఈ విధంగా ఉంది. బహదూర్‌పుర 39.11, చంద్రాయన్‌గుట్ట 39, చార్మినార్ 34.02, గోషామహల్ 45.79, జూబ్లీ హిల్స్ 44.20, కార్వాన్ 40.49, ఖైరతాబాద్ 45.50, మలకపేట్ 46.90, ముషీరాబాద్, నాంపల్లి 32.40, సనత్ నగర్ 51.86, సికింద్రాబాద్ 45.01, సికింద్రబాద్ కంటోన్మెంట్ 47.14, యాకుత్‌పుర 31.60 (వివిధ మాధ్యమాల ద్వారా లభించిన సమాచారం ఆధారంగా) జిల్లాలవారీగా చూస్తే యదాద్రి భువనగిరి జిల్లా 90.03 శాతంతో మొదటిస్థానంలో, 39.97 శాతంతో హైదరాబాద్ చివరి స్థానంలో నిలిచాయి. తెలంగాణలోని మొత్తం 33 జిల్లాల్లో అత్యధికంగా 15 అసెంబ్లీ నియోజకవర్గాలు కలిగిన హైదరాబాద్ జిల్లా పేలవమైన పోలింగ్ శాతంతో మరోసారి వార్తలకెక్కింది. హైదరాబాద్ తర్వాత మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 49.25 శాతం (సుమారు), రంగారెడ్డి జిల్లాలో 59.94 శాతం (సుమారు) పోలింగ్ నమోదైంది. కాగా ఈ మూడు ప్రాంతాలు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అంతర్భాగం కావడం గమనార్హం. జంటనగరాల్లోని ఓటర్లలో అవగాహన కల్పించడంతోపాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మెమో నెం.5087/ఇఎల్ఆసిఎస్.ఎ 28.11.2023 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంస్థలకు వేతనంతో కూడిన సాధారణ సెలవుదినంగా ప్రకటించినప్పటికీ హైదరాబాద్‌లో అత్యధికంగా విద్యావంతులైన పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ బూత్‌లకు వెళ్లేందుకు ఆసక్తి చూపకపోవడం ఆశ్చర్యం కలిగించకమానదు. రాజకీయ నాయకులను విమర్శించడంలో వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపడంలో సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టడంలో, దేశ రాష్ట్ర అభివృద్ధి గురించి హేళనగా మాట్లాడడంతో ఎంతో చురుకుగా ఉండే చాలామంది హైదరాబాద్ ఓటర్లు ఓటు వేసే విషయంలో మాత్రం నిర్లిప్తంగా, నిస్సత్తువగా వ్యవహరించడం ఎంత మాత్రం సమర్థనీయం కాదు. ఈ సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు జిహెచ్ఎంసి క్రీడాకారులు, సినీ ప్రముఖులు, స్థానిక ప్రభావశీలుర వీడియోలను సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేయడంతోపాటు ఎంజిబిఎస్, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లోని స్క్రీన్‌లపై కూడా ప్రదర్శించింది. అయితే పోలింగ్ వారాంతం(శుక్రవారం) కావడం, శని, ఆదివారాలు కూడా సెలవు రోజులు కావడంతో చాలా మంది ఐటీ, ఇతర ఉద్యోగులు ఓటింగ్‌కు దూరంగా ఉండి సరదాగా గడిపేందుకు మొగ్గుచూపారు. మొదటిసారి ఓటు హక్కు పొందిన ఓటర్లతో పాటు మరింత మంది యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఇది భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 25 జనవరి 2011 నుండి నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా యువ ఓటర్ల ద్వారా భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్ష పాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభా వితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము అని ప్రతిజ్ఞ చేయిస్తారు. అంతేకాక వివిధ స్వచ్ఛంద సంస్థలతోపాటు భారత్ స్కౌట్స్, బాల భటుల ద్వారా పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంతాలలోని వయోజనులు ఇతర ఓటర్లకు ఓటు హక్కుపై అవగా హనా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సగానికి పైగా హైదరాబాద్ ఓటర్లు అలసత్వంతో పోలింగ్‌లో పాల్గొనక పోగా ములుగు జిల్లా వాజేడు మండలం కొంగాల పంచాయతీ పరిధిలోని పెనుగోలు ఆదివాసీ కుటుంబాలు మూడు గుట్టలు ఎక్కి దిగి, మూడు వాగులు దాటి పదహారు కిలోమీటర్లు నడిచి పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవడం బహుదా ప్రశంసనీయం. 2024 ప్రథమార్థంలో లోక్‌సభ ఎన్నికలు రానున్న నేపథ్యంలో, పట్టణ ప్రాంత ఓటర్లు ప్రత్యేకించి హైదరాబాద్ ఓటర్ల దృక్పథంలో ప్రజాస్వామ్య విలువల పట్ల సానుకూల మార్పు ఏర్పడుతుందని భావిద్దాం. చైతన్యవంతులైన ఓటర్ల ద్వారానే విలువలతో కూడిన పటిష్టమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందన్నది నిర్వివాదాంశం. పోలింగ్‌లో పాల్గొనకుండా నిరాసక్తతను ప్రదర్శించే యువత ప్రత్యేకించి అమెరికా 35వ అధ్యక్షుడు జాన్‌ఎఫ్ కెన్నెడి 'మీ దేశం మీ కోసం ఏమి చేయగలదో అడగకండి- మీ దేశం కోసం మీరు ఏమి చేయగలరో అడగండి' అని ప్రసంగించిన చారిత్రాత్మక పదాలు సమాజ హితం కోసం ప్రతి అమెరికన్ ఏదో ఒక విధంగా సహకరించేలా ప్రభావితం చేయడంలో దోహదమయ్యాయన్న విషయాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకుని ప్రజాస్వామ్య పరిపుష్టికి సహకరించాలి. ●



*చైతన్యవంతులైన ఓటర్ల ద్వారానే విలువలతో కూడిన పటిష్టమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందన్నది నిర్వివాదాంశం. పోలింగ్‌లో పాల్గొనకుండా నిరాసక్తతను ప్రదర్శించే యువత ప్రత్యేకించి అమెరికా 35వ అధ్యక్షుడు జాన్‌ఎఫ్ కెన్నెడి 'మీ దేశం మీ కోసం ఏమి చేయగలదో అడగకండి- మీ దేశం కోసం మీరు ఏమి చేయగలరో అడగండి' అని ప్రసంగించిన చారిత్రాత్మక పదాలు సమాజ హితం కోసం ప్రతి అమెరికన్ ఏదో ఒక విధంగా సహకరించేలా ప్రభావితం చేయడంలో దోహదమయ్యాయన్న విషయాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకుని ప్రజాస్వామ్య పరిపుష్టికి సహకరించాలి.*

03-12Pg5:Layout 1 1/1/02 5:47 AM Page 1



# జనవరి 22న శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ



## అయోధ్యలో భారీగా ఏర్పాట్లు

## హాజరుకానున్న ప్రధాని మోడీ

**అయోధ్య,డిసెంబరు 2 :** యావత్తు భారతదేశం ఎంతో అసక్తి ఎదురు చూస్తున్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో చేపట్టిన రామమందిరం ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమైంది. ప్రాణపతిష్టాపన కార్యక్రమానికి మొత్తం 6,000 మంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. యావత్తు భారత దేశం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఉత్తర ప్రదేశ్‌లోని ఆయోధ్యలో చేపట్టిన రామ మందిరం ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమైంది. జనవరిలో ఈ ఆలయం భక్తులకు అందుబాటులోకి రానుంది. పదిరోజుల పాటు జరిగే ప్రతిష్ఠ ఉత్సవాలు వచ్చే ఏడాది జనవరి16న ప్రారంభమవుతాయి. ఆలయ గర్భగుడిలో రాముని విగ్రహ ప్రతిష్ఠను 2014 జనవరి 22 మధ్యాహ్నం 12.45-1.00గంట మధ్య నిర్వహించనున్నట్టు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్ఠాప మహోత్సవానికి ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ఇక ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమానికి మొత్తం 6,000 మంది ప్రముఖులు ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ పోస్టు ద్వారా అందరికీ ఆహ్వానాలు పంపినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. పూజారులు, దాతలు సహా దేశంలోని పలువురు రాజకీయ నాయకులు సహా మొత్తం 6,000 మంది అతిథులకు ఆహ్వానం పంపినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న పలువురు పూజారులు, సాధువులేకాదు, ప్రధాని మోడీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో సహా అగ్ర రాజకీయ నాయకులు కూడా జనవరి 22న జరిగే వేడుకల్లో పాల్గొననున్నారు. అయోధ్య సాధువులు అతిథులను సాదరంగా ఆహ్వానించనున్నారు. మరో వైపు రామమందిర ప్రారంభత్సవం సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జనవరి2024లో రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో అఖండ రామాయణం, హనుమాన్ చాలీసా పారాయణాలను నిర్వహించనుందని వారు వెల్లడించారు. మరోవైపు ఆలయ నిర్మాణ పనులుకూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది చివరికల్లా పూర్తవుతాయని రామజన్మభూమి క్షేత్ర ట్రస్ట్ ఇప్పటికే తెలిపింది.

**15 కల్లా అయోధ్యలో అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధం**

అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రామాలయం ప్రారంభోత్సవానికి ముందే అయోధ్య అంతర్జాతీయ విమానాశ్రయాన్ని సిద్ధంచేయనున్నట్లు యుపి ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ తెలిపారు. శనివారం ఆయన అయోధ్యలోనిర్మాణ కార్యక్రమాలను సమీక్షించిన తర్వాత మాట్లాడుతూ మొదటిదశ అంతర్జాతీయ విమానాశ్రయం ఈనెల 15వ తేదీకి సిద్ధం అవుతుందని, ఈ ఎయిర్ పోర్టును మర్యాద పురుషోత్తం శ్రీరాం అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరుపెడుతున్నట్లు తెలిపారు. ఈ విమానాశ్రయంలో బోయింగ్ 737, ఎయిర్‌బస్ 319, ఎయిర్‌బస్ 320 విమానాలను కూడా లాండింగ్ అయ్యేందుకు వీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కేంద్రపౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, సహాయ మంత్రి మేజర్‌జనరల్ వికెసింగ్‌లు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించిన మొత్తం డిజిటల్ నివేదికలను కేంద్ర మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి సమీక్షించారు. ప్రధాని మోడీ చూపించిన ప్రత్యేక శ్రద్ధ వల్లనే అయోధ్యలో రామమందిర నిర్మాణం శరవేగంగా సాగుతున్నదని అన్నారు. నవీన భారతావనికి కొత్త అయోధ్య ఇకపై కనిపిస్తుందని అన్నారు. అయోధ్యలో ఇప్పటివరకూ చిన్నపాటి ఎయిర్‌పోర్టు మాత్రమే ఉందని, ఇపుడు 821 ఎకరాల్లో కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధం అవుతున్నదని అన్నారు. అయోధ్య సందర్శకులకు అనువైన మౌలికవసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా హనుమాన్‌గర్హి ప్రాంతంలో సిఎం ఆరతి, దర్శన్‌పూజలు నిర్వహించారు. హనుమాన్ గర్హితోపాటు రామ్ లల్లా విగ్రహాలకు ప్రముఖులందరూ పూజలు నిర్వహించారు.



# ఆదిత్య-ఎల్1లో రికార్డయిన సౌరగాలులు

## ఫొటో షేర్ చేసిన ఇస్రో

**బెంగళూరు,డిసెంబరు 2 :** సూర్యుడిని అధ్యయనంచేసేక్రమంలో లాగ్రాంజ్ పాయింట్‌కు చేరువవుతున్న 'ఆదిత్య-ఎల్1'.. సౌర గాలులను రికార్డు చేసింది. ఆ ఫొటోలను ఇస్రో సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. సూర్యుడిని అధ్యయనం చేసేందుకు రోదసిలోకి దూసుకెళ్లిన 'ఆదిత్య-ఎల్1' తన ప్రయాణంలో మరో రాయిని అందుకుంది. ఈ ఉపగ్రహంలోని ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్ తన ఆపరేషన్స్‌ను ప్రారంభించిందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో తాజాగా వెల్లడించింది. ఈ పేలోడ్‌లోని రెండు పరికరాలు పరిశోధనలను విజయవంతంగా కొనసాగిస్తున్నాయిని, ఇవి సౌరగాలులను అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది. ఈ ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్‌లో రెండు పరికరాలు ఉన్నాయి. ఇందులోని సూపర్ థర్మల్ అండ్ ఎనర్జిటిక్ పార్టికల్ స్పెక్ట్రో మీటర్‌ను సెప్టెంబరు10న, సోలార్ విండ్ అయాన్ స్పెక్ట్రో మీటర్‌ను నవంబరు 2న యాక్టివేట్ చేశారు. ఈ రెండు తమ కార్యకలాపాలను సజావుగా సాగిస్తున్నాయని ఇస్రో తమ తాజా ప్రకటనలో వెల్లడించింది. స్విస్‌లో ఉన్న రెండు సెన్సర్లు 360 డిగ్రీల్లో తిరుగుతూ పనిచేస్తున్నాయి. ఇవి నవంబరులోని రెండు తేదీల్లో సోలార్ విండ్ ఆయాన్లు, ప్రైమరీ ప్రోటాన్స్, అల్ఫా పార్టికల్స్‌ను విశ్లేషించినట్లు ఇస్రో తెలిపింది. ఈ సెన్సర్ సేకరించిన ఎనర్జీ హస్టోగ్రామ్‌ను పరిశీలించిన తర్వాత ప్రోటాన్, ఆల్ఫా పార్టికల్స్‌లో కొన్ని వైవిధ్యాలు ఉన్నట్లు గుర్తించామని ఇస్రో పేర్కొంది. ఈ తాజా విశ్లేషణతో.. సౌర గాలులు లక్షణాలపై సుదీర్ఘంగా నెలకొన్న ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు దొరికే అవకాశముందని ఇస్రో వివరించింది. అంతేగాక, సౌర గాలుల్లో అంతర్లీనంగా ఉండే ప్రక్రియలు, భూమిపై అవి ఎలాంటి ప్రభావం చూపుతాయనే విషయంపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని తెలిపింది. ఇక, లాంగ్రాంజ్ పాయింట్ వద్ద చోటు చేసుకునే కరోనల్ మాస్ ఎజెక్షన్‌పై ఓ అవగాహనకు రావచ్చని వెల్లడించింది.

సూర్యుడిపై అధ్యయనం కోసం ఈ ఏడాది సెప్టెంబరు 2న నింగిలోకి దూసుకెళ్లిన 'ఆదిత్య-ఎల్1'తన ప్రయాణంలో దాదాపు చివరి దశను చేరుకుంది. ఈ ఉపగ్రహాన్ని ఎల్1 పాయింట్ ఎల్1లో ప్రవేశపెట్టేందుకు నిర్వహించాల్సిన విన్యాసాలు వచ్చే ఏడాది జనవరి 7వ తేదీ నాటికి పూర్తవుతాయని ఇటీవల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ తెలిపారు. భూమి నుంచి 15 లక్షల కి.మీ దూరంలో ఉన్న లాంగ్రాంజ్ పాయింట్-1 చేరాక.. దాని కక్ష్యలో పరిభ్రమిస్తూ ఆదిత్య-ఎల్1 సూర్యుడిని అధ్యయనం చేస్తుంది.



### భారత్-బంగ్లా సరిహద్దుల్లో

# చొరబాటుదారులు 716 మంది అరెస్టు

**త్రిపుర, డిసెంబరు 2:** త్రిపురలోని భారత్-బంగ్లాదేశ్ సరిహద్దులో ఈ యేడాది 716 మందిని అరెస్టు చేశారు. చొరబాటుదారుల్లో 112 రోహింగ్యాలు, 319 మంది బంగ్లాదేశీయులు ఉన్నారని సరిహద్దు భద్రతా దళం అధికారి పేర్కొన్నారు. బిఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా త్రిపుర ఫ్రాంటియర్ హెడ్‌క్వార్టర్స్‌ను ఉద్దేశించి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆర్కే సింగ్ మాట్లాడారు. గతేడాది ఈశాన్య రాష్ట్రాలతో అంతర్జాతీయ సరిహద్దు దాడి అక్రమంగా 150 మంది బంగ్లాదేశీయులు, 160 మంది భారతీయులు, 59 మంది విదేశీయులు ఉన్నారన్నారు.

2023లో 319 మంది బంగ్లాదేశీయులు, 112 మంది రోహింగ్యాలు, 285 మంది భారతీయులను పట్టుకున్నారు. ఈ యేడాది బిఎస్‌ఎఫ్ రూ. 23.12 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. బంగ్లాదేశ్‌తో బిఎస్‌ఎఫ్ సరిహద్దు గార్డులకు మంచి సంబంధాలుఉన్నాయి. ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు తగినస్థాయిలో క్రమం తప్పకుండా చర్చలు జరుపుతున్నాయి. బంగ్లాదేశ్‌తో త్రిపుర 856 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును పంచుకుంటుంది.

# 'ట్రాక్.. హంట్.. కిల్..'

# యుద్ధం ఆగినా.. ఇదే మంత్రం!



**జెరూసలెం,డిసెంబరు 2 :** వివిధ దేశాల్లో తలదాచు కుంటున్న హమాస్ ఉగ్రవాద సంస్థలోని కీలక నేతల్ని మట్టుబెట్టేందుకు ఇజ్రాయెల్ సరికొత్త వ్యూహాన్ని అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఇజ్రాయెల్-హమాస్ పరిస్థితులు ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. ప్రపంచ దేశాల ఒత్తిడితో ఒక వేళ గాజాపై ఇజ్రాయెల్ యుద్ధాన్ని విరమించినా.. హమాస్ ఉగ్రవాద సంస్థలోని కీలక నేతలను అంతమొందించేందుకు ఇజ్రాయెల్ ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసినట్లు అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఈ విషయంలో ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు.. పూర్వపు ప్రధాని గోల్డా మెయిర్ అడుగు జాడల్లో నడుస్తున్నట్లు తెలుస్తుంది. అప్పట్లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇజ్రాయెల్ శత్రువులను అంతం చేసేందుకు గోల్డా వెయిర్ 'ఆపరేషన్ రేత్ ఆఫ్ గాడ్' పేరుతో ఆపరేషన్ చేపట్టారు. తాజాగా నెతన్యాహు కూడా వివిధ దేశాల్లో ఉన్న హమాస్ కీలక నేతలను ఏరివేసేలా తమ దేశ నిఘా సంస్థ మొసాద్‌కు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం వెలువరించింది. నేతన్యాహు ఆదేశాల మేరుకు మొసాద్ కూడా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

హమాస్‌లో కీలక నేతలు ఎవరు? వాళ్లు ఏయే దేశాల్లో ఉంటూన్నారు?తదితర వివరాలు ఇప్పటికే నేతన్యాహు దగ్గర ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణంగా హమాస్‌లోని కీలక నేతలంతా తుర్కియే, లెబనాన్, ఖతార్ దేశాల్లో ఉంటున్నారు. అక్కడి నుంచే కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. వాళ్లను మట్టుబెట్టేందుకు ట్రాక్.. హంట్.. కిల్ (అనుసరించు.. వేటాడు.. చంపు) అనే సూత్రాన్ని ఇజ్రాయెల్ పాటిస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఇజ్రాయెల్ అనుసరించబోయే వ్యూహంపై మొసాద్ మాజీ డైరెక్టర్ ఎఫ్రైమ్ హేలేవి ఆందోళన వ్యక్తం చేసినట్లు వాల్‌స్ట్రీట్‌పేర్కొంది. అలాంటి ఆనాలోచిత చర్యలు తీవ్ర పరిణామాలకు దారితీస్తాయని, ఇజ్రాయెల్ దేశాన్ని మరింత అస్థిరపరపరుస్తాయని ఆయన హెచ్చరించునట్లు సమాచారం. ప్రపంచ వ్యాప్తంగా హమాస్ లక్ష్యాలను నిర్మూలించేందుకు ప్రయత్నిస్తే.. ఇజ్రాయెల్‌కు ముప్పు తప్పదని ఆయన అభిప్రాయపడినట్లు వాల్‌స్ట్రీట్ వెల్లడించింది. "ప్రపంచ వ్యాప్తంగా హమాస్ మూలాలను అంతమొందిచాలనుకోవడం ప్రతీకారం తీర్చుకోవడమే తప్ప.. తమ లక్ష్యాన్ని సాధించినట్లు కాదు అని హేలేవి పేర్కొన్నారు. హిట్‌లిస్ట్‌లో ఉన్నద వీళ్లే: 60 ఏళ్ల ఇస్మాయిల్ హనియే గతంలో పాలస్తీనా ప్రధానమంత్రిగా సేవలందించారు.

2017లో హమాస్ పొలిటికల్ బ్యూరో అధిపతిగా ఎన్నికయ్యారు. 2006లో అతడు ప్రధానిగా ఉన్న సమయంలో విషంపూసిన లేఖను ఆయనకు పంపి ..అంతమొందించేందుకు కుట్ర జరిగింది. ప్రస్తుతం హమాస్ కార్యకలాపాలకు దూరంగా తుర్కియే-ఖతార్ మధ్య ప్రాంతంలో ఉంటున్నట్లు సమాచారం. హమాస్ మిలటరీ విభాగానికి మహ్మద్ డెయిఫ్ అధ్యక్షుడు. ఇతడిని అంతమొందించేందుకు ఇజ్రాయెల్ ఇప్పటి వరకు దాదాపు 6 సార్లు ప్రయత్నించి విఫలమైంది. అమెరికా రూపొందించిన అంతర్జాతీయ ఉగ్రవాదుల జాబితాలో 2015 నుంచి ఇతడి పేరు ఉంది. అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన మారణహోమం సమయంలో బయటపడిన వాయిస్ మెసేజ్‌లో మాట్లాడింది ఈయనేనని ఇజ్రాయెల్ అనుమానిస్తోంది. ప్రస్తుతం ఇతడు ఎక్కడ ఉన్నాడని స్పష్టంగా తెలియక పోయినా.. గాజాస్ట్రిప్‌లోనే ఉంటూ ప్రత్యక్ష యుద్ధంలో పాల్గొంటున్నట్లు ఇజ్రాయెల్ అనుమానిస్తోంది. 61ఏళ్ల యహ్యా సిన్వార్ .. హమాస్ మిలటరీ విభాగం బ్రిగేడ్స్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. 2017లో గాజాలోని హామాస్ విభాగానికి సిన్వార్ అధ్యక్షుడిగా ఎంపికయ్యాడు. దాదాపు 23 ఏళ్లకు పైగా ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న ఇతడు .. 2011లో విడుదలయ్యాడు. ఫ్రాన్స్-ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్ షలిత్‌ను అపహరించిన హమాస్ ఉగ్రవాదులు. అతడిని అప్పగించాలంటే సిన్వార్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఇజ్రాయెల్ అప్పగించింది. ఖలేదా మషల్ ...హమాస్ పొలిట్ బ్యూరో వ్యవస్థాపక సభ్యుడు 2017 వరకు పొలిట్ బ్యూరో ఛైర్మన్‌గానూ వ్యవహించాడు. ప్రస్తుతం ఇతడు ఖతార్‌లో ఉన్నట్లు ఇజ్రాయెల్ అనుమానిస్తోంది. 1997లో జోర్డాన్ వెళ్లిన ఇతడిపై మొసాద్ ఏజెంట్లు హత్యాప్రయత్నం చేశారు. కెనడా టూరిస్టుల వేషంలో వెళ్లి అతడి కళ్లలోకి ప్రమాద కరమైన స్ప్రే కొట్టడంతో కోమాలోకి వెళ్లిపోయాడు. అతడిని కిడ్నాప్ చేసిన మొసాద్ ఎజెంట్లు రహస్యప్రదేశంలో బంధించారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటర్ జోక్యం చేసుకోవడంతో .. ఆసయంలో మొసాద్ చీఫ్‌గా ఉన్న డానీ విరుగుడు మందుతో జోర్డాన్ రాజధాని అమ్మన్‌కు వెళ్లాల్సి వచ్చింది. మరోవైపు వందలాది మంది ఉగ్రవాదుల ఫొటోలు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం గోడలపై ఉన్నాయని, వాళ్లందరినీ ఎట్టిపరిస్థితుల్లోనూ విడిచిపెట్టేది లేదని రక్షణశాఖ మంత్రి యోవ్ గల్లాంత్ చెప్పడం వాల్‌స్ట్రీ జర్నల్ కథనానికి మరింత బలం చేకూరుస్తోంది.

### రైటైర్డ్ న్యాయమూర్తుల చేతుల్లోనే

# ఆర్బిట్రేషన్ వ్యవస్థ: ఉపరాష్ట్రపతి



**న్యూఢిల్లీ,డిసెంబరు 2 :** దేశ ఆర్బిట్రేషన్ వ్యవస్థ రిటైర్డ్ న్యాయమూర్తుల చేతుల్లో ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అన్నారు. ఇంటర్నేషనల్ కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్‌లో శనివారం.. జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అర్హులైన ఇతరులకు అవకాశాలు కల్పించడం లేదన్నారు. దేశ ఆర్బిట్రేషన్ వ్యవస్థ రిటైర్డ్ న్యాయమూర్తుల చేతుల్లో ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్ అన్నారు. ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఈవ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు మనం అత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం వచ్చిందని, అవసరమైన మార్పులు చేయాలన్నారు. అవసరమైతే చట్టాలను సైతం మార్పు చేయాలన్నారు. దేశంలో ఉన్నతంగా రిటైర్డ్ జడ్జిలకు ఆర్బిట్రేషన్ వ్యవస్థపై ఇంత బలమైన పట్టు ఏదేశంలోనూ, మరే ఇతర వ్యవస్థలోనూ లేదని అన్నారు. కార్యక్రమానికి హాజరైన సుప్రీం కోర్టు సీజేఐ జస్టిస్ చంద్రచూడ్‌ను ఉపరాష్ట్రపతి ప్రశంసించారు. ఒక వ్యక్తి ఈ దేశ న్యాయవ్యవస్థలో పెనుమార్పులు తెస్తున్నారని, ఆయే దేశప్రధాన న్యాయమూర్తి అంటూ కితాబిచ్చారు.

కార్యక్రమంలోపాల్గొన్న సిజెఐ ఆర్మిట్రేషన్ వ్యవస్థలో వైవిధ్యం కొరవడిందని.. రిటైర్డ్ న్యాయమూర్తిలు ఈ రంగంలో ఆధిపత్యం చెలాయిస్తున్నారన్నారు. దీనిపై వైస్ ప్రెసిడెంట్ స్పందిస్తూ.. ఆయనకు (సిజెఐకి) సెల్యూట్ చేస్తున్నా నని.. ఇతర అర్హులైన వారిని విస్మరిస్తున్నారన్నారు. సిజెఐ చేసిన ఈ ప్రకటన తనకు చిరకాలం గుర్తుండిపోతుందని, మధ్యవర్తిత్వ ప్రక్రియకు బలం చేకూరుతుందని ఉపరాష్ట్రపతి అన్నారు. భారత్‌లో తగినంత సంఖ్యలో అర్హత ఉన్న వ్యక్తులు ఉన్నారని.. కానీ వారు ఆర్బిట్రేషన్ వ్యవస్థలోకి ఎంపికవడం లేదన్నారు.

# అంతర్జాతీయ మారిటైమ్ సంస్థకు భారత్ ఎన్నిక

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** అంతర్జాతీయ మారిటైమ్ సంస్థ పాలకమండలికి భారత్ రెండోసారి ఎన్నికయింది. లండన్‌లో జరిగిన ద్వైవార్షిక సమావేశంలో జరిగిన ఎన్నికల్లో భారత్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయింది. అంతర్జాతీయ సముద్ర రవాణా వాణిజ్యం ఉన్న పది దేశాల్లో భారత్ కూడా ఉంది. ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్, స్పెయిన్, స్వీడన్, యునైటెడ్ అరబ్ దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. బ్రిటన్‌లోని భారత హైకమిషనర్ విక్రమ్ దొరైసామి మాట్లాడుతూ ఈ ఎన్నిక ప్రపంచ మారిటైమ్ కార్యకలాపాలకు భారత్ చిత్తశుదద్ధిని స్పష్టంచేస్తోందని అన్నారు. అంతర్జాతీయ సమాజం భారత్‌కు అందిస్తున్న మద్దతుకు ఆయన ధననయవాదాలు చెప్పారు. ఐఎంఒ మండలి కేటగిరిబిలో భారత్ నిరంతర సేవలు అందిస్తున్నదన్నారు. సత్వర అభివృద్ధి, విస్తరణ వంటి వాటితోపాటు దేశీయ షిప్పింగ్ రంగంనుంచి గ్లోబల్ మారిటైమ్ కార్యకలాపాలు మరింతగా విస్తరించేందుకు వీలుకలుగుతుందని దొరైసామి చెప్పారు. జలవనరుల రంగంలో ఐఎంఒ అత్యున్నతస్థాయి సంస్థగా నిలుస్తోంది. అంతర్జాతీయ వాణిజ్యం, రవాణ వంటి ఇతర అన్ని మారిటైమ్ కార్యకలాపాలను నియంత్రిస్తోంది. ప్రతిసారి సమావేశాలు ఐఎంఒ కేంద్రకార్యాలయం లండన్‌లో సమావేశం అవుతాయి. మొత్తం 175 దేశాలు ఈ సంస్థలో సభ్యత్వం కలిగి ఉన్నాయి. మరో మూడు అసోసియేట్ సభ్యదేశాలు కూడా ఉన్నాయి. కేంద్రకార్యాలయంలో జరిగే వార్షిక సమావేశాల్లోనే 40 మంది సభ్యులతోకూడిన మండలిని వచ్చే రెండేళ్లకాలానికి ఎన్నుకుంటుంది.

# దేశంలో కరోనా తాజా కేసులు-88

## మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబర్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 88 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,02,103కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,407మంది కోలుకోగా 396 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,300కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,942కి చేరగా,80,23,367మంది వరకు కోలుకున్నారు.1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,961కి చేరింది.అందులో 68,35,654 మంది కోలుకున్నారు. 72,043 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,936కి చేరింది.అందులో 40,48,569మంది కోలుకున్నారు. 40,359 మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,744కి చేరింది. అందులో 35,72,667మంది కోలుకున్నారు. 38,081మంది మరణించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో 21,45,504మందికి కరోనా సోకింది. 21,21,731మంది కోలుకున్నారు. 23,715మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,26,543కి చేరింది.అందులో 21,04,986మంది కోలుకున్నారు.

### ఎథిక్స్ కమిటీ సిఫారసుల లీక్‌పై

# అఖిలపక్ష భేటీలో విపక్షం ఫైర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఈనెల 4వ తేదీనుంచి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం పార్లమెంటు భవనం లైబ్రరీ హాలులో నిర్వహించారు. మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, ప్రహ్లాద్‌జోషిలతోపాటు వివిధ పక్షాల నాయకులు ఈసమావేశంలో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలు సజావుగా సాగాలని ఇందుకు విపక్షాలు పూర్తిస్థాయిలో సహకరించాలని మంత్రులు విజ్ఞప్తిచేసారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం, ఐపిసి సిఆర్పీసీ చట్టాల్లో మార్పులుచేస్తున్న బిల్లులు పార్లమెట్‌లో ప్రవేశపెట్టేందుకు వస్తున్నాయి. అంతేకాకుండా సమావేశంలో టిఎంసి సభ్యులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. తమ పార్టీ ఎంపి మహువామైత్రిపై క్రమశిక్షణ వేటును ఎథిక్స్ కమిటీ సిఫారసు చేసిందన్న వార్తలు లోక్‌సభలోప్రవేశపెట్టడానికి ముందే మీడియాకు ఎలా లీక్ అయ్యాయని ఎంపిలు డెరెక్ ఒబ్రెయిన్, కాంగ్రెస్ నేత అధిర్‌రంజన్ చౌదరిలు ప్రశ్నించారు. లోక్‌సభలో చర్చకురాకముందే మీడియాకు లీక్ కాకుండా చర్యలుచేపట్టాల్సిందిపోయి ఎలా లీక్‌చేసారని ప్రశ్నించారు. ఎథిక్స్ కమిటీ తాజా నివేదిక ఇప్పటికే మీడియాలో ప్రచురించారని, కొందరు ఎంపిలు సస్పెన్షన్ అవుతారని ఆ నివేదికలో సిఫారసుచేసినట్లు మీడియా కథనాలు వచ్చాయన్న అంశాన్ని గుర్తుచేసారు. ఉభయసభల్లో చర్చించిన తర్వాత మాత్రమే సభాధ్యక్షులకు ఈ నివేదికపై చర్యలు తీసుకునే హక్కు ఉంటుందని ఎంపి ఒబ్రెయిన్ చెప్పారు.

అలాగే ఐపిసి, సిఆర్పీసి,సాక్ష్యం చట్టాల్లో మార్పులు తెచ్చే బిల్లులను ఇప్పటికిప్పుడు ప్రవేశపెట్టవద్దని పలువురు విపక్షనేతలు సూచించారు. టిఎంసి ఎంపిలతోపాటు కాంగ్రెస్ ఎంపి జైరామ్‌రమేష్ పలువురు విపక్ష పార్టీల నాయకులు ఈసమావేశంలో పాల్గొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మూడు కీలక బిల్లులను తీసుకువస్తున్న సంగతి తెలిసిందే. అలాగే క్యాష్ ఫర్ క్వయిరీ (ప్రశ్నలు వేసేందుకు సొమ్ములు) ఆరోపణలు ఎదుర్కొంటున్న టిఎంసి ఎంపి మహువా మోయిత్రాపై ఎథిక్స్ కమిటీ నివేదికకూడా చర్చకు వస్తోంది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఈబిల్లులను అధికారపక్షం ప్రవేశపెట్టలేదు. విపక్షాలనుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఈబిల్లులు మినహాయించి మహిళా రిజర్వేషన్ బిల్లునుమాత్రమే ప్రవేశపెట్టింది. అలాగే చీఫ్ ఎలక్షన్‌కమిషనర్; ఎలక్షన్ కమిషనర్‌ల నియామకాలు, కేబినెట్ సెక్రటరీల నియామకాల పైనా కూడా విపక్షాలు సవరణలపై మండిపడ్డాయి.

# లడఖ్‌లో బంగ్లా భూకంప ప్రభావం

## తీవ్రస్థాయిలోనే ప్రకంపనలు

**ఢాకా, డిసెంబరు 2:** బంగ్లాదేశ్‌లోమరోసారి భూకంపం వణికించింది. రిక్టర్‌స్కేలుపై 5.6 తీవ్రతతో ఈ ప్రకంపనలు సంభవించాయి. శనివారం ఉదయం 9.05 గంటలకు బంగ్లాదేశ్‌లోని చాలాప్రాంతాల్లో భూమి కంపించింది. బంగ్లాకు సరిహద్దుల్లోనే ఉన్న పశ్చిమబెంగాల్‌లోని చాలా ప్రాంతాల్లోకూడా భూమి స్వల్పంగా కంపించింది. ఈఘటనల్లో ఎలాంటి నష్టం జరగలేదని భూకంప తీవ్రతకు సంబంధించి నివేదిక రావాల్సి ఉందని అధికారులు వెల్లడించారు.

కోల్‌కత్తాపోలీసులు మున్సిపల్ అధికారులుసైతం ఇందుకు సంబంధించి ఎలాంటి ప్రాణ,ఆస్తినష్టాలు జరగలేదని వెల్లడించారు. అలాగే ఢాకా భూకంప ప్రభావం సరిహద్దుల్లో ఉన్న లడక్‌ప్రాంతంలో కూడా చూపించింది.

రెండుపర్యాయాలు భూమి వణికించే విధంగా ప్రకంపనలు సంభవించినట్లు అధికారులు తెలిపారు. రిక్టర్ స్కేలుపై 3.4 తీవ్రతతో సంభవించినట్లు తేలింది. పదికిలోమీటర్ల లోతున లడక్‌లో ఈప్రకంపనలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# 4 రాష్ట్రాల్లో గెలుస్తాం: మల్లికార్జున ఖర్గే

**బెంగళూరు,వార్త బెంగళూరు ప్రనినిధి, డిసెంబర్2:** 5రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగుచోట్ల గెలుస్తుందని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గె చెప్పారు.ఆయన శనివారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడారు.తనకు అందిన సమా చారం మేరకు తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్తాన్,చత్తీస్‌ఘర్ రాష్ట్రాల్లో ఈసారి కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయనుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేసిన నాయకులు కార్యకర్తలు ఈసారి పై నాలుగుచోట్ల విజయం సాధిస్తామని ఆత్మ విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.ఈ ఎన్నికల్లో మోదీ ఆటలు సాగలేదని చెప్పారు.తెలంగాణలో కొత్త రాజ్యం ఏర్పాటయ్యాక తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ సర్కారు ఏర్పాటు కానుం దన్నారు.ఈసారి తెలంగాణలో కాంగ్రెస్ నాయకత్వం సమైక్యంగా పనిచేసింది. ఇది పార్టీ విజయానికి దోహదం చేసిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ దేశ సమైక్యత కోసం మానవత్వం ఆధారంగా అందరికి అవకాశాలు పేరిట పనిచేస్తుందని చెప్పారు.దేశ సమగ్రత కోసం మాపార్టీ దేనితో రాజీ పడబోదని చెప్పారు.కాగా బీదర్‌లో జరిగిన కాంగ్రెస్ నాయకుడు మాజీ మంత్రి భీమణ్ణ ఖండ్రె శత జయత్యుత్సవాల్లో పాల్గొన్న సిఎం సిద్దరామయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాలుగు రాష్ట్రాల్లో గెలుస్తుందని చెప్పారు.

తెలంగాణలో కాంగ్రెస్ గెలుపుఖాయమని చెప్పారు. అక్కడ పార్టీ ఎంఎల్‌ఎలను బిఆర్‌ఎస్ కొనుగోలు చేస్తుందన్న వార్తల్లో నిజం లేదని చెప్పారు. ఆపరేషన్ కమలం మాదిరిగా తెలంగాణలో శాసన సభ్యుల అమ్మకాలు జరక్కుండా పార్టీ నాయకత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందన్నారు. కాగా బెంగళూరులో ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ 72సీట్లు గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.తాను హైదరాబాదుకు వెళుతున్నట్లు తెలిపారు.పార్టీ ఎంఎల్‌ఏలను రక్షించుకునేందుకు అన్నిచర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే పార్టీ ఎంఎల్‌ఎలను బెంగళూరుకు షిఫ్ట్ చేస్తామని ఒక ప్రశ్నకు బదులిచ్చారు.

3-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 5:49 AM Page 1





# తుఫాన్ ప్రభావం: తిరుమలలో జోరువాన

## జలమయమైన కొండ

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం,తుఫాన్ ప్రభావంతో శనివారం ఉదయం నుండి తిరుమలలో భారీ వర్షం కురుస్తోంది. గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు శనివారం ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో జోరువాన కురుస్తోంది. సాయంత్రం మొదలన వాన రాత్రి కూడా కురుస్తోంది.భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వరదనీటికి ఆలయం పరిసరాలు,ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి. ఇప్పటికే కొండల్లోంచి జలపాతాలు హోరున ప్రవహిస్తున్నాయి.వర్షం కురుస్తుండటంతో బలమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను,ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించే పరిస్థితి లేదు. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది.చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకురావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ సుపరిపాలన రాబోతోంది

## మాజీ మంత్రి తుమ్మల జోస్యం

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పాటుకానున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన అందించే దిశగా పనిచేస్తుందని మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజాపాలనతోబాటు సుపరిపాలన చేయనున్నారని తెలిపారు. తెలంగాణా ప్రజలు అభివృద్ధికి స్పష్టమైన సంకేతాన్ని ఇవ్వబోతున్నారని తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సోదరభావంతో కలసి, సుఖసంతోషంగా ఉండాలని, స్వామివారి కరుణా కటాక్షాలు కలగాలని వేడుకున్నట్లు తెలిపారు. ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోవడం శుభంగా భావిస్తున్నానన్నారు. శనివారం ఉదయం తుమ్మలనాగేశ్వరరావు తిరుమలకు



చేరుకుని ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు దర్శన ఏర్పాట్లుచేసి, అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మూడు నెలల తర్వాత 'ఆదిత్య' సమాచారం

# విజయవంతంగా పనిచేస్తున్న సోలార్ విండ్స్



**శ్రీహరికోట (తడ), డిసెంబర్ 2 ప్రభాతవార్త:** సూర్య పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సెప్టెంబర్ 2న ప్రయోగించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహం విజయవంతంగా పనిచేస్తున్నట్లు శాస్త్రవేత్తలు ప్రకటించారు. సరిగ్గా మూడు నెలల తర్వాత ఈ పేలోడ్‌లోని సూపర్ థర్మల్ అండ్ ఎనర్జిటిక్ పార్టికల్ స్పెక్ట్రోమీటర్ (ఎస్‌టిఇపిఎస్) సెప్టెంబర్ 10న యాక్టివేట్ అయ్యిందని, సోలార్ విండ్ అయాన్ స్పెక్ట్రోమీటర్‌ను (ఎస్‌డబ్ల్యుఐఎస్ఎస్) నవంబర్ 2న స్టార్ట్ చేశామని ఇస్రో వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఇవి సోలార్ విండ్స్‌ను అధ్యయనం చేస్తున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. వీటి వల్ల భూమిపై సోలార్ విండ్స్ ప్రభావం గురించి సమగ్రంగా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఇదిలావుంటే శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఆదిత్య ఎల్1 125 రోజుల తర్వాత లాగ్రాంజ్ 1కు చేరి అసలైన పరిశోధనలు చేపట్టాల్సి ఉంది. ఇస్రో ఇప్పటికే ఇందుకు తగిన ప్రణాళికలు రచించింది.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో లక్ష బిల్వార్చన, కుంకుమార్చన

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 2 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగాప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తి శ్రద్ధలతో స్వామి వారికి ఇష్టమైన బిల్వ పత్రాలతో బిల్వార్చన, అమ్మవారికి ప్రీతిపాత్రమైన కుంకుమతో కుంకుమార్చన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శనివారం ఈనెల 2వతేదీ నుంచి 11రోజుల వరకు ఈ కార్యక్రమాల్ని నిర్వహించనున్నట్లు ఆలయాధికారులు వివరించారు. కార్యక్రమాల్ని ఎసి మల్లికార్జున ప్రసాద్, ఎఇఒ ధనపాల్, సతీష్ మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్‌ల పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు.



అలంకార మండపంలో జరుగుతున్న స్వామిఅమ్మవార్ల లక్ష బిల్వార్చన కుంకుమార్చన

ఆలయంలోని అలంకార మండపంలో లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. స్వామిఅమ్మవార్ల ఉత్సమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి శాస్త్రోక్తంగా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాలకు ఇఒ కె.యస్.రామారావు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరు తారకశ్రీనివాసులు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఉదయంఅలంకార మండపం వేద పండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి మంత్రాలను పఠిస్తుండగా ఆలయ పూజారి వారి సహచరులు పూజలు నిర్వహించారు.1వ కాలాభిషేకం అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు చక్కగా ఆలంకరించి పూజలు నిర్వహించారు. కొందరు భక్తుల సౌకర్యార్థం ఆన్‌లైన్‌లో కూడా పూజలు జరుపుకొని తీర్థ ప్రసాదాలు తీసుకునే అవకాశం కల్పించినట్లు ఆలయాధికారులు తెలిపారు.కాగా ఆలయంలో నిర్వహించే పూజల్లో పాల్గొనే వారు రూ.200ల టిక్కెట్లు చెల్లించి పూజలు చేసుకోవచ్చునని వివరించారు.ప్రతి రోజూ ఈ పూజలు నిర్వహించబడుతుందన్నారు. ప్రతి రోజూ అర్చనల సందర్భంగా అమ్మవారికి లలిత సహస్రనామం, శివ సహస్రనామం రోజుకు పదివేల సార్లు పఠిస్తామని వేదపండితులు వివరించారు. ఇలా 11 రోజులు లక్ష సార్లు పఠించబడుతుందని వివరించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని వివరించారు. రోజులో ఐదు కాలాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతుందని తెలిపారు.

# విజయవంతంగా 'జలగన్న గుంతల' పథకం : లోకేష్ వ్యాఖ్య

**అమరావతి, డిసెంబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా జలగన్న గుంతల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శనివారం రాత్రి పోస్ట్‌పెట్టారు.. పిఠాపురం ఉప్పాడ సెంటర్ రైల్వేగేటు వద్ద గోతులమయమైన రోడ్డు, రాష్ట్రంలోని అధ్వాన రోడ్లపై పౌరుగు రాష్ట్ర సిఎం సెటైర్లు వేస్తున్నా.. నవ్విపోదురుగాక.. నాకేటి సిగ్గు ..అంటూ తనకేమీ పట్టనట్టుగా సిఎం వ్యవహరిస్తున్నారని అన్నారు..రూ.2లక్షల కోట్లు బకాయిలు పెట్టటంతో టెండర్లు పిలిచినా రోడ్లు వేసేందుకు ఎవరూ ముందుకు రావటం లేదన్నారు. 10 కి.మీ ప్రయాణానికి కూడా హెలికాప్టర్



ఉపయోగించే జగన్‌రెడ్డికి జనం కష్టాలెలా తెలుస్తాయి? అని ప్రశ్నించారు.

# బడుగులను అక్కున చేర్చుకున్న ప్రభుత్వం

## జగన్‌ను ఆదర్శంగా తీసుకునే రాప్తాడులో అమలు చేశా

## 4న రాప్తాడులో జరిగే సామాజిక సాధికార సభను జయప్రదం చేయాలి

## రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపు

అనంతపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ సంక్షేమ పథకాల ద్వారా రాప్తాడు నియోజకవర్గంలోని పేదలకు 2,500 కోట్ల రూపాయల లబ్ధి జరిగింది. ఇందులో బిసి, ఎస్‌సి, ఎస్టీ, మైనార్టీ ఉన్నారు. సామాజికంగా, ఆర్థికంగా ఆయా వర్గాలను ప్రభుత్వం అక్కున చేర్చుకుంది. రాజకీయంగా కూడా ఆయా వర్గాలకు అగ్రతాంబూలం ఇచ్చింది. బడుగులు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సామాజిక



సాధికార బస్సు యాత్ర ఈ నెల 4న రాప్తాడుకు చేరుతోంది. ఈ సందర్భంగా బహిరంగ సభ ఏర్పాట చేస్తునానరు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన ముఖ్య ప్రజా ప్రతినిధులు హాజరవుతారు. ఆయా వర్గాలను అప్రమత్తం చేయడానికే ఈ బస్సు యాత్ర చేపడుతున్నారు. 4వ తేది మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సామాజిక సాధికార సభను జయప్రదం చేయాలి. వైఎస్ జగన్‌ను ఆదర్శంగా తీసుకునే రాప్తాడు నియోజకవర్గంలో మండల స్థాయి పదవులు 80 శాతం ఆయా వర్గాలకు కేటాయించామన్నారు. ఎంపిటిసి, సర్పంచులు, వార్డు మెంబర్లు 70 శాతానికి పైగా కేటాయించారు. తమకు ఓట్లు వేయని వారికి, ఓడించిన వారికి లబ్ధి జరగకూడదనే ఎజెండా పెట్టుకున్న పరిటాల సునీత. రాప్తాడు నియోజకవర్గంలో తమకు ఓట్లు వేయని వారికి, ఓడించిన వారికి జగన్ ప్రభుత్వంలో లబ్ధి జరగకూడదనే ఎజెండాను పరిటాల సునీత పెట్టుకున్నారు. అందులో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా చాలా ( గామాల్లో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా కోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చి అడ్డుకున్నారన్నారు. కరోనా సమయంలో నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా.. ప్రాణాలు పోతున్నా పట్టించుకోని పరిటాల సునీత నాలుగేళ్ల విరామం తర్వాత తీరా ఎన్నికలకు ముందు నియోజకవర్గంలో తిరుగుతూ కల్లిబొల్లి మాటలు చెబుతోందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 50 వేల ఓట్ల తొలగింపునకు పరిటాల సునీత కుట్ర పన్నింది. ఈ విషయాన్ని ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు కూడా చేశామన్నారు. అలాగే తమకు అనుకూలమైన బిఎల్‌ఓల ద్వారా 15, 16, 17 ఏళ్ల పిల్లలను ఓటర్లుగా ఎక్కిస్తున్నారు. గతంలో ఆమె మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ జరిగిందో దాన్నే ఈ రోజు తప్పుపడుతోంది. 18 ఏళ్లు నిండిన వారే ఆ రోజు ఎన్‌రోల్ చేసుకుంటే వాటిని దొంగ ఓట్లుగా చెబుతోంది. మంత్రిగా ఉన్న సమయంలో దొంగ ఓట్లు ఎక్కిస్తే ఆమె నిద్రపోతోందా..? ఆ మహాతల్లి ఓడిపోయిన నాలుగేళ్ల తర్వాత మేలుకుంది. వారుఓట్లు తొలగించాలంటూ ఇచ్చిన జాబితాలో 90 శాతం మంది బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే ఉన్నారు. సంక్షేమ పథకాల లబ్దిదారులు, తాము వైఎస్ జగన్ వెంటనే నడుస్తామని బాహాటంగా చెబుతున్నారే వారి పేర్లే తొలగింపు జాబితాలో చేర్చారు. పరిటాల సునీత జీవితకాలమా నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేయడమే. దొంగ ఓట్ల విషయంలో ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలి. ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలి.

# ప్రతి పేద బ్రాహ్మణునికి ఉద్యోగం, ఉపాధి

## బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కామేశ్వరరావు

**విజయవాడ, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద బ్రాహ్మణునికి ఉద్యోగం, ఉపాధి కల్పించే దిశగా పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు తాను కృషి చేస్తానని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కామేశ్వరరావు అన్నారు. శనివారం కార్పొరేషన్ భవన్ చాంబర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ రు.10,90,000 లను మంజూరు చేశామన్నారు. గుంటూరు జిల్లా యడవల్లిలో వున్న సత్రాలను మరమ్మతులు చేయాలని తగు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని తీర్మానించామన్నారు. విదేశీ బ్రాహ్మణులు ఇచ్చే విరాళాలను సుధామ స్కీం ద్వారా ఆయా ఎన్‌ఆర్‌ఐలు ఇచ్చే పేద బ్రాహ్మణులకు ఆర్థిక సహాయంగా అందిస్తామన్నారు. పౌరహిత్యాన్ని



శనివారం మీడియాతో మాట్లాడుతున్న బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కామేశ్వరరావు

డైరెక్టర్లందరూ గవర్నమెంట్ సిబ్బంది వద్ద పూర్తి సమాచారం తీసుకుని ఆ మేరకు కార్యాచరణ రూపొందించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఎటువంటి వివక్ష లేకుండా బ్రాహ్మణులందరికి ఈ నాలుగున్నరేళ్ళల్లో అన్ని రకాల సదుపాయాలు నవరత్నాల ద్వారా రు.716కోట్లను వెచ్చించి అందిస్తున్నామని, 109 మంది మరణించిన కుటుంబ సభ్యుల వారసులకు రూ.10వేల చొప్పున ఒక్కొక్కరికి కులవృత్తిగా గుర్తించాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలనుకుంటున్నామన్నారు. ఇంకా బ్రాహ్మణుల శ్రేయస్సుకోసం అనేక రకాల కార్యక్రమాలు చేపడుతామన్నారు.

కార్యక్రమంలో ఎండి సునర్ల శ్రీనివాసరావు, డైరెక్టర్లు తుర్లపాటి కనకదుర్గ, బి అనుపమ, డబ్ల్యువిఎల్‌ఎన్ రాయల్, పూర్ణానంద శర్మ, వై సాయి సురేష్, డి పేరుబాబు, కుప్పం ప్రసాదరావులు పాల్గొన్నారు.



# యువగళం.. అశేష జనదళం

## పాదయాత్రలో సమస్యలపై వినతులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , డిసెంబర్ 2, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపటిట్టన యువగళం పాదయాత్రకు పిఠాపురం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, పార్టీ ఇంచార్జ ఎస్‌విఎస్‌ఎన్ వర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా పిఠాపురం జనసేన పారీ ఇంచార్జ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ సమక్షంలో జనసేన శ్రేణులు, వీర మహిళలు మద్దతు తెలిపారు. శనివారం పిఠాపురం నియోజకవర్గంలో చిత్రాడ గ్రామంలో యువగళం పాదయాత్రలో లోకేష్‌కు మహిళలు హారతులు పట్టారు. అశేష జన వాహిని నడుమ లోకేష్ పాదయాత్ర చిత్రాడ నుండి ముందుకు సాగింది. లోకేష్ ప్రజలకు అభివాదం చేస్తూ ప్రజా సమస్యలను, వినతులను వింటూ లోకేష్ తన పాదయాత్రను పిఠాపురంలో అడుగులు వేసింది. చిత్రాడ గ్రామంలో నుండి పాదయాత్ర ప్రారంభించి పిఠాపురం పట్టణంలోకి ప్రవేశించి స్థానిక ఉప్పాడ బస్టాండ్ వరకు చేరుకుంది. అనంతరం ఉప్పాడ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన చేరుకునే లోగా వాతావారణం అనుకూలించకపోవడంతో బహిరంగ సభను నిలిపివేశారు. దాంతో అక్కడి నుండి పాదయాత్రను పిఠాపురం నియోజకవర్గ ం నవ కంద్రవాడ కొండవరం గ్రామాల మీదుగా ఎండవల్లి గ్రామంకు బయలుదేరింది. పాదయాత్రలో ఆయనతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

# సీమలో రైల్వే భద్రతా పనులు: రెండు మాసాలకుపైగా రైళ్ల రద్దు

## మరొకిన్ని పాక్షిక రద్దు, ఇంకొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** రాయలసీమలోని నైరుతి రైల్వే చేపట్టనున్న రైల్వే భద్రతా పనుల కారణంగా దక్షిణాది వైపు రాకపోకలు సాగించే రైళ్ల నిర్వహణకు 63 రోజుల పాటు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. నైరుతి రైల్వే జోన్, బెంగుళూరు డివిజన్ యలహంక-ధర్మవరం సెక్షన్, సత్యసాయి జిల్లా ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-బాసంపల్లె స్టేషన్ల మధ్య కిలోమీటర్ నెంబర్ 21/552-786 వద్ద నిర్మించిన సొరంగం వద్ద గల 65-ఎ వ నెంబర్ వంతెన పటిష్ట పరిచే భద్రతా పనులను ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 08 వరకు 63 రో జుల పాటు చేపట్టనున్న నేపథ్యంలో ఈ మార్గంలో తిరిగే అనేక రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు :** బెంగుళూరు-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపరప్తి)-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్ 06515/56 మెమో ప్రత్యేక రైళ్లను ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 8 వరకు రద్దు చేశారు. అలాగే బెంగుళూరు-ధర్మవరం-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్ 06595/96 మెమో ప్రత్యేక రైళ్లను ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 08 వరకు, హిందూపురం-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07694 డెమో ప్రత్యేక రైలును ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 09 వరకు, గుంతకల్లు నుంచి హిందూపురం వెళ్లే నెంబర్ 07693 ప్రత్యేక డెమో రైలును ఈ నెల 07 నుంచి ఫిబ్రవరి 08 వరకు రద్దు చేశారు. ప్రతి ఆదివారం కోయంబత్తూరు నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12647 కొంగు ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 10 నుంచి ఫిబ్రవరి 04 వరకు రద్దు చేశారు. తిరుగు ప్రయాణంలో హజరత్ నిజాముద్దీన్ నుంచి కోయంబత్తూరు వెళ్లే న ఎంబర్ 12648 కొంగు ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 123, 20, 27, జనవరి 03, 10, 17, 24, 31 ఫిబ్రవరి 07 తేదీల్లో రద్దు చేయగా, ప్రతి బుధవారం చెన్నై సెంట్రల్ న ఉంచి సాగర్ షిర్డికు బయల్దేరే నెంబర్ 22601 షిర్డి ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 06, 13, 20, 27, జనవరి 03, 10, 17, 24, 31, ఫిబ్రవరి 07 తేదీల్లో, తిరుగు ప్రయాణంలో సాగర్ షిర్డి ను ంచి చెన్నైకు ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 22602 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08, 15, 22, 29 జనవరి 05, 12, 19, 26 ఫిబ్రవరి 02, 09 తేదీల్లో రద్దు చేశారు. ప్రతి గురువారం బెంగుళూరు నుంచి ఆగ్నోరి (గౌహతి) వెళ్లే నెంబర్ 00635 పార్సల్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07, 14, 21, 28, జనవరి 04, 11, 18, 25 ఫిబ్రవరి 01, 08 తేదీల్లో, తిరుగు ప్రయాణంలో ఆగ్నోరి (గౌహతి) నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 00636 పార్సిల్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 11, 18, 25, జనవరి 03, 10, 17, 24, 31 ఫిబ్రవరి 07 తేదీల్లో ర ద్దు చేశారు. ప్రతి ఆదివారం డాక్టర్, అంబేద్కర్ నగర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 19301 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10, 17, 24, 31, జనవరి 07, 14, 21, 28, ఫిబ్రవరి 04 తేదీల్లో రద్దు చేశారు. తిరుగు ప్రయాణంలో ప్రతి మంగళవారం యశ్వంతపూర్ నుంచి డాక్టర్. అంబేద్కర్ నగర్‌వెళ్లే నెంబర్ 19302 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 12, 19, 26, జనవరి 02, 09, 16, 23, 30 ఫిబ్రవరి 06 తేదీల్లో ప్రతి శుక్ర, సోమ, బుధవారాల్లో మచిలీపట్నం నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 17211 కొండవీడు త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08, 11, 13, 15, 18, 20, 22, 25, 27, 29 జనవరి 01, 03, 05, 08, 10, 12, 15, 17, 19, 22, 24, 26, 29, 31 ఫిబ్రవరి 02, 05, 07 తేదీల్లోనూ, తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి మ చిలీపట్నంకు ప్రతి శని, మంగళ, గురు వారాల్లో బయల్దేరే నెంబర్ 17212 కొండవీడు త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 09, 12, 14, 16, 19, 21, 23, 26, 28, 30, జనవరి 02, 04, 06, 09, 11, 13, 16, 18, 20, 23, 25, 27, 30, ఫిబ్రవరి 01, 03, 06, 08, తేదీల్లో రద్దు చేశారు. ప్రతి శుక్ర, ఆది, బుధవారాల్లో సికింద్రాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే న ఎంబర్ 12735 గరీబ్ రథ్ త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08, 10, 13, 15, 17, 20, 22, 24, 27, 29, 31, జనవరి 03, 05, 07, 10, 12, 14, 17, 19, 21, 24, 26, 29, 31, ఫిబ్రవరి 02, 04, 07 తేదీల్లోనూ, తిరుగు ప్రయాణంలో ప్రతి శని, సోమ, గురువారాల్లో యశ్వంతపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12736 గరీబ్ రథ్ త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 09, 11, 14, 16, 18, 21, 23, 25, 28, 30, జనవరి 01, 04, 06, 08, 11, 13, 15, 28, 20, 22, 25, 27, 29, ఫిబ్రవరి 01, 03, 05, 08 తేదీల్లో రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :** కాచిగూడ నుంచి యశ్వంతపూర్ వె ళ్లే నెంబర్ 17603 డైలీ ఎక్ స్ప్రెస్‌ను ఈ నెల 07 నుంచి ఫిబ్రవరి 07 వరకు, యశ్వంతపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 18604 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 08 వరకు యలహంక-ధర్మవరంల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ప్రతి బుధవారం హౌరా న ఉంచి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)కు బయల్దేరే నెంబర్ 22831వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06, 13, 20, 27, జనవరి 03, 10, 17, 24, 31 ఫిబ్రవరి 07 వరకు తిరుగు ప్రయాణంలో ప్రతి శుక్రవారం సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 22832 వీక్లీ ఎక్ ఐస్ప్రెస్‌ను ఈ నెల 08, 15, 22, 29, జనవరి 05, 12, 19, 26, ఫిబ్రవరి 02, 09 వరకు ధర్మవరం-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ప్రతి శుక్రవారం చెన్నై సెంట్రల్ నుంచి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)కు బయల్దేరే నెంబర్ 12691 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 22, 29, జనవరి 05, 12, 19, 26, ఫిబ్రవరి 02 వరకు, తిరుగు ప్రయాణంలో ప్రతి శనివారం సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లే నెంబర్ 12692 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 09, 16, 23, 30, జనవరి 06, 13, 20, 27, ఫిబ్రవరి 03 వరకు బెంగుళూరు-పుట్టపర్తిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

**దారి మళ్లించిన రైళ్లు :** ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 08 వరకు.. బెంగుళూరు నుంచి న్యూ ఢిల్లీ వెళ్లే నెంబర్ 12627 కర్ణాటక సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, బెంగుళూరు నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 22691 రాజధాని ఎక్స్‌ప్రెస్, బెంగుళూరు నుంచి 18464 ప్రశాంతి ఎక్ స్ప్రెస్, మైసూర్ నుంచి బాగల్ కోట్ నెంబర్ 17307 బసవ ఎక్స్‌ప్రెస్‌తోపాటు, ప్రతి సోమవారం యశ్వంతపూర్ నుంచి లక్నోకు బయల్దేరే నెంబర్ 22683 లక్నో ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11, 18, 25, జనవరి 01, 08, 15, 22, 29 ఫిబ్రవరి 05 వరకు, ప్రతి శుక్రవారం యశ్వంతపూర్ నుంచి కొర్బా వెళ్లే నెంబర్ 12251 వైన్ గంగా ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08, 15, 22, 29, జనవరి 05, 12, 19, 26, ఫిబ్రవరి 02, 06, వరకు, ప్రతి శనివారాల్లో యశ్వంతపూర్ నుంచి పూరి వెళ్లే నెంబర్ 22884 గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 09, 16, 23, 30, జనవరి 06, 13, 20, 27, ఫిబ్రవరి 03 వరకు, ప్రతి గురువారాల్లో యశ్వంతపూర్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 15024 గోరఖ్ పూర్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07, 14, 21, 28, జనవరి 04, 11, 18, 25, ఫిబ్రవరి 01 వరకు, ఈ నెల 06 ఫిబ్రవరి 06 వరకు న్యూ ఢిల్లీ నుంచి బెంగుళూరు బయల్దేరే నెంబర్ 12628 కర్ణాటక సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, హజరత్ నిజాముద్దీన్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 22692 రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లను అలాగే ఈ నెల 07 నుంచి ఫిబ్రవరి 07 వరకు ముంబై నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 11301 ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్, బాగల్ కోట్ నుంచి మైసూర్ వెళ్లే నెంబర్ 17308 బసవ ఎక్స్‌ప్రెస్‌ను, భువనేశ్వర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 18463 ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లను పెనుకొండ, నాగసముద్రం, ధర్మవరంల మీదుగా మళ్లించారు. ప్రతి శుక్రవారం బెంగుళూరు నుంచి అజ్మీర్‌కు బయల్దేరే నెంబర్ 16532 గరీబ్ నవాజ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08, 15, 22, 29, జనవరి 05, 12, 19, 26 ఫిబ్రవరి 02 వరకు, తిరుగు ప్రయాణంలో అజ్మీర్ నుంచి బెంగుళూరుకు ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 16531 గరీబ్‌నవాజ్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11, 18, 25, జనవరి 03, 10, 17, 24, 31 జనవరి 05, వరకు ప్రతి ఆదివారం బెంగుళూరు నుంచి జోద్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 16534 జోద్ పూర్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10, 17, 24, 31 జనవరి 07, 14, 21, 28, ఫిబ్రవరి 04, వరకు, ప్రతి బుధవారం జోధ్‌పూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 16533 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06, 13, 20, 27, జనవరి 03, 10, 17, 24, 31 ఫిబ్రవరి 07 వరకు యశ్వంతపూర్, అరిసికెర, హుబ్లీ మీదుగా మళ్లించారు. ప్రతి మంగళవారం అహ్మదాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 22689 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 12, 19, 26, జనవరి 02, 09, 16, 23, 30 ఫిబ్రవరి 06 వరకు, తిరుగు ప్రయాణంలో ప్రతి ఆదివారం యశ్వంతపూర్ ను ంచి అహ్మదాబాద్ వెళ్లే నెంబర్ 22690 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10, 17, 24, 31, జనవరి 07, 14, 21, 28, ఫిబ్రవరి 04 వరకు యశ్వంతపూర్, జోలార్‌పేట్, రేణిగుంట, గుంతకల్లు మీదుగా మళ్లించారు. ప్రతి శుక్రవారం కోయంబత్తూరు ను ంచి ర ఆజ్‌కోట్‌కు బయల్దేరే నెంబర్ 16614 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 02 వరకు, తిరుగు ప్రయాణంలో రాజ్‌కోట్ నుంచి కోయంబత్తూరుకు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 16613 ఎక్స్‌ప్రెస్‌ను సేలం, తిరుపుత్తూరు, జో లార్‌పేట్, రేణిగుంట, గుంతకల్లు మీదుగా మళ్లించారు. ప్రతి ఆదివారం ట్యూటికోరిన్ నుంచి ఓఖాకు బయల్దేరే నెంబర్ 19567 వివేక్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10, 17, 24, 31, జనవరి 07, 14, 21, 28, ఫిబ్రవరి 04 వరకు, తిరుగు ప్రయాణంలో ఓఖా నుంచి టూటికోరిన్‌కు ప్రతి శుక్రవారాల్లో బయల్దేరే నెంబర్ 19568 వివేక్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08 ను ంచి ఫిబ్రవరి 02 వరకు సేలం, జోలార్‌పేట్, రేణిగుంట, గుంతకల్లు మీదుగా మళ్లించారు. ప్రతి ఆదివారం ముంబై నుంచి తిరువనంతపురంకు బయల్దేరే నెంబర్ 16331 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10 నుంచి ఫిబ్రవరి 04 వరకు ధర్మవరం కాట్పాడి జోలార్‌పేట్, తిరుప్పూరుల మీదుగా, తిరుగు ప్రయాణంలో ప్రతి వనివారం తిరువనంతపురం నుంచి ముంబే వెళ్లే నెంబర్ 16332 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 09 నుంచి ఫిబ్రవరి 03 వరకు తిరుప్పూరు, జోలార్‌పేట్, రేణిగుంట గుంతకల్లు మీదుగా మళ్లించారు.

ముంబై ఎల్‌టిటి నుంచి కో యంబత్తూరు వెళ్లే నెంబర్ 11013 కుర్లా డైలీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07 నుంచి ఫిబ్రవరి 07 వరకు, తిరుగు ప్రయాణంలో కోయంబత్తూరు నుంచి ముంబై ఎల్‌టిటి వెళ్లే నెంబర్ 11014 కుర్లా డైలీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 08 వరకు సేలం, జోలార్ పేట్, రేణిగుంట, గుంతకల్లు మీదుగా మళ్లించారు.

హుబ్లీ నుంచి మైసూర్ వెళ్లే నెంబర్ 16591 హంపి డైలీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07 నుంచి ఫిబ్రవరి 07 వరకు తిరుగు ప్రయాణంలో మైసూర్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 16592 హంపీ డైలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను బళ్లారి కంటోన్‌మెంట్, రాయదుర్గం, చిక్‌జాజూర్, అరిసికెర, యశ్వంతపూర్‌ల మీదుగా మళ్లించామన్నారు.

# గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు





11లో

## నేడు చంద్రబాబు నాయుడు రాక



విశాఖ సిటీ, డిసెంబర్ 2, ప్రభాతవార్త:

టిడిపి జాతీయ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ఆదివారం సింహాచలం రానున్నారు. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేవలం దైవ కార్యక్రమాల్లోనే పాల్గొంటారు. ఉదయం విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో బయలు దేరనున్నారు. పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు విమానాశ్రయం వద్ద ఘన స్వాగతం పలకనున్నారు. ఇప్పటికే పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# పొంచి ఉన్న తుఫాను

- మిచాంగ్‌గా నామకరణం .ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి
- మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదు - హెచ్చరికపై సమీక్షించిన కలెక్టర్ మల్లికార్జున



విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

బంగాళాఖాతం ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వల్ల రాష్ట్రంలోని తీర ప్రాంతంలో ఈదురు గాలులతో పాటు సముద్రపు అలలు ఎగిసి పడే అవకాశముందని జారీ చేసిన హెచ్చరికను అనుసరించి తుపానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి సిద్ధంగా ఉండాలని కలెక్టరు డా.ఎ.మల్లికార్జున ఆదేశించారు. తుపానుపై రాష్ట్రప్రభుత్వ రియల్ టైమ్ గవర్నెన్స్ చేసిన హెచ్చరికను అనుసరించి శనివారం సాయంత్రం వివిధ శాఖ అధికారులతో వెటక్స్ ద్వారా జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మతో కలిసి అత్యవసర సమావేశాన్ని కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ నెల 4,5 తేదీల్లో మిచాంగ్ తుఫాను మూలంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. సముద్ర తీర ప్రాంతంలో అధిక వేగంతో గాలులు వీచే అవకాశముందని, ఈ మేరకు తీరప్రాంత మండలాల్లోని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను హెచ్చరికలు మూలంగా అధికారులెవరికి సెలవులు మంజూరు చేయబడవని, మత్స్యకారులను సముద్రం లోనికి వేటకు వెళ్లరాదని కలెక్టర్ హెచ్చరించారు. జీవీఎంసీ పరిధిలో గల అనుభవాల దృష్ట్యా ముంపు ప్రాంతాలు, కొండవాలు ప్రాం తాల ప్రజలను ముందుగా అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇరుకైన నీటి ప్రవాహ కాలువలను ముందుగా గుర్తించి చెత్తను తొలగించాలని పేర్కొన్నారు. తుఫాను తరువాత వెను వెంటనేన ముంపు నీటిని తొలగించుటకు అన్ని ఏర్పాట్లు ముందుగా చేసుకోవాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం వారు గ్రామాల్లో తాగునీటి సరఫరా చేయాలని ఇందుకు పంపింగ్ స్టేషన్లో డిజిల్ జనరేటర్స్ సిద్ధంగా ఉంచాలని - మిగతా 11లో

# మెగా జాబ్‌మేళాలో 1828 మంది ఎంపిక

- ఏపీ ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి- ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు








11లో

## అమ్మఒడి దండగని రాళ్లు వేసిన వ్యక్తి లోకేష్

- వైసిపి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

జగదాంబ,డిసెంబర్ 2, ప్రభాతవార్త



యువగళమా లేక స్కూలు పిల్లలతో బానిస భావాలు పెంచే దరిద్రపు కార్యక్రమమా లోకేశ్ అంటూ ఎంపి విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. శనివారం సోషల్ మీడియా వేదికగా ఆయన ఒకప్రకటన విడుదల చేశారు. వైసిపి ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన అమ్మఒడి పథకం దండగ అని రాళ్లు విసిరిన వ్యక్తి లోకేష్ అని మండిపడ్డారు. పిల్లల చదువుల గురించి కొంచెం అయినా బాధ్యత ఉందా అని ప్రశ్నించారు. లోకేశ్ పాదయాత్రలో బడి పిల్లలచేత పాదాభివందనం చేయించుకోవడాన్ని ఆయన తప్పుపట్టారు. వాళ్లు తొడుక్కున్న యూనిఫాం నువ్వు ఇచ్చింది కాదని లోకేశ్‌ని ఉద్దేశిస్తూ అన్నారు. పసిపిల్లలతో పాదాలకు నమస్కారాలు పెట్టించుకోవడం అమానవీయం కాదా అని లోకేశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసారు.

### -ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు ఫ్యూచర్ స్కిల్స్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు అంతర్జాతీయంగా రాణించేందుకు అవసరమైన తర్ఫీదు స్కూళ్ళ స్థాయి నుంచే అందించాలని విద్యాశాఖపై నిర్వహించిన సమీక్షలో సిఎం దిశానిర్ధేశం చేసారన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఫ్యూచర్ స్కిల్స్ నేర్పించాలని సిఎం ఆదేశించారన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ఇంటర్నేషనల్ బాకలారియెట్ (ఐబి) సిలబస్ అమలుకు సన్నద్ధం కావాలని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో దీన్ని నిర్వహించాలని నిర్ధేశం చేశారన్నారు.

## సీఎం క్యాంపు కార్యాలయ ప్రారంభం మళ్లీ వాయిదా !?

విశాఖసిటీ డిసెంబర్ 2, ప్రభాతవార్త



చట్టపరమైన సమస్యల కారణంగా ముఖ్యమంత్రి విశాఖ నుంచి పరిపాలన వాయిదా పడుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఉత్తర కోస్తా జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను వీక్షించేందుకు జగన్ వారానికి మూడు, నాలుగు రోజులు విశాఖలో విడిది చేయాలని రూపకల్పన చేశారు. గత కొంత కాలంగా డిసెంబర్‌లో విశాఖకు రావటం ఖాయమని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారు. కానీ తరువాత రుషికొండ పర్యావరణ సమస్యలపై ఏపీ హైకోర్టులో కేసు దాఖలైంది. దీనిపై విచారణ ఈనెల 27 వరకు సమయం కావాలని కోర్టు కోరడంతో దీని ప్రకారం కేసు తదుపరి విచారణకు 2024 జనవరి రెండో వారానికి వాయిదా పడినట్లు తెలుస్తుంది. విశాఖపట్నంలో తమ కార్యాలయాలకు అనువైన స్థలాన్ని నగర నలుమూలలా ఒక్కొక్క డిపార్టుమెంట్ ఒక్కొక్క ఏరియాలో ఏర్పాటు సిద్ధం చేశారు. కేంద్ర పర్యా వరణ, అటవీ మంత్రిత్వ శాఖ అధికారుల బృందం రుషికొండను సందర్శించి, అక్కడ నిర్మాణ పనులను పరిశీలించి హైకోర్టుకు నివేదించింది. ఈ నివేదిక ఆధారంగా ఉన్నత న్యాయస్థానం పరిశీలించడానికి వాయిదా వేసింది. ఆ తర్వాత తదుపరి చర్యల కోసం ప్రభుత్వం రూపకల్పన చేస్తోంది.

# 23వ వార్డులో ఏపికి జగనే ఎందుకు కావాలంటే ..

-గోపాలపురం పరిశీలలకులు, మాజీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ గన్నమనేని

విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 23వ వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి సత్యరెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతి ష్టాత్మకంగా ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంపీ ఎంవివి సత్యనారాయణ ఆదేశాల మేరకు ముఖ్య అతిధిగా విచ్చేసిన గోపాలపురం పరిశీలకులు మాజీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు , 23వ వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి సత్యారెడ్డితో కలిసి సచివాలయం పరిధి మద్దిలపాలెం చైతన్యనగర్ ప్రాంతంలో సంక్షేమ పథకాల ద్వారా



చేకూరిన లబ్ధిని వివరిస్తూ అమర్చిన డిసిప్లై బోర్డును ఆవిష్కరించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి వైఎస్ఆర్‌సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మంచిని నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రతి పౌరుడికి ప్రత్యక్షంగా పరోక్షంగా చేకూర్చిన మేలును వివరిస్తూ గొపాల పురం పరిశీలకులు మాజీ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు - మిగతా 11లో

# వస్త్ర ప్రపంచంలో ఆర్‌ఎస్ బ్రదర్స్‌కు సాటి లేదు

- నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి





11లో

## అరకు-భద్రాచలం బస్సు ప్రారంభం

- సర్వీసును సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే ఫాల్గుణ




11లో

## యువ ఓటర్ల నమోదుపై దృష్టిపెట్టాలి

- అనకాపల్లి కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి



11లో

## జిల్లా టీడీపీ కార్యాలయంలో నేతల సమావేశం

విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



జిల్లా టిడిపి కార్యాలయంలో శనివారం ఇంచార్జి దామచర్ల సత్య పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఆదివారం నగరానికి వస్తున్న చంద్ర బాబునాయుడు పర్యటన యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈనెల 7వ తేదీన జరుపుకుంటున్న సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, దువ్వారపు రామారావు శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గండి బాబ్జి జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ నియోజకవర్గాల ఇన్చార్జులు కోళ్ళ లలితకుమారి చిక్కాల విజయ్‌బాబు కోరాడ రాజబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ బైరెడ్డి పోతన్న రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పెద్ద అవినీతిపరుడు : బండారు

విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



జగన్ పెద్ద అవినీతి పరుడు అని బండారు సత్యనారాయణమూర్తి శనివారం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ జగన్ ఋషికొండను నాశనం చేశారు. ఋషికొండ విధ్వంసంపై వైసీపీ మినహా అందరూ పోరాటం చేస్తున్నారు. ఋషికొండలో నిర్మాణాలు సీఎం జగన్ కోసమేనని మేము ముందే చెప్పామన్నారు. జగన్ కోసం 500 కోట్ల ప్రజాధనంతో ఋషికొండలో విలసమైన భవనాలు నిర్మించారు. జగన్ ఋషికొండ చుట్టూ ఉన్నవారిని ఇబ్బందులు పెడుతున్నారు. ఋషికొండ వద్ద ఉన్న హెలి టూరిజంను మూయించేశారు. ఋషికొండ వద్ద రెండు కిలోమీటర్ల మేర మత్స్యకారులు వేట చేయరాదు అని నిభంధనలు పెట్టారు. అని అన్నారు. జగన్ పెద్ద అవినీతి రాజా వ్యాపారం కోసమే జగన్ విశాఖ కు వస్తున్నారు. ఋషికొండ విధ్వంసంపై జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించాలి ఉత్తరాంధ్ర అభివృద్ధి పై సమీక్షకు విశాఖకు వస్తాం అంటున్నారు. విశాఖలో ఏమి అభివృద్ధి చేశారో జగన్ చెప్పాలి అని డిమాండ్ చేశారు. పర్యాటకులను ప్రజలను ఇబ్బందులు పెడుతూ ఋషికొండ వద్ద పెట్టిన నిబంధనలు వెంటనే తొలగించాలి చంద్రబాబు కేసులో ధర్మం గెలిచింది అని ఎద్దేవా చేశారు.

# భక్తజన సందోహంతో గంగాలమ్మతల్లి విగ్రహప్రతిష్ట

**- నూతన ఆలయ ప్రారంభం**




రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజుజిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, గ్రామస్థులు దాతలు సహకారంతో నిర్మించిన గంగాలమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ నూతన ఆలయం కార్యక్రమం ఘనంగా జరిగింది. మేలిన దేవుడు, మల్లేశ్వరి దంపతులుతో పండితులు చామర్తి శంకర్ భవానిశర్మ, అఖండ సతీష్‌లు పూజలను చేయించారు. విఘ్నేశ్వరుని పూజ, పుణ్యాహవచనం, వాస్తు మండపారాధన, నవగ్రహ మండపారాధన, శుభమహుర్తం, గోపూజోత్సవం, అమ్మవారి దర్శనం, అష్టదిక్పాలక పూజలను చేసారు. తదుపరి భక్తులు అద్దంతో అమ్మవారిని చూసి పూజలను చేసారు. మహిళలు అందరూ పొలిమేర్లలో జలధారను వారధిగా పోసారు. అన్నదానం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ తొంటా ఆదిరాజు, మేలిన లోవరాజు, ఆవూరి వెంకటరమణ, మేలిన ఆదిలక్ష్మి, ఆవూరి వెంకట్రావు, మాజీ సర్పంచ్ మేలిన లక్ష్మణ్‌రెడ్డి, వంకా లోవరాజు(గొంటువానిపాలెం), వంకా సత్యనారాయణ (లక్ష్మీపురం), బలబద్రుని రాము, జర్తా లక్ష్మి, జర్తా వెంకయ్యమ్మ, కోసూరి బుల్లమ్మ, కొంగర లక్ష్మి, ఆవూరి శ్రీను, మేలిన అర్జున్, విఓఏ ఆదిలక్ష్మి, బంగారు లక్షబాబు, సదాశివ ప్రవేటు వైద్యులు, భారీ ఎత్తున సత్యదీక్ష స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# జెడ్డంగి శివాలయం వద్ద జలపాతాలకు వెళ్ళేందుకు రోప్ వే వంతెన నిర్మాణ పనులు



రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ రాజవొ మ్మంగి మండలం జెడ్డంగి ఏకరాతి గృహలో స్వయంభూ వెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమ రాంబికా మల్లిఖార్జున స్వామి ఆల యం నుండి జలపాతాలు, స్నాన ఘట్టాలకు వెళ్ళేందుకు గ్రామస్థులు ఐక్యంగా రోప్‌వే వంతెన ఏర్పాటుకు పూజా కార్యక్రమాలను శనివారం పెద్దలు పూజలను చేసారు. అనంతరం రోప్‌వే వంతెన ప్రారంభంలో డ్రిల్లింగ్ పనులను ప్రారంబించారు. సుమారు రూ.20 లక్షలు వ్యయంతో ఈవంతెన నిర్మాణ ఖర్చు అవుతుందని అంచనా . ఈకార్యక్రమంలో కొంగర బాబ్జీదొర, శింగిరెడ్డి మల్లిఖార్జునరావు, శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు,వూర తాతాజీ, వాశంశెట్టి గంగాధర్, బదిరెడ్డి శ్రీధర్, వూర పాపారావు, వూర సూరిబాబు, గురుజు ప్రతాప్, కొప్పిశెట్టి దుర్గబాబు, కూంద్రు నాగేశ్వరరావు, చినబోయిన కృష్ణ, పోకల మల్లికాసులు పాల్గొన్నారు.

# మహిళలు కాంట్రాక్టు పనుల్లో ప్రతిభ చాటాలి

రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొ మ్మంగి మండల వెలుగు కార్యాల యంలో శనివారం మహి ళలు ప్రభుత్వ కాంట్రాక్టు పనుల్లో పాల్గొనాలని జాబ్ యాప్ మీటింగ్ జరిగింది. అనంతరం ఏపియం ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా చేస్తున్న వివిధ అభివృద్ధి పనుల కాంట్రాక్టర్లుగా మహిళలు చేసి ప్రగతి సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి, ఏపియం ఆదినారాయణ, సిసిలు పూర్ణిమ, గౌరమ్మ, నిర్మల, నానిబాబు, సూర్యనారాయణ, సింహాచలం, విఓ లీడర్లు, విఓఏలు పాల్గొన్నారు.

# జెడ్డంగి దుర్గాదేవి ఆలయంలో లక్ష కుంకుమార్చన పూజలు ప్రారంభం




రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొ మ్మంగి మండలం జెడ్డంగి దుర్గాదేవి ఆలయంలో కార్తీకమా సం సందర్భంగా శనివారం నుండి లక్ష కుంకుమార్చన పూజలు ప్రారంభమైనాయి. కనకదుర్గా భజన మండలి కార్యకర్త నాగలక్ష్మి, గ్రామస్తులు సహకారంతో పూజలు జరుగుతున్నాయి. ప్రతీ రోజూ పూజలు సాయంత్రం సమయంల్లో ప్రశాంత వాతావరణంలో జరుగుతాయని నాగలక్ష్మి తెలిపారు. పండితులు జలసూత్రం సాంబశివరావు భక్తులతో శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో పూజలను జరిపించారు. పూజల్లో పాల్గొనే భక్తులు ముందుగా సంప్రదించాలని నాగలక్ష్మి కోరుచున్నారు.. అందరూ పాల్గొన వచ్చునని అన్నారు.

# కళ్ళాల్లో ధాన్యం .. తుపాన్ సమాచారంతో రైతులు దైన్యం



రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో ఈఏడాది 4,800 ఎకరాల్లో వరి సాగు చేసారు. 6వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడికి వస్తుందని అధికారులు అంచనా. ప్రస్తుతం చెరుకుంపాలెం పంచాయితీలో 200 ఎకరాల్లో వరి కోత కోసి నూర్పిన ధాన్యం అమ్మకానికి సిద్ధంగా ఉంది. కళ్ళాలో ధాన్యం ఉండి తుఫాన్ సమాచారంతో రైతులు కళ్ళల్లో దైన్యంగా ఉంది. కోతకు సిద్ధమైన రైతులు కూడా తుఫాన్ వలన ఆందోళన చెందుతున్నారు. మండలంలో 6 ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్‌నాయుడు తెలిపారు. ధాన్యంలో 17 తేమశాతం ఉండాలన్నారు. హమాలీ చార్జీలు రైతుల ఖాతాలో జమచేయడం జరుగుతుందని అన్నారు. 75 కిలోలు రూ.1,637లు అని వెల్లడించారు. రైతులు పంటను ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా కొంటామని ఏఓ వివరించారు.

# జిల్లాలో గ్రావెల్ అక్రమ తవ్వకాలపై జ్యుడిషయల్ విచారణ చేయాలి

**-బుద్ధ నాగజగదీష్ డిమాండ్**



అనకాపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

అధికార ప్రభుత్వానికి చిత్తశు ద్ధి ఉంటే అనకాపల్లి జిల్లాలో జరుగుతున్న అక్రమ అనధి కారిక గ్రావెల్ తవ్వకాలపై తక్షణమే జ్యూడి షియల్ ఎంక్వయిరీ చేయిం చాలని అనకాపల్లి జిల్లా తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు బుద్ధ నాగజగదీష్ డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి మండలంలో శంకరం పంచాయితీ శంకర గ్రామంలో కొండ సర్వేనెంబర్ 56లో జరుగుతున్న కొండ తవ్వకాలను శనివారం ఆయన సందర్శించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ సహజ వన రుల దోపిడీ వెనుక అధికార పక్షం నేతలున్నారని అందుకు అధికారులు అండగా నిలిచారని ఆయన ఆరోపించారు. మునుపెన్నడూ లేని విధంగా జిల్లాలో సహజ వనరుల దోపిడి జరుగుతోందని అయినా పాల కులు అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహిస్తున్నారని ఆయన ఆరోపించారు. జిల్లాలో అనకా పల్లి కశంకోట తదితర మండలాల్లో గత నాలుగున్నరేళ్ళుగా ఇసుక మట్టి గ్రావెల్ గ్రానైట్ కొండలు సహ జవ నరులను దోపిడీ చేస్తున్న భాగోతాలు ప్రసార మధ్యమాల్లో కథనాలు వెలువడుతున్నా అధికార యం త్రాంగం మొద్దునిద్రలో ఉండడం సిగ్గు చేటన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీ పంలో గడిచిన 15 రోజులుగా కొండ సర్వే నెంబర్ 56లో గ్రెవెల్ అక్రమ తవ్వకా లుకు ప్రభుత్వా నుమ తులు లేవన్నారు. కొండ తవ్వకం భారీ యం త్రాలతో జరు గుతున్న సంబంధిత అధికార యం త్రాంగం పట్టించు కోకపో వడంలో అంత ర్యం ఏమిటని ప్రశ్నిం చారు. వైసీపీ ప్రభుత్వంలో అటు ప్రభుత్వం ఆస్తుల ను ఇటు ప్రైవేటు ఆస్తులకు రక్షణ లేకుండా పోతుం దని ఆయన దుయ్య బట్టారు. అక్రమ తవ్వకాలకు పాల్పడు తున్న దోపిడీ దారులపై వాళ్లకు అండగా నిలు స్తున్న పాలకులపై క్రిమినల్ కేసులు తక్షణ మే నమోదు చేయాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. సందర్భన కార్యక్ర మంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కర ణం సన్యా సిరావు, కర్రి శ్రీనివాసరావు, బొట్ట రమణాజీ, జనపరెడ్డి గణేష్ కొట్ని రామ కృష్ణ కొణతల శ్రీనివా సరావు, విల్లూరి రమణబాబు మళ్ళ శివాన్నా రాయణ దాడి వేణు పాల్గొన్నారు.అమృతం పండించే ఆహారంగా తీసుకునేవారికోసం

# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం లో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు శనివా రం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కా ర్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాల యంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా విన్నవించుకున్నారు. వారి వద్ద నుంచి సంబందిత వినతి పత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెం టనే పరిష్క రించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ఆహుతులను మెప్పించిన గీత్-సంగీత్ గీతాలాపన



జగదాంబ,డిసెంబర్ 2, ప్రభాతవార్త

నగరానికి చెందిన సాంస్కృతిక సంగీత సంస్థ గీత్-సంగీత్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధా లయంలో ట్రాక్స్‌పై హిందీ చిత్రగీతాల సంగీత విభావరి కార్యక్రమం ఆద్యంతం అలరించింది. పాత, కొత్త హిందీ చిత్రగీతా లను గాయని, గాయకులు ఆలపించి ప్రేక్షకులను మెప్పించారు. గాయకులు మహమ్మద్‌ఖాన్ నిర్వహిణలో పిబిఖాన్, దేవరాజ్, సురేష్‌కన్నా, బంగార్య తదితరులు గాయనీమణులు కళ్యాణి, అంజలి, శలజామిరాజ్, గంటిఉషలతో ఆపించి ఆకట్టుకు న్నారు. ఎంవిఆర్ నాగేశ్వరరావు ప్రార్తన గీతంతో ప్రారంభమైన కార్యక్రమంలో సన్‌మూర్తి, నాంచారయ్య, భయ్యాశ్రీనివాస్, చింతాప్రభా కర్, నాంచారయ్య,శ్రీనివాస్‌లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# టిడిపి,జనసేన సంయుక్తంగా.. రాజేంద్రపాలెంలో 'బాబుషూరిటి..గ్యారంటి!



కొయ్యూరు, డిసెంబర్2, ప్రభాతవార్త

టిడిపి,జనసేననేతలు సంయుక్తంగా శనివారం మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలో 'బాబుషూరిటి.. భవిష్యత్ గ్యారంటి' కార్యక్రమం నిర్వహించారు. పాడేరునియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరి, జనసేన ఇన్‌ఛార్జి వంపూరుగంగులయ్యల ఆదేశాలమేరకు మండల టిడిపి,జనసేననేతలు తోట దొరబాబు, గూడెంలక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాబుషూరిటి.. భవిష్యత్‌గ్యారంటి' కార్యక్రమంతోపాటు ఉమ్మడి మేనిఫెస్టోను, ఆన్‌లైన్ విధానాన్ని ప్రతీ ఇంటికివెళ్లి వివరిస్తూ నమోదు చేసారు. టిడిపి,జనసేన సంయుక్తంగా 2024లో అధికారంలోనికి వచ్చాక చేపట్టబోయే ఏడాది ఉచితంగా మూడుగ్యాస్ సిలిండర్లు, ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు. అమ్మకువం దనం పేరుతో ఎంతమంది విద్యార్థులుంటే అంతమందికి ఏడాదికి రూ.15వేలు, 18ఏళ్లనిండిన ప్రతీస్త్రీకి నెలకి రూ.1500లు , మహిళలకు ఉచిత బస్సుప్రయాణం తదితర సంక్షేమపథకాలను వివరించారు. తమకు మద్దతు తెలుపుతూ 9261292612 సెల్‌నెంబర్‌కు మిస్‌డ్ కాల్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన మండల బూత్‌కన్వీనర్ సాగినబుజ్జిబాబు, పీటాసుధీర్, టిడిపినేత వై.వరహాలబాబు, కంచంవీరబాబు, కె.బాచి తదితరులు పాల్గొన్నారు.

# 'ఆర్ట్‌ఆఫ్‌లివింగ్'తీరు..సేవకే మారుపేరు!

**అగ్నిబాధితులకు మంచాలు,దుప్పట్లు అందజేత**



కొయ్యూరు, డిసెంబర్2, ప్రభాతవార్త

నిత్యం ఏదోఒక సేవాకార్యక్రమం చేస్తూ, ఆపదలో ఉన్నవారికి చేతనైనంత సాయమందిస్తూ ఏజన్సీ లో 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' సంస్థ సేవకే మారుపేరుగా నిలుస్తోంది. గతకొన్నేళ్లుగా ఏజన్సీ లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ' కోవిడ్‌లో ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా ఇటీవల మండలంలోని అంతాడ పంచాయితీ కొత్తపల్లి గ్రామంలో జరిగిన అగ్నిప్రమా దంలో మూడుపూరిళ్లు కాలిపోయి మూడు గిరిజనకుటుంబాలు నిరాశ్రయులుగా మారిన విషయం తెలిసిందే. అయితే విషయం తెలుసుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులు ఈ మంగళవారం గ్రామానికివెళ్లి అంతాడసర్పంచ్ సుర్తచంద్రరావు చేతులమీదుగా బాధి తులకు మంచాలు, దుప్పట్లు అందజేసారు. ఈ సంధర్భంగా యోగా టీచర్ జలుమూరి వెంకటగిరిబాబు మాట్లాడుతూ-సమాజంలో ఆపదలో ఉన్నవారికి చేతనైన సాయంచేయడం ప్రతీఒక్కరూ అలవర్చుకో వాలన్నారు. విశాఖపట్నంనకు చెందిన యోగాటీచర్ అరుణకుమారి ఈ సామాగ్రి పంపించినట్టు తెలిపారు. కాగా ఆర్ట్ ఆఫ్‌లివింగ్ సంస్థ సాయంపట్ల స్థానికులు రాటా మల్లేశ్వరావు, రీమెలశ్రీనివాస్, రీమెల ఎర్రాయమ్మ తదితరులు హర్షం వ్యక్తంచేస్తూ, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ స్థాపకులు పరమపూజ్య గురువులు రవిశంకర్ గారికి, విశాఖ సీనియర్ యోగాటీచర్ అరుణకుమారి గారికి స్థానిక యోగాటీచర్ జలుమూరి వెంకటగిరిబాబు గారికి, ఎఫ్ఎస్ఒ ధనలక్ష్మి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# చిట్టింపాడులో 'వై నీడ్స్ ఎపి జగన్'



కొయ్యూరు, డిసెంబర్2, ప్రభాతవార్త

మండలంలోని చిట్టింపాడు పంచాయితీ గోపవరంలో శనివారం స్థానికవైసిపినేతలు వై నీడ్స్ ఎపి జగన్ 'కార్యక్రమాన్ని నిర్వహించారు. డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గతమెన్నడూలేని విధంగా వైసిపిప్రభుత్వహయాంలో సిఎం జగన్ అనేక సంక్షేమపథకాలను అమలుచేస్తున్నారని, ఈ పథకాలన్నీ కొనసాగాలంటే 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ సిఎంగా జగన్‌నే గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో చిట్టింపాడు సచివాలయకన్వీనర్ పెట్లగాంధీ, పండు, వైసిపిసీనియర్‌నేతలు, గృహసారధులు కాకర దారమల్లేశ్వరావు, గుమ్మాబొజ్జమ్మ, పాడికిరణ్‌బాబు, దారబాబు, వార్డుసభ్యులు సుర్లసీతమ్మ, నాగాయమ్మ, వాలంటీర్ అప్పన్నబాబు, దేవి, గ్రామస్థులు సెగ్గెజగ్గారావు, పాడిరమణబాబు, ఎం.నాగేశ్వరావు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# విజయపథంగా దూసుకుపోతున్న వికాసిరుషి!!

**వికాసిరుషి సంకల్పాన్ని అడ్డుకోలేకపోయిన అంగవైకల్యం - నేడే ,,దివ్యాంగుల దినోత్సవం**



నక్కపల్లి, డిశంబర్ 2 ప్రభాతవార్త

మానశికంగా శారీరకంగా దృడత్వం గా ఉండే దివ్యాంగులు పట్టుదల సంకల్పంతో అన్నిరంగాలలోనూ ఎంతగానో రాణిం చగల రన్న వాస్తవాలు వారి మేధాశక్తి ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రత్యక్షంగా కనపడుతున్నాయి. దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు దూసుకువెళుతున్నారు. శారీరక వైఖల్యం శరీరా నికేగాని మనస్సుకు కాదని ఆత్మస్థైర్యంతో తనదైన శైలిలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం జిజగన్నాధపురం గ్రామానికిచెందిన విశ్వాసిరుషి తోటివారికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. విశ్వాసిరుషి నక్కపల్లి మండలం గొడ్డిచెర్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 9వతరగతి విద్యనభ్యశిస్తు న్నారు. విశ్వాసిరుషి 5ఏళ్ళప్రాయంలో అతని మానశికవైఖల్యంతో మనోవేదన చెందుతు న్నట్లు తల్లిదండ్రులు గుర్తించారు. దీంతో తల్లిదండ్రులు దిగాలు చెందకుండా తమ బిడ్డ వికాశరుషికి మనోధైర్యం నూరిపోస్తూ విద్యలో మరింతగా రాణించేవిధంగా ఉపాధ్యాయుల సహాయంతో చక్కదిద్దే మంచి ఆలోచనలు చేసారు. చదువులోనూ క్రీడలలోనూ వికాశ్‌రుషి ఆరితేరారు. నిత్యజీవితంలో ఏ విధంగా నడుచుకోవాలో ఆకలింపుచేసుకుని పరిస్థితులను తనకు అనుకూలంగా మలుచుకున్నారు. దీంతో ఉన్నతచదువులు చదవాలన్న అతని సంకల్పంనకు అంగవైఖల్యం అడ్డుకోలేకపోయింది. ముఖ్యం గా వికాశ్‌రుషిని ఉపాధ్యాయురాలు షేక్‌యాస్మిన్ తీర్చిదిద్దిన ఆశయం ఎంతో గొప్పదన్న నగ్నసత్యం ప్రత్యక్షంగా నిలిచింది. తలదువ్వుకోవడం తనకుతానుగా దుస్తులు ధరించడం, నేరుగా భోజనం చేయడం, తోటివిద్యార్దులతో ఐకమత్యంగా ఉండటం, పాఠశాల నిర్వహించే ఆటలపోటీల్లో చురుకుగా పాల్గొని రాణించడం, పాఠ్యాంశాలను వల్లెవేయడం, వ్రాయడం ఈతరహా పనులన్నీ ఉపాధ్యాయుల సహాయం అలాగే వారు అందించే సహకారంతో వికాశరుషి విజయాలను సాధిస్తున్నారు. నవంబర్ 14బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్రీడాపోటీలలో పాల్గొని వాలీబాల్ టీంలో విజయం సాధించడం పట్ల వికాశ్‌రుషిని అంతా ప్రశంసించారు.

# సమగ్ర నియామకాలను బలపరుస్తుంది అమెజాన్ ఇండియా

**-తన వర్క్‌ఫోర్స్‌లో లెర్నింగ్ డిసేబిలిటీ సమస్యలు ఉన్న వ్యక్తులు**

విశాఖపట్నం,డిసెంబర్ 2, ప్రభాతవార్త

విభిన్నమైన సమిష్టి వర్క్‌ఫోర్స్ ను రూపొందించేందుకు తన నిరంతర ప్రయత్నంలో ఆరోరాను ప్రారంభిస్తున్న ట్లు ఆమెజాన్ ఇండియా ప్రకటించింది. ఇది అభ్యాస వైకల్యాలు ఉన్న వ్యక్తులలలో ప్రత్యేక ప్రతిభను పెంచేందుకు వారికి అర్ధవంతమైన స్థిరమైన ఉపాధిని అందించేలా దీన్ని రూపొందించారు. ముంబయిలోని కంపెనీ డెలివరీ స్టేషన్‌లోని యువకుల బ్యాచ్‌లోని ప్రతిభను ఉపయోగించుకోవడంలో ఆటిస్టిక్ మేధో వైకల్యం సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి వృత్తిపరమైన శిక్షణ నిచ్చే వివిధ సిటీలలో లాభాపేక్షలేని సంస్థ సోల్ లోని ఏఆర్‌సి తో కలిసి పనిచేసిన విజయవంతమైన ప్రారంభిక కార్యక్రమాన్ని ఈ ప్రకటన అనుసరించింది. డెలివరీ స్టేషన్‌లో అభ్యసన వైకల్యాన్ని కలిగిన అసోసియేట్ ఖుషీరక్కర్ సోల్స్ ఆర్క్ సహకారంతో పైలట్ ప్రోగ్రామ్‌లో చేరారు. అరోరా అనేది అభా ్యస వైకల్యం ఉన్న వ్యక్తుల కోసం నిజంగా కలుపుకొని సమానమైన కార్యాలయాన్ని సృష్టించే దిశగా మరొక చొరవ అని వివరించారు.

# సచివాలయసిబ్బంది,వాలంటీర్లకు శిక్షణాతరగతులు!

**ఈనెల 4నుండి 9వరకు-ఎంపిడిఒ లాలంసీతయ్య**



కొయ్యూరు, డిసెంబర్2, ప్రభాతవార్త

ఈనెల 4సోమవారం నుండి 9శనివారం వరకు మండలంలోని 23గ్రామసచి వాల యాల సిబ్బంది, గ్రామ వలంటీర్లకు శిక్షణాతరగతులు నిర్వహించనున్నట్టు కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య శని వారం ఒకప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం మరియు వెలుగు కార్యాలయాల్లో నిర్వహించనున్నట్టు ఈ శిక్షణాతరగతులకు షెడ్యూలు ప్రకారం ఆయా గ్రామసచి వాలయాల సిబ్బంది, వాలంటీర్లు విధిగా హాజరుకావాలని ఎంపిడిఒ సీతయ్య కోరారు.ఎంపిపి మీటింగ్ హాల్, విసి మీటింగ్‌హాల్, వెలుగుమీటింగ్‌హాల్ లలో మూడు వేదికలుగా నిర్వహించనున్న శిక్షణా తరగతులకు కె.తలుపులు నాయుడు (కొయ్యూరు పంచాయితీకార్యదర్శి) ఎస్.రవికుమార్ (బాలారం పంచాయితీ కార్యదర్శి), ఆర్‌పినాయుడు (కొమ్మిక పంచాయితీకార్యదర్శి) ఇన్‌ఛార్జులుగానూ, బి.పవన్ కుమార్(మంప కార్యదర్శి), .జి.ఉపేంద్రపడాల్(ఎం.మాకవరం కార్యదర్శి), లోచల చిన్నారావు (కొండ గోకిరి కార్యదర్శి) అసిస్టెంటు ఇన్‌ఛార్జులుగా వ్యవహరించనున్నట్టు ఎంపిడిఒ సీతయ్య వివరించారు.

# 'వరి' రైతులూ..'వాయిదా'వేసుకోండి కోతలు..!

**పొంచిఉన్న 'తుఫాన్‌ముప్పు'పై వ్యవసాయశాఖ హెచ్చరిక**



కొయ్యూరు, డిసెంబర్2, ప్రభాతవార్త

వాతావరణశాఖ హెచ్చరికల ప్రకారం రానున్న రెండు,మూడురోజుల్లో తుఫాన్‌ప్రభావంతో భారీవర్షాలు కురియనున్నందున వరిరైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని, వరికోతలను వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి హెచ్చరించారు. మండలంలో సుమారు 5100ఎకరాల్లో రైతులు వరిని సాగుచేసారని, ఇందులో దాదాపు 3500 ఎకరాల్లోని వరి కోతకు సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే మండలంలో సుమారు 450ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయన్నారు. అయితే తుఫాన్ దృష్ట్యా కోతలుకోసిన వరిని సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలన్నారు. వరికుప్పలు తడిచిపోకుండా పరదాలు కప్పాలన్నారు. వర్షాల అనంతరం వరిగింజలు మొలకరాకుండా ఉండటానికి 5శాతం ఉప్పుద్రావణాన్ని పనలపై చల్లాలని ఎఒ ఉమాదేవి రైతులకు సూచిస్తున్నారు.

# దివ్యాంగులకై 'నేనుసైతం' ఆర్ధికసాయం

**రూ.5వేలు అందించిన ఎంపి గొడ్డేటిమాధవి భర్త శివప్రసాద్**

కొయ్యూరు, డిసెంబర్2, ప్రభాతవార్త



దివ్యాంగుల సంక్షేమార్ధం అరకుఎంపి గొడ్డేటిమాధవి భర్త, నేనుసైతం ఛారిట బుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.శివ ప్రసాద్ రూ.5వేలు ఆర్ధికసాయ మందిం చారు. ఈమేరకు గురువారం విశాఖపట్నం లోని ఎంపి క్యాంపు కార్యాలయంలో నేనుసైతం శివప్రసాద్ ను మర్యాదపూర్వ కంగా కలిసిన దివ్యాంగుల సేవాసమితి సభ్యులు ఈనెల3 ఆదివారం విశాఖపట్నం పెదగదిలి, ఎర్నిమాంబ గుడి ప్రక్కన అరిలోవలో జరిగే దివ్యాంగుల దినోత్సవానికి ఆర్ధికసాయమందించాలని కోరడంతో మానవతా దృక్ప ధంతోఎంపిభర్త, నేనుసైతం 'శివప్రసాద్' ఈమేరకు సాయమందించారు. ఈ సంధర్భంగా దివ్యాంగుల సేవాసమితి సభ్యులంతా అరకుఎంపి గొడ్డేటిమాధవి, శివప్రసాద్ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఆదివాసీ సమస్యలపై రాజీలేని'పోరు'..!

**ఆం.ప్ర.గిరిజనసమాఖ్య మండలసమితి సభ**



కొయ్యూరు, డిసెంబర్2, ప్రభాతవార్త

ఆదివాసీ ప్రాంతసమస్యలపై సిపిఐ, దాని అనుబంధమైప ఆధ్రప్రదేశ్ గిరిజనసమాఖ్య రాజీలేని పోరాటం సాగిస్తున్నదని గిరిజన సమాఖ్య జిల్లాప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ, సిపిఐ అల్లూరి సీతారా మరాజు జిల్లా కార్యదర్శి, సమాఖ్య మాజీ రాష్ట్రనాయకులు పొట్టిక సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని చింతలపూడి పంచాయితీ లొద్దిపాకలులో గిరిజనసమాఖ్య మండలసమితి మహాసభ మొల్లనాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ-గిరిజనప్రాంత సమస్యలపౌఐ పోరుకు గిరిజనయువత నడుంబిగించాలన్నారు.నూతనంగా ఏర్పడిన అల్లూరిజిల్లాలో గిరిజనేతరులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారని, ఇది గిరిజనజిల్లా, గిరిజనేతరజిల్లా అర్ధంకావడంలేదన్నారు. కరువుమండలాలుగా ప్రకటించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గిరిజనప్రాంతంలో రోడ్లు,తాగునీరు, సాగునీరు, విద్య,వైద్యం కల్పనకై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. ఇంకా పలుసమస్యలపై గళమెత్తారు. అనంతరం మండలసమితి నూతనకార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సమాఖ్య జిల్లా అధ్యక్షులు దర్సిసతీష్, మాజీనాయకులు ఇరువాడదేవుడు, మహిళాసమాఖ్య జిల్లాఅధ్యక్షులు వంతలలక్ష్మి, ఇరువాడసత్యవేణి, సిపిఐనేత, మాజీవైస్‌ఎంపిపి దివాణం తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్పయాత్రలు జరిగే గ్రామాలు ఇవే

**: యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు**

రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం అందిస్తున్న పథకాలపై గ్రామాల్లో వైద్యశిబిరాలుతో బాటు వ్యాన్‌లో టివి ద్వారా పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు అన్నారు. ప్రతీ పంచాయతీ కేంద్రంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాలు డిసెంబరు ఒకటో తేదీ నుండి 10 తేదీ వరకూ జరుగుతాయని రాజవొమ్మంగి యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు తెలిపారు.1 తేదీన శరభవరం, 2తేదీన దూసరపాము, తంటికొండ, 3 తేదీన గడుఓకుర్తి, 4న కిర్రాబు, కింద్ర, 5న లాగరాయి, లబ్బర్తి, 6న రాజవొమ్మంగి, బడదనాంపల్లి, 7న జెడ్డంగి, చెరుకుంపాలెం, 8న లోదొడ్డి, వంచంగి, 9న చికిలింత, అమీనాబాద్, 10 తేదీన మారేడుబాక, వాతంగి పంచాయతీతో వికసిత్ సంకల్పయాత్ర ముగుస్తుందని యంపిడిఓ అన్నారు.

# స్వయం శక్తితో యువతకు ఉపాధి అవకాశాలు

## -కంచరపాలెం లో రివా డిజిటల్ ప్రెస్ లాబ్ ప్రారంభం



విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ప్రభుత్వాలపై ఆధారపడకుండా ఎంతో మందికి ఉపాధి ఉద్యోగ అవకా శాలు కల్పిస్తూ కోట్లాది రూపాయలతో విశాఖ కంచరపాలెం అత్యంత ఆధునిక రివా ట్రూ ఆర్టి కలర్స్ డిజిటల్ ప్రెస్ నెలకొల్పడం ఎంతో అభినందనీయమని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు జాతీయ జర్నలిస్టు లు సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు శనివారం కంచరపాలెంలో నూతనంగా నెలకొల్పిన రివా ట్రూ ఆర్ జి బి కలర్స్ డిజిటల్ ప్రెస్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్స్ డిజైనర్లకు ప్రజానీకానికి ఉపయుక్తంగా ఉండే విధంగా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా నెలకొల్పిన ఆల్బమ్ డిజిటల్ ప్రెస్ సింహాద్రి అప్పన్న ఆశీస్సులతో విజయవంతం కావాలని ఆశీర్వదించారు అత్యంత ఆధునాతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తో డిజిటల్ ప్రెస్ లో రూపొందించిన ఫోటోలను నాన్ టియరబుల్ ఆల్బమ్ డిజైనింగ్ ప్రింటింగ్ కావడంవల్ల రంగులు ఎప్పటికీ మసకబారకున్నారు విశాఖ కు వన్నె తెచ్చే విధంగా ఎంతో మంచి టెక్నాలజీతో అందుబాటు డిజిటల్ ప్రెస్ ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. ప్రతి ఒక్కరి జీవితాంతంలో గుర్తుండిపోయే విధంగా ఫోటో ఆల్బమ్ పరిశ్రమను గతంలో రామా టాకీస్ వద్ద నెలకొల్పడమే కాకుండా మొత్తం నగరంలో మూడు ప్రెస్ యూనిట్లు ఏర్పాటు చేయడం తద్వారా ఎంతోమందికి ఉపాధి ఉద్యోగ ఒకసారి కల్పించడం అభినందనీయమని డిజిటల్ ప్రెస్ నిర్వాహకులు వాసుదేవరావు ను కొనియాడారు రివా ట్రూ ఆర్ జిబి కలర్స్ డిజిటల్ ప్రెస్ అధినేత వాసుదేవరావు మాట్లాడుతూ రామాటాకీస్ లో తమ మొదటి బ్రాంచ్ విజయవంతంగా నడుస్తుందన్నారు. వినియోగదారులు ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# అన్నదానం మహాదానం



ఆరిలోవ, డిసెంబర్ 2, ప్రభాతవార్త

జీవీఎంసీ 12వ వార్డు పెదగదిలి ప్రాంతం లో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వ రస్వామి ఆలయంలో ఆలయ అధ్యక్షులు కోలా బంగారయ్య ఆధ్వర్యంలో నిత్యాన్న దానం దిగ్విజయంగా కొనసాగుతుంది. పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకొని ఆలయంలో ప్రతి రోజు వందమందికి పైగా పేదలకు, వృద్ధులకు భోజనం పెడుతున్నారు. దాతలను స్ఫూర్తిగా తీసుకొని పలువురు వారి కుటుంబసభ్యుల జన్మదిన, వివాహ స్మారక దినాలను అన్నదాన కార్యక్రమంలో జరుపుకొని పేదలకు తమ వంతు సాయం అందజేస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలయం ప్రాంగణంలో అన్నదానం చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు సహాయ సహకారాలతో నిత్యాన్నదానం చేపడుతున్నట్లు అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చల్లా రాజు, ధూళి రమణ, బొట్టా రమణ, ఓమ్మి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాడేరు శ్రీఅయ్యప్పస్వామి దేవాలయం వార్షికోత్సవం

## మహా అన్నసంతర్పణ-ప్రారంభించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి-పేద పిల్లలకు పుస్తకాలు,వృద్ధులకు దుప్పట్లు పంపిణీ-ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం





పాడేరు,డిసెంబర్2,ప్రభాతవార్త:

పాడేరు పట్టణంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి ఆలయం 28వ వార్షికోత్సవం ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ధర్తకర్త కొట్టగుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో ఆలయం వద్ద మహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాడేరు ఎమ్మెల్యేకొట్టగుల్లి భాగ్యలక్ష్మి,పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి హాజరై మహా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ మహా అన్నసంతర్పణ కార్యక్రమానికి పాడేరు పట్టణంలో ఉన్న అయ్యప్ప స్వాములు,సుమారు నాలుగు వేలకు మంది భక్తులు హాజరై అయ్యప్ప స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.అన్న సంతర్పణ అనంతరం 60 మంది పేద పిల్లలకు పుస్తకాలు,పెన్నులను పంపిణీ చేసారు.అలాగే 40 పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసారు.అనంతరం శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం అభివృద్ధి పనులను పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభింపజేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు,శ్యామల దంపతులు,ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు,సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,కార్యదర్శి ఇమ్మిడిశెట్టి అనీల్‌కుమార్,ప్రధానకార్యదర్శిరొబ్బిరాము,బూరెడ్డిరామునాయుడు,వర్మ సత్తిబాబు,పూసర్ల గోపి,యువతి క్లాత్ షోరూం త్రినాధ్,వాసవీ సత్యవరపు రాము,కొణతాల ప్రశాంత్,దాము,మాజీ ఎంపిపి వర్తన ముత్యాలమ్మ,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,కూడా నాగేశ్వరరావు,హోండా రమేష్,ఫాలోమీ,ఎస్ఎంఎస్ యూత్,పేరూరి రామకృష్ణ(ఆర్‌కె),వర్తక సంఘం ప్రముఖులు వేలాది మంది ప్రజలు హాజర్యారు.

# ఘనంగా గౌరీ పరమేశ్వర సారె ఊరేగింపు



పాడేరు,డిసెంబర్2,ప్రభాతవార్త:

పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ గౌరీ పరమేశ్వరుల మండపంలో గౌరమ్మకు సారె సమర్పించారు. ముందుగా గౌరీ సేవా సంఘం మహిళా సభ్యులు సారె ఊరేగింపు పాడేరు పట్టణంలో వివిద రకాల పండివంటలతో స్వీట్లతో పసుపు,కుంకుమ సారెతో భారీ ఊరేగింపు నిర్వహించారు.ఊరేగింపు అనంతరం గౌరీపరమేశ్వరులకు సారెను మహిళలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మల్లపరమేశ్వరరావు,కొణతాల సతీష్,ఎల్లపు మోహన్, కొండబాబు, గౌరీ సంఘం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎక్సాన్ మోబిల్ ఇండియన్ రేసింగ్ లీగ్‌కి మద్దతు

విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ఎక్సాన్ మోబిల్ ఈఏడాది ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌కు మద్దతునిస్తూ భారతదేశంలో త్వరితగతిన పెరుగుతున్న మోటార్ స్పోర్ట్స్ సెక్టార్ కు మద్దతుని అందిస్తున్నది దేశంలో మొట్టమొదటి ఎఫ్ 4 ఇండియన్ చాంపియన్షిప్ ఇండియన్ రేసింగ్ లీగ్ రెండవ సీజన్ ఇది చెన్నైలోని మద్రాసు ఇంటర్నేషనల్ సరూ క్యుట్ కొత్త ఫార్ములా రేసింగ్ సర్క్యూట్ నందు జరుగుతున్నది ఏడాది కూడా దక్షిణాసియా ఇంకా భారతదేశలలో మొట్టమొదటి దశగా చెప్పుకోవచ్చు ఎఫ్‌సీఆర్ నందు ఉత్తేజభరితమైన రాత్రి రేసుల షెడ్యూళ్ళ క్యాలెండర్ సిటీ మధ్యలోని దీప మైదానాల చుట్టూ జరుగుతాయి. పలు వర్గాల పాషియనేట్ రేసర్లకు అందుబాటులో ఉండేలా ప్లాన్ చేశారు. ఐఆర్ఎల్ తో భాగస్వామ్యం ఐఆర్ఎల్ ప్రీ సీజన్ టెస్ట్ నందు ఎంఐసి, చెన్నైలో సెలబ్రేట్ చేయబడింది.

# అమేజాన్ లో ఫ్యాషన్ వెడ్డింగ్ స్టోర్

విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

వెడ్డింగ్ సీజన్ కోసం ప్రసిద్ధి చెందిన గమ్యస్థానం అమేజాన్ ఫ్యాషన్ వారి వెడ్డింగ్ స్టోర్ అందు బాటులోకి తీసికువచ్చింది. పెండ్లి కుమార్తె అయినా పెండ్లి కుమార్తె స్నేహితులు పెండ్లి కుమారుని అక్కచెల్లెళ్ల లేదా పెండ్లి కుమారుని నాన్నగారు, ఆప్త మిత్రులు లేదా కజిన్ ఎవరైనా అందర్నీ కవర్‌చే సాలా ఉత్పత్తులు అందుబాటులోకి ఉంచారు. ఉత్తమంగా కనిపించ డాన్ని నిర్ధారించే సరికొత్త స్టైల్స్ ట్రెండ్స్ కూర్చిన ఎంపిక నుంచి విలక్షణమైన లెహంగాస్ స్టైలిష్ సౌకర్యవంతమైన శాండల్స్ ట్రెండీ బ్యాగ్స్ ఇంకా ఎన్నో వాటిలో నిమగ్నమవచ్చు, తమ రూపాన్ని పూర్తి చేయడానికి పెండ్లికుమారులు సొగసైన షెర్వాణీస్ సంప్రదాయబద్ధమైన జ్యూతిస్ స్టైలిష్ వాచీలను అన్వేషించవచ్చు సోచ్, మీనా బజార్ కళ్యాణ్ సిల్క్స్ జెనీమ్ వోయల్లా మైఖేల్ కోర్స్ రీతు కుమార్, గెస్ హుష్ పప్పీస్ ఫోస్టో ఆల్డో మోకోబర, వస్త్రయమ్, టామ్మి హిల్‌ఫిగర్ ఇంకా ఎన్నో వాటి సమగ్రమైన కలెక్షన్ సహా 150కి పైగా బ్రాండ్స్ నుంచి 45వేలు సరికొత్త స్టైల్స్ తో వెడ్డింగ్ స్టోర్ మంచి రాయితీలతో అందుబాటులో ఉంది.

# ప్రపంచ వ్యాపార సమ్మేళనాల్లో జెఎస్‌డబ్ల్యూ

ఆరిలోవ, డిసెంబర్ 2, ప్రభాతవార్త



ప్రపంచ వ్యాపార న వేమ్మళనాల్లో జెఎస్ డబ్ల్యూ గ్రూప్ వ్యూ హాత్మక జాయింట్ వెంట ర్లోకి ప్రవేశించిన ఆ సంస్థ మీడియా ప్ర తినిధి తెలిపారు. దేశంలో ఎంజి మోటార్ యొక్క ట్రాన్స్ఫర్మేషన్ వృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంలో భాగంగా లండన్లోని ఎంజి కార్యాలయంలో వాంగ్ జియావోకియు, ప్రెసిడెంట్, ఎస్ఎఐసి పార్త్ జిందాల్ జెఎస్‌డబ్ల్యూ గ్రూప్, షేర్ హోల్డర్ ఒప్పందం, షేర్ కొనుగోలు, షేర సబ్స్క్రిప్షన్ ఒప్పందంపై సంతకం చేశారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలన్నించడంలో ఘనత మన ముఖ్యమంత్రి

## -గాజువాక ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి



అగనంపూడి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

పారదర్శక పాలనతో ప్రజలందరూ ఎంతో సంతృప్తిగా ఉన్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జీవీఎంసీ 85వ వార్డు పరిధి దిబ్బపాలెం సచివాలయం ఆవరణలో వార్డు ఇంచార్జి రాష్ట్ర సేవా దళ్‌ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాద్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన లబ్ధిదారులు ప్రజలను ఉద్దేశించి దేవన్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సర కాలంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. డిబిటి, నాన్ డిబిటి ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 21,39,498 కోట్ల రూపాయలును అందజేయడం జరిగింద న్నారు. అవినీతిఇకి తావు లేకుండా పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని ప్రగతి పదములో పరుగులు పెట్టిస్తున్న వైనం అందరూ చూస్తూ ఉన్నాం సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా తీర్దిదిద్దేందుకు ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి ఆహర్నిశలు పాటుపడుతున్నారు. అన్నారు. రెండేళ్ళు కరోనా మహమ్మరివెంటాడినా గత చంద్రబాబు ప్రభుత్వం నిధులు స్వాహా చేసి కాలీ ఖజానా అప్పజెప్పినప్పటికీ సంక్షేమం అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా పెద్దపీట వేయటం జగన్ మార్కు పరిపాలనకు నిలువుటద్దమని పేర్కొన్నారు. మహిళా సాధికారత ద్వారా ప్రతి కుటుంబ సాధికారతకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యత ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి ని చూడకుండా ఒక సేవకుడిలా రాష్ట్రం కోసం ఆలోచిస్తున్నా జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకొనేందుకు మనందరం సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వైయస్సార్సీపీ జెండాను ఎగురవేశారు. సంక్షేమ పథకాలు డిజిటతల్ డిస్ ప్లే బోర్డునను బుక్ లెట్ ను ఆవిష్కరించారు ఇంకా ఈ కార్యక్రమంలో మండలం జెసిఎస కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యలమంచిలి అప్పారావు, పార్టీ సీనియర్ నాయకులు ఎల్ వి రమణ పెదిరెడ్ల హరీష్ దాములోతు అప్పలరాజు, పిల్ల కొండలరావు బొట్ట గంగరాజు, యలమంచిలి కృష్ణప్రసాద్ జువాలు గెద్దాడ అప్పలరాజు కొలిపాక అప్పారావుగొల్లపల్లి పైడిరాజు దాసరి సత్యవేణి కర్రి అర్జునరావు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు గృహసారథులు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పారదర్శక పాలనతో ప్రజలందరూ ఎంతో సంతృప్తిగా ఉన్నారని గాజువాక ఇన్చార్జి తిప్పల దేవన్‌రెడ్డి అన్నారు ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జీవీఎంసీ 85వ వార్డు పరిధి దిబ్బపాలెం సచివాలయం ఆవరణలో వార్డు ఇంచార్జి ఇల్లపు ప్రసాద్ అధ్యక్షతనన శనివారం జరిగింది. ఈసందర్భంగా లబ్ధిదారులు ప్రజలను ఉద్దేశించివ దేవన్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరంలో పేద ప్రజలకు ఎన్నొ సంక్షేమ పథఖాలు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిందిని అన్నారు. అవినీతికి తావులేకుండా పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని ప్రగతి పదంలో పరుగులు పెట్టిసు_న్న వైనం అందరూ చూస్తూ ఉన్నాం సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళగా భావించి రాష్ట్రంలో దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు పాటు పడుతున్నారు అన్నారు. అనంతరం వైఎస్సారీ స్పీ జెండాను ఎగురవేశారు. సంక్షేమ పథకాల డిజిటల్ డిస్ ప్లే బోర్డును బుక్ లేట్‌ను ఆవిష్కరించి ఈకార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ వాడపల్లి రామచంద్ర రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి యలమంచిలి అప్పారావు, పార్టీ సీనియర్ నాయకులు ఎల్ వి రమణ, పెదిరెడ్ల హరీష్, దాములోతు అప్పలరాజు, పిల్ల కొండలరావు, బోట్ట గంగారాజు, యలమంచిలి కృష్ణ ప్రసాద్ జువాలు, గెద్దాడ అప్పలరాజు, కొలిపాక అప్పారావు గొల్లపల్లి పైడిరాజు దాసరి సత్యవేణి కర్రి రమణమ్మ యలయంచలి వరాహ వెంకటరావు కరణం సంతోష్ కుమార్, బొబ్బర అర్జునరావు సచివాలయం సిబ్బంది, గృహసారథులు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ కాశ్యపు డిగ్రీ కళాశాల నూతన విద్యార్థిని విద్యార్థుల ఆహ్వాన వార్షికోత్సవం

విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



నగరంలోని రామాటాకీస్ దగ్గర ఉన్న శ్రీకాశ్యప్ డిగ్రీ కళాశాల విద్యార్థులు డాబా గార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఫ్రెషర్స్ డే ని ఉత్సాహంగా జరుపుకున్నారు. నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమంలో భాగంగా సీనియర్ విద్యార్థులు చేసిన వినోద్, సంగీత కార్య క్రమములు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కళాశాల సెక్రటరీ, కరస్పాడెంట్ టి ఆర్ యస్ వర్మ డైరెక్టర్ యస్ నారాయణమూర్తి, ప్రిన్సిపల్ జ్యోతిరెడ్డి వేదిక వద్ద జ్యోతిని వెలగించి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. కరస్పాడెంట్ టిఆర్ఎస్ వర్మ మాట్లాడుతూ కళాశాలలో అత్యుత్తమ అధ్యాపకులు మౌళిక వసతులు ఉన్నందున విద్యార్థుల భవిష్యత్‌ను అతు్యతమంగా తీర్చిదిద్దుతామన్నారు. విద్యార్థులు కళాశాలలో అన్ని సౌఖర్యాలను సద్వినియోగం చేసుకోవాలని , భవిష్యత్తులో ఉన్న త శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ నారాయణమూర్తి మాట్లాడుతూ మా కళాశాల క్రీడలకు మద్దతు ఇస్తుందని విద్యా ర్థుల శారీరక ఎదుగుదలకు ఇండోర్ , అవుట్ డోర్ క్రీడా సౌకర్యాలు కలిగి ఉందని అన్నారు. అనంతరం కళాశాల విదా ర్యర్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటు నాటకాలు, జానపద, నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో అద్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొ ఆనందోత్సాహాల నడుమ ఘనంగా ఫ్రెషర్స్ డే వార్షికోత్సవం జరుపుకున్నారు.

# 4వ ఆర్గానిక్ మేళా

## -ప్రకృతి ఆధారిత పంటల రైతుల మేళాను జయప్రదం చేయండి -గో ఆధారిత ప్రకృతి రైతుల పంటలు ఆదరించండి

## -జలగం కుమార్‌స్వామి జాతీయ నాయకు భారత కిసాన్ సంఘ్

జగదాంబ,డిసెంబర్ 2, ప్రభాతవార్త

అమృతం పండించే ఆహారంగా తీసుకునే వారి కోసం 4వ ఆర్గానిక్ మేళా భారత కిసాన్ సంఘ్ జాతీయ నాయకులు జలగం కుమార్‌స్వామి నిర్వహిస్తున్నా మన్నారు. శనివారం బివికె కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఆంద్రా యూని వర్శిటి మద్దిల పాలెం గ్రౌం డ్‌లో ఆర్గానిక్ మేళా గో ఆధారిత ప్రకృతి రైతు సం ఘం నేతృత్వంలో ఆర్గానిక్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ప్రకృతి ఆధారిత పంటలను విస్తారంగా పం డిం చడం ద్వా రా జల, వా యు, భూమి కాలు ష్యం నివారిం చవ చ్చని వివరిం చారు. 60 సంవ త్సరాల క్రితం రసాయన ఎరు వులు రసా యన క్రిమిసంహారకాలు, రసాయన కలుపుతీత మందులు వినియోగించడం వల్ల ఆరోగ్యంగా జీవించడానికి ఉపకరిస్తుందన్నారు. ఎనిమిదవ తేదీ ఉత్తరాంధ్ర రైతుల సమావేశం నిర్వహిస్తామని, ఒమ్మిదవ తేదీ గ్రాడ్యుయేట్ రైతుల సమావేశం ఉంటుందని, పదో తేదీ మిద్దెతోట రైతుల సమావేశం 11వ తేదీ ఆర్గానిక్ వ్యాపారం చేసే వారితో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అదే విధంగా తొమ్మిదవ మధ్యాహ్నం ఫుడ్‌ప్రాసెసింగ్ శిక్షనా కార్యక్రమం,11వ తేదీ మధ్యాహ్నం డాక్టర్ రవివర్మ ఆరోగ్య సలహాలు, ఊచనలు టాయని పేర్కొన్నారు. సిటి టెర్రస్ గార్డెన్ సభ్యులు అరుణ, సరితలు మిద్దె తోటలు పెంచే అంశాలు గురించి సమీక్ష సమావేశం ను కూడా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోఆధారిత ప్రకృతి రైతుసంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యవర్మ,వ్యవసాయ శాస్త్రవేత్త అశోక్‌కుమార్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ఇఓ వ్యవస్థాపక కార్యదర్శి జెవిరత్నం , మేళా ప్రతినిధులు అశోక్, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గం అభివృద్ధి పనులపై సమీక్షించిన కె కె రాజు

విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులుపై శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో జీవీఎంసీ జోన్ 3, 5 ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం ముఖ్యంగా రహదారి విస్తరణ పనులు, కొండవాలు ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్ స మెట్లు డ్రైన్లు నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులు గురించి చర్చించారు. ఈసమీక్ష సమావేశంలో ఎస్ఈ వేణుగోపాల్ ,సత్యనారాయణ రాజు, జోన్ 3 టోన్ ప్లానింగ్ ఏసిపి రఘునందరావు, ఈఈ మచ్చిరాజు, రత్నాకర్ రడ్డి ఏఈలు రత్నాకర్ , రవణమ్మ, శ్రీనివాసరావు అర్చన ఉమామహేశ్వరరావు, సతీస్ తదితరులు పాల్గొన్నారు.

# హోలీక్రైస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## -ముఖ్యఅతిధి ఎపి క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ డా.జాన్‌వెస్లీ

జగదాంబ,డిసెంబర్ 2, ప్రభాతవార్త

వన్‌టౌన్‌లో గల హోలీక్రైస్ట్‌చర్చ్‌లో బిషప్ ఎజ్జల బాలరాజు ఆధ్వర్యంలో ఘనం గా క్రిస్మిస్ వేడుకలు జరిగాయి. కార్యక్ర మానికి ముఖ్యఅతిధిగా ఎపి క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవ రపు జాన్‌వెస్లీ హాజర య్యా రు. సభాద్యాక్షతవహించిన బిషప్ ఎజ్జల బాల రాజు మా ట్లాడుతూ జగన్మో హన్‌రెడ్డి ఈ రాష్ట్రంలో కులమ తా లకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా ప్రజాసేవ చేస్తున్న విష యాన్ని ఆయన గుర్తుచేసారు. క్రైస్తవు లకు దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోని క్రైస్తవులకు సిఎం జగన్మోహ నరెడ్డి చేస్తున్న మేళ్లను ఆయన గుర్తు చేసారు. ఈ సందర్భంగా ఆయన సంఘ సభ్యు లకు, హాజరైన వారందరికి క్రిస్మస్ శుభా కాంక్షలు తెలి పారు. క్రిస్మస్ ప్రపం చవ్యాప్తంగా జరుపుకొనే పండగలని వర్ణించారు. వైఎస్ జగన్మోహ నరెడ్డి క్రైస్త వుల కోసం రూ.400కోట్లరూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పార న్నారు. ముఖ్య ప్రసంగీ కు లుగా బిషప్ సంతోష్‌కు మార్ మాట్లాడుతూ భారతదే శంలో క్రైస్తవ మిషనరీ డాక్టర్ విలియం కేరీ క్రైస్తవ్యంపట్ల



ఆయన భారతదే శంలో చేసిన సేవలను కొనియా డారు. కార్యక్రమంలో ఉ త్తరాంధ్ర పాస్టర్స్ అసోసి యేషన్ నాయ కులు, కార్యవర్గ సభ్యులు, క్రైస్తవ మతపె ద్దలు, సంఘ సభ్యుల కుటుంబాలు పాల్గొన్నాయి.

# చంద్రబాబునాయుడు వస్తేనే రాష్ట్రానికి మళ్ళీ అభివృద్ధి

## -జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎవరూ కోరుకోవడం లేదు -గరుడా యాప్‌కారణంగా ఓట్లుగల్లం తయ్యాయని స్పష్టం చేసారు -అధికారం కోల్పోతామని వైసిపికి భయం



జగదాంబ, డిసెంబర్ 2, ప్రభాతవార్త

రాబోయేఎన్నికలలో జనసేన టిడిపి కూటమి ఖశ్చి తంగా విజయంసాధిస్తుందనే భయంతో అధికార వైసిపి కొట్టుమి ట్టాడు తోందని, శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ జాతీ య కార్యదర్శి నారాలోకేష్ తో తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ కాకినాడ రూరల్ తిమ్మాపురం యార్లగడ్డ గార్డెన్స్‌లో భేటీ అయ్యారు. అధికార వైసిపి వలంటీర్ల సహాయంతో ఓట్లను తొలగించిం దన్నారు. అధేవిధంగా తన ఓటును కూడా తొలగించారని ప్రస్తావిం చారు. ఈ విషయమై ఇప్పటికే జిల్లాకలెక్టర్‌కు, ఎన్నికల అధికారి ఎ.మల్లి ఖారుసకు ఫిర్యాదు చేసే .ఈఆర్వో రామ్మోహనరావు స్వయంగా తమ ఇంటి వద్దకు వచ్చి ఫారం 7 ద్వారా ఓటు గల్లంతు కాలేదని, కేవలం గరుడా యాప్ కారణంగా ఓట్లు గల్లంతయ్యాయని స్పష్టం చేశారన్నారు. ఒకవేళ అదే గనుక నిజమైతే, ఆ ఓట్లన్నిటిని మళ్ళీ పునరుద్దరించాలని, అసలు గరుడ యాప్ అంటే ఏమిటి? ఎవరు ప్రారంభించారు?దాని ఉద్దేశ్యం ఏమిటి రాష్ట్రంలో ఎన్ని ఓట్లు గల్లంత య్యాయి. తదితర అన్ని వివరాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. 215 రోజులు యువగ ళం పాదయాత్రలో నారాలోకేష్‌తో తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ పాదయాత్ర చేసారు. ఈ సందర్భం గా రామ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో 175కు 175 నియోజకవర్గాలోను జనసేన టిడిపి కూట మి ఖశ్చితంగా విజయం సాధించి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఒకవైపు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యల అంతకంతకు పెరిగిపో తుందని, అయినప్పటికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వైయస్ జగన్ ప్రభుత్వం విఫలమైం దన్నారు. మరోవైపు రా ష్ట్రంవ్యాప్తంగా సుమారు 30 వేల మంది మహిళలు అదృశ్యంఅయినప్పటికి,ఈ ప్రభుత్వానికి పట్టడం లేదని ఆరోపించారు. ప్రజలందరూ వైయస్ జగన్ ప్రభుత్వాన్ని రెండోసారి అధికారంలోకి రావాలని కోరుకోవడం లేదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో పయనింపచేయాలంటే అదికేవలం చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమ వుతుం దని, ప్రతి ఒక్కరు జనసేన టిడిపి కూటమికి రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేసారు.

### కేంద్రం జోక్యం చేసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై క్రిమినల్ కేసు పెట్టాలి

ముఖ్యమంత్రి వైయస్‌జగన్‌పై క్రిమినల్‌కేసు పెట్టాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ డిమాండ్‌చేసారు. 1956 నుంచి 2023 వరకుఆంధ్రప్రదేశ్‌కు ఎందరో ముఖ్యమంత్రులుగా పనిచేసారని, కానీ వైయస్ జగన్మోహన్‌రెడ్డి వంటి అనైతిక ముఖ్యమంత్రి ఎవరూ లేరన్నారు. ఎన్నికలలో గెలుపొందాలనే ఉద్దేశ్యంతో 2022 డిసెంబర్ నుంచి 2023 జనవరి వరకు అక్రమంగా ఓట్ల తొలగింపు కోసం అనైతిక చర్యలకుపాల్పడ్డారని రామ్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేంద్రం జోక్యం చేసుకోవాలి ముఖ్యమంత్రి జగన్‌పై 124 ఎ.సెక్షన్ 409 ప్రకారం కేసులు పెట్టాలన్నారు.

# 10వ తేదీన శ్రీకాకుళంలో పంచాయితీరాజ్ చాంబర్ జోనల్ సమావేశం

పాడేరు,డిసెంబర్2,ప్రభాతవార్త:



ఈనెల 10వ తేదీన శ్రీకాకుళంలో జరిగే జోనల్ సమావేశానికి అల్లూరిజిల్లా పాడేరు,అరకు, రంపచోడవరం నియోజకవర్గాల నుంచి ప్రజా ప్రతినిధులు తాజా.మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపిలు,జెడ్పీటిసిలు విధిగా హాజరుకావాలని పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉప అధ్యక్షులు బొర్రా నాగరాజు కోరారు.అలాగే 11వ తేదీన కాకినాడలో జరగనున్న జోనల్ సమావేశానికి రంప చోడవరం ప్రతినిధులు హాజరుకావాలని బొర్రా నాగరాజు పేర్కొన్నారు.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Ramya Krishna Chintalapudi W/O Suresh Kumar Kankanala R/O Villa No. 7B, Laurus Enclave, E.Bonangi, Paravada, Anakapalli changing my name from Ramya Krishna Chintalapudi to Ramya Krishna Kankanala W/O Suresh Kumar Kankanala henceforth being called as Ramya Krishna Kankanala for all purposes.

(Ro.No.38550)

★ I, Sasubilli Santhi W/O Sasubilli Venkatesh R/O 9-366, Guruvugari Street, Palakonda, Srikakulam, changing my name from Sasubilli Santhi to Sasubilli Shanti W/O Sasubilli Venkatesh henceforth being called as Sasubilli Shanti for all purposes.

(Ro.No. 38558)

★ I, Kethavarapu Sundara Manikyamb W/O Kethavarapu Gurumurthy R/O 47-7-38/1, Dwarakanagar, Vizag changing my name from Kethavarapu Sundara Manikyamb to Kethavarapu Sundari W/O Kethavarapu Gurumurthy henceforth being called as Kethavarapu Sundari for all purposes.

(Ro.No. 38560)

★ I, Pigilam Haritha W/O Pigilam Siddarth R/O 47-7-29/1, Dwarakanagar, Vizag changing my name from Pigilam Haritha to Gundeboyina Haritha W/O Pigilam Siddarth henceforth being called as Gundeboyina Haritha for all purposes.

(Ro.No.38562)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (5) & (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీత చిరునామా: 1. శ్రీ ఆదిరెడ్డి వినోద్, తండ్రి :రామునాయుడు (లేటు), డి.నెం.40-2-150, శాంతినగర్, హర గోపాల స్కూల్ దగ్గర, కైలాసపురం, విశాఖపట్నం - 530024. వేరొక చిరునామా: శ్రీ ఆదిరెడ్డి వినోద్, తండ్రి : రామునాయుడు (లేటు), డి.నెం.1-17/3-5, రామ మందిరం వెనుక, చెరువు దగ్గర, గోకపేట, విజయనగరం - 535003. 2. శ్రీమతి ఆదిరెడ్డి వరలక్ష్మి, భర్త : ఎ. వినోద్, డి.నెం.40-2-150, శాంతినగర్, హర గోపాల స్కూల్ దగ్గర, కైలాసపురం, విశాఖపట్నం - 530024. వేరొక చిరునామా: శ్రీమతి ఆదిరెడ్డి వరలక్ష్మి, భర్త : ఎ. వినోద్., డి.నెం.1-17/3-5, రామ మందిరం వెనుక, చెరువు దగ్గర, గోకపేట, విజయనగరం - 535003. 3. మెస్సర్స్ మానస ఏజెన్సీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ ఆదిరెడ్డి వినోద్, డి.నెం.40-2-150, శాంతినగర్, హర గోపాల స్కూల్ దగ్గర, కైలాసపురం, విశాఖపట్నం - 530024.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.16-09-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.16-09-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.71,99,351/- (అక్షరాల డెబ్బై ఒక్క లక్షల తొంభై తొమ్మిది వేల మూడు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.22.11.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.25-11-2022న (వార్త : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.16-09-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

విజయనగరం జిల్లా, విజయనగరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ (వెస్ట్), విజయనగరం 1వ బిట్, గోకపేట, రెవెన్యూ వార్డు నెం.35, సర్వే నెం.33/25 వద్ద కొత్త మున్సిపల్ అసెస్మెంట్ నెం.1093028772 (పాత మున్సిపల్ అసెస్మెంట్ నెం.66861), ప్లాట్ నెం.164 లోని 117 చ॥గ॥లు లేదా 97.82 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో క్రింది అంతస్తు, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తులతో, బిల్టప్ ఏరియా క్రింది అంతస్తు నందు 800 చ॥అ॥లు, మొదటి అంతస్తు నందు 800 చ॥అ॥లు మరియు రెండవ అంతస్తు నందు 800 చ॥అ॥లతో, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.లు 121103R031 043740, 121103R031 048283 & 121103R031 068171, డోర్ నెం.1-17/3-5 (పాత డోర్ నెం.1-18)తో గల ఆర్‌సిసి రూఫ్డ్ నివాస ఇంటి యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.686/2020, తేది.25.01.2020 ప్రకారం శ్రీ ఆదిరెడ్డి వినోద్, తండ్రి : రామునాయుడు (లేటు) గారి పేరున కలదు. హద్దులు : ఐటమ్ నెం.1 : (విస్తీర్ణం 81 చ॥గ॥లు లేదా 67.72 చ॥మీ॥లు): తూర్పు : ఐటమ్ నెం.2 మరియు గోక రంగయ్య గారి స్థలం, దక్షిణం : దేబారికి అప్పల నరసమ్మ గారి ఇల్లు, పడమర : గోక భీమరావు గారి స్థలం, ఉత్తరం : దారి. కొలతలు : తూర్పు నుండి పడమర : 28.00 అ॥లు లేదా 8.53 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం: 26.00 అ॥లు లేదా 7.92 మీ॥లు., ఐటమ్ నెం.2 : (విస్తీర్ణం 36 చ॥గ॥లు లేదా 30.10 చ॥మీ॥లు): తూర్పు : మున్సిపల్ సిమెంట్ రోడ్డు, దక్షిణం : దేబారికి అప్పల నరసమ్మ గారి ఇల్లు, పడమర : ఐటమ్ నెం.1, ఉత్తరం : గోక రంగయ్య గారి స్థలం. కొలతలు : తూర్పు నుండి పడమర : 18.00 అ॥లు లేదా 5.48 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం : 18.00 అ॥లు లేదా 5.48 మీ॥లు.,

తేది: 02-12-2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అభినందనలు



అరకులోయ, డిసెంబర్ 2, ప్రభాతవార్త

వారణాసిలో గత నెల 22 నుండి 28 వరకు జరిగిన 15 ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.కె భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో కళాశాలకు చెందిన 10మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఇటువంటి ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులకు వివిధ గిరిజన సంప్రదాయాల్లో, సంస్కృతులపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు వై.విజయలక్ష్మి, ఎం అనిత కుమారి మాట్లాడుతూ విద్యార్థులు అక్కడ జరిగిన కాంపిటీషన్లో విద్యార్థులు వకృత్వములో ద్వితీయ స్థానాన్ని, సాంప్రదాయ నృత్యంలో తృతీయ స్థానం సాధించినట్లు తెలియజేశారు. ఇటువంటి సదవకశాన్ని కల్పించిన విశాఖపట్నం ఎన్వైకే యూత్ అధికారి జి.మహేష్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. విద్యార్థుల్లో మరింత జ్ఞాన సముకపార్జనకు ఇటువంటి ఎక్స్చెజ్ ప్రోగ్రామ్స్ ఎంతగానో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో కళాశాలల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ కే పుష్పరాజు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.కొండబాబు, అధ్యాపకులు ఎన్ వై కె నేషనల్ అవార్డుయ్ ఆర్ లీలా ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్య



నర్సీపట్నం, డిసెంబర్ 2,ప్రభాతవార్త

నర్సీపట్నం స్టేట్ బ్యాంకులో పనిచేస్తున్న మహిళా బ్యాంకు ఉద్యోగి నర్సీపట్నం రూరల్ పరిధిలో మామిడి తోటలో ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న నర్సీపట్నం రూరల్ ఎస్సై ధనుంజయ నాయుడు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని ఎస్సై ధనుంజయ్ నాయుడు తెలిపారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పిలుపునిచ్చారు. శనివారం నర్సీపట్నం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో, నియోజకవర్గ స్థాయిలో అధికారులు, నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణస్థాయిలో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ఈనెల 15 నుండి ప్రారంభిస్తుందన్నారు. సచివాలయ పరిదిలో అధికారులు, నాయకులు క్రీడల పట్ల ఆశక్తి ఉన్న వారిని గుర్తించి, వారిని రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలని సూచించారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బాడ్మింటన్ పోటీలు తొలుత సచివాలయ పరిధిలో, తరువాత మండల స్థాయిలో, తరువాత నియోజక వర్గస్థాయిలో, చివరిగా రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో నైపుణ్యం గల క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిహెచ్.భాస్కరా నాయుడు, గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో న్యాయవాదులు రాస్తారోకో...

నర్సీపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త




నర్సీపట్నంలో న్యాయవాదులు శనివారం విధులు బహిష్కరించి రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ భూ హక్కుల చట్టాన్ని నిరసిస్తూ న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ భూహక్కుల చట్టం మీద హైకోర్టులో రీట్ పిటిషన్ కు వెళ్ళాలని బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు. ఈ చట్టం వల్ల ప్రజలకు నష్టం కలుగుతుందని పేర్కొన్నారు.

## మిరియాల రైతులకు మంచి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం

### పది వేల టన్నుల శ్రేష్టమైన నల్లమిరియాలు ఉత్పత్తి -స్పైసెస్ బోర్డును బలోపేతం చేయాలి -గిరిజనుల ఆర్థిక భద్రతకు తోడ్పాటు: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు,డిసెంబర్2, ప్రభాతవార్త

మిరియాలు సాగు చేస్తున్న గిరిజన రైతులకు మంచి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా సేవలందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. సేంద్రీయ పద్దతిలో ఏజెన్సీలో శ్రేష్టమైన నల్ల మిరియాలను గిరిజనులు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. గిరిజన రైతుల ఆదాయం పెంచి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలన్నారు. స్పైసెస్ బోర్డు అధికారులతో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి శనివారం వర్చువల్ విధానంలో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో నల్ల మిరియాల సాగును విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో గిరిజన రైతులు అత్యధికంగా కాఫీ, పసుపు, రాజ్మా, చిరుధాన్యాలు, ఉద్యాన వన పంటలు కాఫీ, మిరియాల పంటలను సాగు చేస్తున్నారని చెప్పారు. స్పైసెస్ బోర్డు బలోపేతం చేసి, తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. వరిని మార్కెట్లో సదుపాయాలు కల్పించాలని తెలిపారు. మిరియాలు పండిస్తున్న రైతులకు బ్రాండింగ్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. గిరిజన ప్రాంతంలో సుమారు రూ.500 కోట్ల విలువైన మిరియాల ఉత్పత్తులు జరుగుతున్నాయని చెప్పారు. కాని తగిన స్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం, మౌలిక సదుపాయాలు లేవని అన్నారు. ఆ దిశగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసారు. గిరిజన ప్రాంతంలో సుగంధ ద్రవ్యాల సాగుకు పెట్టుబడులు పెడితే రైతులకు ఆదాయం పెరిగి, రైతులకు ఆర్థిక భద్రత పెరుగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో మిరియాలకు మంచి ధరలు పలుకుతున్నాయని, గిరిజన రైతులు కిలోకు నాలుగైదు వందల రూపాయలు మాత్రమే పొందుతున్నారని అన్నారు. కాఫీ, మిరియాల క్రయ, విక్రయాలు, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి గ్రామ వ్యవసాయ, ఉద్యాన వన సహాయకులకు అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని అధికారులను సూచించారు. ఐదు కేజీ ప్యాకెట్ల పార్లమెంట్ వస్తుందన్నారు. మిరియాల వలన రైతులకు మంచి ఆదాయం పొందుతున్నారని చెప్పారు. కాఫీ 35 వేల నుండి 40 వేల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేస్తున్నారని పేర్కొన్నారు. అంతర పంటగా సాగు చేస్తున్న మిరియాలు సరాసరి 10 వేల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుందన్నారు. స్పైసెస్ బోర్డు సహాయ సంచాలకులు కులదీప్ రాయ్, విజిప్పు మాట్లాడుతూ ఎస్‌టిడిఎఫ్ ప్రాజెక్టులో భాగంగా కాఫీ, మిరియాల రైతులకు ఉపయోగ పడే విధంగా అవగాహన కల్పిస్తున్నామని, మిరియాల నూర్పిడి యంత్రాలు పంపిణీ చేసామన్నారు. గిరిజన రైతులకు 20వేల మిరియాల మొక్కలు, టార్పాలిన్లు అందజేసామన్నారు. పాడేరు డివిజన్లో స్పైసెస్ బోర్డును బలోపేతం చేస్తామన్నారు. మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్‌రావు, స్పైసెస్ బోర్డు సీనియర్ క్షేత్ర స్థాయి అధికారి బొడ్డు కళ్యాణి, కాఫీ బోర్డు ఉప సంచాలకులు రమేష్, స్పైసెస్ బోర్డు సహాయ సంచాలకులు విజిష్, ఆశాల, వ్యవసాయ సంస్థ నేషనల్ ప్రాజెక్టు మేనేజర్ వినయ్ సింగ్, డిపిఎం భాస్కరరావు, ఎగుమతి, దిగుమతి వాణిజ్య వేత్తలు, ఎస్టీడిఎఫ్ రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం జగన్‌తోనే సాధ్యం



గాజువాక, డిసెంబర్2,ప్రభాతవార్త

జీవీఎంసీ 75వ వార్డు దుర్గవానిపాలెం సచివాలయం పరిధిలో ఆంధ్ర రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తోనే సాధ్యం అని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా మళ్ళీ జగనే ముఖ్యమంత్రి అవుతారని అని అన్నారు. 75వ వార్డు పరిధిలో రోడ్లు డ్రైనేజీలు కమ్యూనిటీ హాలు, పార్కులు కొరకు రూ.13 కోట్ల 75 లక్షల ఖర్చు పెడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ధర్మాల శ్రీనివాస్, మారేడిపూడి వరలక్ష్మి, గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి), గంట్యాడ గురుమూర్తి, గొందేశి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వర్ల పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయప్రసాద్



ములగాడ, డిసెంబర్ 2,ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డులో కొలువై ఉన్న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పశ్చిమ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మళ్ల విజయప్రసాద్ శనివారం సాయంత్రం జరిగిన గౌరీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలు దిగ్విజయంగా చేయడమువల్లనే ఈ సంవత్సరం కూడా ఈ మహోత్సవాలు జరపడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్తి రావు 60 వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ 59 వ వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్ జెసిస్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ పిల్లి కృష్ణబాబు 58 వ వార్డు కార్పొరేటర్ గలిగింటలా కృష్ణ దొడ్డి కిరణ్ మల్ల ధన లత పలువురు వైకాపా నాయకులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాడేరు నుంచి భద్రాచలానికి ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభం

### పాల్గొన్న కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి -బస్ సర్వీసును సద్వినియోగం చేసుకోండి



పాడేరు,డిసెంబర్2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు నుంచి తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ సర్వీసును అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శనివారం ప్రారంభించారు. ముందుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే జెండా ఊపి సర్వీసును పారంభించారు. కలెక్టర్, ఎమ్మెల్యే తొలి టికెట్ తీసుకొని బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజనులకు జరుగుతున్న మేలు అందుబాటులో తీసుకొస్తున్న సౌకర్యాల్లో భాగంగా మనకు అల్లూరి జిల్లా ఏర్పాటు తర్వాత అవసరమైన ప్రతి ప్రాంతా నికి ఆర్టీసీ సర్వీస్‌లను తీసుకెళ్లే విధంగా అడుగులు వేస్తున్నామని దానిలో భాగంగా నాలుగైదు ప్రాంతా లకు ఇదివరకు కొత్త సర్వీసులు వేసుకోవడం జరి గిందని ఎమ్మెల్యే తెలిపారు. తాజాగా భద్రాచలానికి పాడేరు నుంచి ఈ సర్వీస్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఉదయం 11:30 గంటలకు పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఈ బస్సు బయలుదేరి 12:40 నిమిషాలకు అరకు



చేరుకుంటుందని అక్కడి నుంచి మధ్యాహ్నం ఒంటిగంటకు బయలుదేరి పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ మధ్యాహ్నం రెండు గంటలకు చేరుకుంటుందన్నారు. ఇక్కడి నుంచి బయలుదేరి చింతపల్లి, సీలేరు, డొంకరాయి, చింతూరు, కూనవరం, నెల్లిపాక మీదుగా రాత్రి 11గం.కు భద్రాచలం చేరుకుంటుందంటారు. మరుసటి రోజు ఉదయం ఏడు గంటలకు భద్రాచలంలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 3:45 నిమిషాలకు పాడేరు చేరుకుంటుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వివరించారు. ఈ ప్రాంత ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఈ సర్వీస్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అంతేకాకుండా పాడేరు నుంచి చింతపల్లి సీలేరు, డొంకరాయి, చింతూరు, కూనవరం, నెల్లిపాక వంటి ప్రాంతాలకు వెళ్లే వారికి కూడా ఈ బస్సు సర్వీస్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. భవిష్యత్తులో ఎక్కడెక్కడ బస్ సర్వీస్‌లో అవసరం ఉందో అన్నిచోట్లకు ఆర్టీసీ బస్సులు తిప్పే ప్రతిపాదన కూడా అధికారులు సిద్ధం చేస్తున్నారనిఆమె తెలిపారు. పాడేరు డిపో మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రయాణికులు, ఉద్యోగులు, యాత్రికులు భద్రాచలం బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ ప్రాంత ప్రజల కోరిక నెరవేర్చామన్నారు. అరకు నుంచి భద్రాచలంకు పెద్దలకు రూ.480, చిన్న పిల్లలకు రూ.240, పాడేరు నుంచి భద్రాచలంకు పెద్దలకు రూ.420, చిన్న పిల్లలకు రూ.210 టిక్కెట్ చార్జీలను నిర్ణయించినట్టు డిఎం వివరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, జిల్లా కార్యదర్శి సీదరి మంగ్లన్న దొర, ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్. దశమూర్తి, పశువులసత్యనారాయణ, సర్పంచులు ఫోరం అధ్యక్షులు బసవన్న దొర, సర్పంచులు వి.రాంబాబు, జి.చిట్టిబాబు, జి.నీలకంఠం, ఎంపీటీసీ కే నరసింహమూర్తి, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తల జాబితాలో అనుమానాలుంటే ఫిర్యాదు చేయవచ్చు

### డిఎంహెచ్ఓ డా.జమాల్ బాష

పాడేరు,డిసెంబర్2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామ రాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఆశా కార్యకర్తల భర్తీకి తాత్కాలిక జాబితా విడుదల చేసి వెబ్ సైట్ నందు పొందుపరిచామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ బాష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబితాపై అనుమానాలు, అపోహలు ఉన్న వారు సంబందిత పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్‌కి స్వయంగా ఫిర్యాదును డిసెంబర్ 05వ తేదీలోగా అందజేయవచ్చని అయన సూచించారు. గడువు ముగింపు తర్వాత వచ్చిన ఫిర్యాదులు స్వీకరించబడవని అయన స్పష్టం చేశారు. ఎట్టి పరిస్తితులలోనూ ఫిర్యాదులను డిఎం, హెచ్‌ఓ కార్యాలయములో గాని, ఐటిడిఏ కార్యాలయంలో గానీ, జిల్లా కలక్టర్ కార్యాలయంలోగానీ తీసుకొనబడవని అయన స్పష్టం చేశారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదిక అందజేయండి

### -సెక్టోరల్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

పాడేరు,డిసెంబర్2, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదికలు అందజేయాలని సెక్టోరల్ అధికారులను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లాలోని సెక్టోరల్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో గల 352 సచివాలయాలలో 66 సచివాలయాలు రాష్ట్ర సరిహద్దులలో ఉన్నాయని, అటువంటి వాటిపై దృష్టి సారించి పక్కాగా పరిశీలించాలన్నారు. అదేవిధంగా గత ఎన్నికలలో జరిగిన అవాంచనీయ సంఘటనలు, సమస్యలు గూర్చి ఆరా తీసి నివేదికలు అందజేయాలని అయన ఆదేశించారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లా అయినందున ఆ దిశలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో గత ఏడాది నుండి జరిగిన దుస్సంఘటనలు కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. న్యాయపరమైన, కుల పరమైన, గొడవలు పరమైన సమస్యలున్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి 45 రోజులలోగా నిర్ణీత ప్రోఫార్మాలో నివేదికలు అందజేయాలని, వాటిని ఎస్పితో చర్చించి తుది నివేదికను ఎన్నికల కమిషన్‌కు సమర్పించటం జరుగుతుందనికలెక్టర్ తెలిపారు. తప్పుడు నివేదికలు అందిస్తే సంబంధిత సెక్టోరల్ అధికారి భాధ్యత వహించవలసి వస్తుందని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా మాట్లాడుతూసెక్టోరల్ అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలనకు మారుమూల గ్రామాలకు వెళ్ళినప్పుడు ముందుగా పోలీసు వారికి తెలియజయాలని, పోలీసు వారు రక్షణ కల్పిస్తారని తెలిపారు. అదేవిధంగా క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి ఏజంట్లు, యువత, రాజకీయ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించటం ద్వారా ఆయా ప్రాంతాలలో సమస్యల నిజానిజాలు తెలుస్తాయని అయన సూచించారు. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులైన జేసి జే.శివ శ్రీనివాసు, పిఓ వి.అభిషేక్, సబ్ కలెక్టర్ శుభం బన్సాల్, డిఆర్ఓ పి.అంబేద్కర్, సెక్టోరల్ అధికారులు, ఎస్పీలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అలరించిన క్విజ్ పోటీలు

ములగాడ, డిసెంబర్ 2,ప్రభాతవార్త

మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో బి.ఎ.ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు నిర్వహించిన క్విజ్ పోటీలు ఆసక్తికరంగా సాగాయి. క్విజ్ మాస్టర్‌గా రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి వ్యవహరించారు. స్కోర్ బోర్డును అనసూయా దేవి నిర్వహించారు. క్విజ్ పోటీలో మూడు టీములు పాల్గొన్నాయి. ప్రథమ బహుమతిని చంద్రకళ టీం పొందగా, ద్వితీయ బహుమతిని నవ్య టీం గెలుచు కుంది. తృతీయ స్థానంలో వనజ టీం నిలిచింది. విజేతలకు భాగ్యలక్ష్మి బహుమతులను అందించి, అభినందించారు. క్విజ్ పోటీల వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని, మేధస్సు వికసిస్తుందని భాగ్యలక్ష్మి అన్నారు.

## తొలిరోజు 158 మంది కొత్త ఓటర్లు నమోదు



మాడుగుల, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మాడుగుల మండలంలో శనివారం జరిగిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా తొలి రోజు శనివారం 158 మంది కొత్త ఓటర్లు నమోదు కాగా, 42 మంది తొలగింపుకు, 61 మంది మార్పులు చేర్పులకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పీవి రత్నం పలు కేంద్రాలను సందర్శించి ఓటర్ల నమోదును పరిశీలించారు. బిఎల్ఓ లకు పలు సూచనలు చేశారు. తహశీల్దార్‌తో పాటు ఉప తహసిల్దార్ సత్యనారాయణ, సీనియర్ సహాయకులు పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాజువాకలో అర్ధరాత్రి హత్య

### -ముగ్గురు మధ్య ఘర్షణ .. ఒకరు మృతి



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని గాజువాకలో శుక్రవారం అర్ధరాత్రి దారుణం చోటు చేసుకొంది. ముగ్గురు మధ్య జరిగిన వివాదం కాస్తా హత్యకు దారితీసింది. పోలీసుల సమాచారం మేరకు ఆటోనగర్‌లో కిరణ్, శ్రీరాములు, మోహన్‌తో పాటుగా మరికొంత మంది స్క్రాప్ లోడింగ్ అన్ లోడింగ్ పనులు చేసుకొంటున్నారు. వీరికి షెల్టర్ లేకపోవడంతో అక్కడే శివాలయం, స్మశానం, ఫుట్పాత్‌లపై నిద్రిస్తూ ఉంటారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి 10.30గం.ల సమయంలో ఫుట్పాత్‌పై నిద్రకు ఉపక్రమిస్తున్న తరుణంలో కిరణ్ కుమార్‌కు శ్రీరాములు మధ్య ఘర్షణ జరిగింది. దీంతో కిరణ్ కుమార్‌పై శ్రీరాములు దాడి చేసాడు. శ్రీరాములు తర్వాత విషయాన్ని మోహన్రకు తెలియజేయంతో రక్తస్రావంతో కూర్చున్న కిరణ్‌పై రాడ్‌తోను రాయితోను దాడి చేసాడు. స్థానికులు గుర్తించి 108 ద్వారా కిరణ్‌ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే కిరణ్ మృతి చెందాడు. సమాచారం అందుకొన్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారింక్చారు. కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.

## విశాఖను ప్రమాదరహిత నగరంగా మారుద్దాం

### -రోడ్డు ప్రమాదాల పట్ల వాహనచోదకులు అప్రమత్తంగా ఉండాలి : ట్రాఫిక్ ఏడిసిపీ శ్రీనివాసరావు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖను ప్రమాదరహిత నగరంగా తీర్చిదిద్దుదామని ట్రాఫిక్ ఏడిసిపీ జి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. నగరంలోని శనివారం ఓ హెటల్ లో రహదారి ప్రమాదాలు నివారణపై ఈస్ట్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహనా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం జనాభా పెరుగుతూ ఉందని, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చేముందు తగిన జాగ్రత్తలు కూడా తీసుకోమని చెప్పాలన్నారు. షీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. గత ఏడాది సంభవించిన మరణాల్లో మూడో వంతు తాగి వాహనాలు నడపడం ద్వారానే చోటు చేసుకున్నాయని ఆవేదన చెందారు. హెటల్ నిర్వాహకులు కూడా సామాజిక బాధ్యత తో మెలగాలన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల నిముషంలో జీవితాలు తారు మారు అవుతాయన్నారు. సుందరమైన నగరంలో మరణాలు రేటు తగ్గించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ జాన్ మనోహర్, సీఐలు సూర అమ్మినాయుడు, ప్రసాద్, సూరి నాయుడు, ఎస్ఐలు, వివిధ హెటల్లు, బార్ల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి అంబలం పూజా కార్యక్రమం

### పాల్గొన్న శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు విశాఖపట్నం వేపగుంట జంక్షన్‌లో గల శ్రీ ముత్యమాంబ అమ్మవారి ఆలయంలో 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి అంబలం పూజా కార్యక్రమంలో పాల్గొని అయప్ప స్వామి వారి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వివాదాస్పదంగా మారిన టూటౌన్ పోలీసుల తీరు

### -పోలీస్ వాహనంలో పసిపిల్ల




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని రెండో పట్టణ పోలీసుల తీరు వివాదాస్పదంగా మారింది. పసిపిల్లను పోలీస్ వాహనంలో ఎక్కించడంతో ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. బాధితుల సమాచారం మేరకు ఈ ఏడాది ఏప్రిల్ 10న కాంచీపురం ముగ్గా బ్రాంచ్లో పనిచేస్తున్న మురళీకృష్ణ మృతి చెందాడు. ఈ మేరకు అతని భార్యకు అదే రోజు అర్ధరాత్రి ఫోను వచ్చిందన్నారు. అయితే పోస్ట్‌మార్టం చేయించడం, చనిపోయినప్పుడు మృతుడు నోటి నుంచి సొంగలు రావడం పలు అనుమానాలకు తావిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గత 8 మాసాలుగా ఆ కుటుంబానికి న్యాయం చేస్తామని యాజమాన్యం ఆశ పెడుతూ ఇంతవరకు నష్ట పరిహారం చెల్లించలేదని బాధితులు తెలిపారు. దీంతో తాము యాజమాన్యంతో మాట్లాడటానికి వెళ్లేటప్పుడు యాజమాన్యం నిరాకరించడం జరిగిందని, ఈ విషయంపై విశాఖ పోలీస్ కమిషనర్‌కి ఫిర్యాదు చేయగా కమిషనర్ స్పందించి వెంటనే కేసు నమోదు చేయాలని టూ టౌన్ పోలీసులను ఆదేశించారని తెలిపారు. అయినా సరే టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేయకుండా యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. దీంతో చనిపోయిన కార్మికుని కుటుంబానికి న్యాయం చేయని ముగ్ధ కంచీపురం షోరూంపై కేసు నమోదు చేయాలని సిఐటియు నాయకులు ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో మురళీకృష్ణ కుటుంబ సభ్యులు శనివారం షాపింగ్ మాల్ ముందు బిక్షాటన చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని భిక్షాటన చేయకూడదని నిరసనకారులకు హితబోధ చేశారు. కార్మికుని కుటుంబానికి న్యాయం చేసేంతవరకు కదిలేది లేదని వారంతా పోలీసులకు చెప్పారు. దీంతో పోలీసులకు నిరసనకారులకు మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం పోలీసులు బలవంతంగా సుబ్బారావుతో పాటు మురళీకృష్ణ భార్య, అత్త, సిఐటియు నాయకులు కార్యకర్తలు వ్యాన్ ఎక్కించి స్టేషన్‌కు తరలించారు. అయితే పసిపిల్లలను కూడా పోలీసులు వదలకుండా వ్యాన్‌లో ఎక్కించడంపై సర్వత్ర నిరసన వ్యక్తం అవుతున్నాయి. దీంతో టూటౌన్ పోలీసుల తీరు వివాదాస్పదంగా మారింది.

## డయల్ యువర్ పోలీస్ కమిషనర్‌కు 22 ఫిర్యాదులు

### -వృద్దుల ఫిర్యాదుల కోసం అదనంగా 30ని. కేటాయించిన సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవిశంకర్ శనివారం డయల్ యువర్ సీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల 1,15వ తేదీల్లో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ 0891-2523408 నంబరులో అందుబాటులో ఉండి 22 మంది కాలర్స్‌తో ఫోన్ మాట్లాడి, తమ సమస్యలను తెలుసుకొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలకు చట్టపరమైన చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఏడిసిపి ఏమార్కే రాజు, జి-సెక్షన్ సూపరింటెండెంట్ ఇతర అదికారులు పాల్గొన్నారు.

### వృద్దుల నుండి వెల్లువెత్తిన ఫిర్యాదులు ..

డయాల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యాలక్రమంలో వృద్దుల ఫిర్యాదుల కోసం సీపీ అదనంగా 30ని. కేటాయించారు. దీంతో పలువురు వృద్దులు తమ సమస్యలను సీపీకి వెల్లడించుకొన్నారు.

### వృద్దులు ఇచ్చిన ఫిర్యాదులు ఇవే ..

మల్కాపురంకి చెందిన 64 ఏళ్ళ వృద్ధురాలి అప్పులు తీరుస్తానని నమ్మించి ఓ వ్యక్తి ఇల్లు సొంతం చేసుకొన్నాడు. తర్వాత అప్పు తీర్చకుండా తనని మోసం చేసారని, తను కాన్సర్ వ్యాధితో బాధపడుతున్నానని, తనకు న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేసారు. గోపాలపట్నంకి చెందిన 67 ఏళ్ళ రిటైర్డ్ ఉద్యోగి, రిటైర్మెంట్‌లో వచ్చిన డబ్బును చిట్టీలు కట్టాడు. కానీ చిట్టీ డబ్బులు ఇవ్వకుండా బాధపెడుతున్నారని ఫిర్యాదు చేసారు. పీఎం పాలెంకి చెందిన 83 ఏళ్ళ వృద్ధుడు కుటుంబంలో అతనితో పాటుగా నలుగురు వయోవృద్ధులు కలబు పక్క వాళ్ళు వృద్ధులకు ఇబ్బంది కలిగేలా శబ్దాలు చేస్తూ ఇబ్బడి పెడుతున్నారని ఫిర్యాదు చేసారు. దువ్వాడకి చెందిన 57 ఏళ్ళ వ్యక్తి తన కుమార్తెను అల్లుడు గత కొన్ని సంవత్సరాల నుండి ఇబ్బంది పెడుతున్నారని తనకు న్యాయం చేసాడు. ఆరిలోవకి చెందిన 70 ఏళ్ళ వృద్ధుడు తన కుమారుడు చనిపోయిన తర్వాత వచ్చిన డబ్బు తీసుకొని 10 రోజులతర్వాత వస్తాను అని చెప్పి కోడలు అమ్మ ఇంటికి వెళ్లి ఇంకా రాలేదుని, తమకు ఆధారం లేకుండా వదిలేసి వెళ్లిపోయిందని న్యాయం చెయ్యమని ఫిర్యాదు చేసాడు. దువ్వాడకు చెందిన 71 ఏళ్ళ వృద్ధుడు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదుపై ఇప్పటివరకూ కేసు కట్టలేదని, గతంలో ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించి రికవరీ ప్రాపర్టీ తనకి ఇంకా ఇవ్వలేదని ఫిర్యాదు చేసాడు. భీమిలికి చెందిన 85 ఏళ్ళ వృద్ధుడు తాను ఉంటున్న ఏరియాలో జీవీఎంసీకి సంబంధించిన ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ రవిశంకర్ అన్ని కాల్స్‌నూ పూర్తిగా పరిశీలించి వాటిని నిర్ణీత కాలంలో పరిష్కరించే దిశగా తగు ఆదేశాలను జారీ చేశారు.

## పాడేరు మండలం ఏపిటిఎఫ్ (257) నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా కిల్లు పోతురాజు, ప్రధాన కార్యదర్శిగా వారం భైరవమూర్తి నాయుడు

పాడేరు,డిసెంబర్2, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అల్లూరి జిల్లా పాడేరు మండలం ఎపిటిఎఫ్ (257) నూతన కార్యవర్గం ఎఎన్నికలు శనివారం జరిగాయి. ఈ ఎన్నికలు అల్లూరి జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఎన్నికల అధికారిగా అంబిడి శ్యాం సుందరం (జిల్లా ఉపాధ్యక్షులు), ఎన్నికల పరిశీలకుడిగా బట్టి చిన్నారావు వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పాడేరు మండల శాఖ అధ్యక్షులుగా కిల్లు పోతురాజు, ప్రధాన కార్యదర్శిగా వారం భైరవమూర్తి నాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు డి బాబురావు, అధ్యక్షులు కె పోతురాజు ప్రధాన కార్యదర్శివి భైరవమూర్తి నాయుడు, మహిళా అధ్యక్షురాలుఎస్ శాంత కుమారి, మహిళా ప్రధాన కార్యదర్శిబి సుశీల, ఉపాధ్యక్షులువి కొండబాబు, సిహెచ్ గోవిందరావు, కే దేవన్ దొర, వి సూర్యమణి, సిహెచ్ అప్పారావు నాయుడు, కార్యదర్శులుపి బాబురావు, ఎస్ రామ్మూర్తి, కే బొంజు బాబు, ఎస్ వెంకటగిరి,బి పద్మ,ఉషారాణి, జిల్లా కౌన్సిలర్స్ ఎం కొండలరావు, బి సోంబాబు, వి రామారావు,డి దేముళ్ళు, పి దేముళ్ళు,పి సింహాచలం ఆడిట్ కమిటీ సభ్యులు జే మనోజ్ కుమార్, ఏం కొండబాబు, కార్యవర్గ సభ్యులుగా కామరాజు, జి ఈశ్వరరావు, ఎల్ ఆదినారాయణ పాత్రుడు, డి చిన్న బాలయ్య, ఆర్ సన్యాసినాయుడు, కే చిట్టిబాబు,ఆర్ కొండమ్మ లను ఎన్నుకున్నారు.

## కమ్యూనిటి హెల్త్ వర్కర్స్‌తో చర్చిస్తున్న జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి జామాల్ భాషా




పాడేరు,డిసెంబర్2,ప్రభాతవార్త

కమ్యూనిటి హెల్త్ వర్కర్స్ సమస్యలు పరిష్కరం చెయ్యాలని కోరుతూ చేపడుతున్న దీక్ష శనివారంతో 9వ రోజుకు చేరుకుంది. ఈ దీక్ష శిబిరాన్ని పాడేరు జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి జామాల్ భాషా శనివారం సందర్శించారు. సమస్యలను పై స్థాయి అధికారులకు తెలియ చేస్తామని సమస్య పరిష్కారం కోసం కృషి చెస్తామని అయన హామీ ఇచ్చారు. గతంలో ఇచ్చిన హామీ ఆశాలుగా గుర్తిస్తామని హామీ అమలు చేస్తే రిలేదీక్ష విరమిస్తామని కమ్యూనిటి హెల్త్ వర్కర్స్ స్పష్టం చేశారు. లేదంటే 8వ తేదీ నుంచి ఆందోళన ఉధృతం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. ధర్మన్ పడాల్, పార్వతమ్మ, చిన్ని, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేయాలి : తహశీల్దార్ అంబేద్కర్

నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



ఓటర్ల నమోదు పక్కాగా జరగాలని ముఖ్యంగా కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతపై కేంద్రీకరించాలని మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్‌తో పాటు తహశీల్దార్ అంబేద్కర్ సంబంధిత మండల స్థాయి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన నక్కపల్లి పట్టణంలోని ఉన్న ఉన్నత పాఠశాలలో ఉన్న పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఏమైనా ఫిర్యాదులు వచ్చినట్లయితే వాటిని వెంటనే పరిశీలించాలన్నారు. 9వ తేదీ లోగా అర్హత వున్నవారినందరినీ ఓటర్ల జాబితాలో నమోదు చేయాలన్నారు. పర్యటనలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎండిఓ శ్రీనివాసరావు, పిఓపిఆర్డి సత్యనారాయణ, సచివాల కార్యదర్శి పివిపి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అరకు-భద్రాచలం బస్సు ప్రారంభం

అరకులోయ, డిసెంబర్ 2, ప్రభాతవార్త:

పాడేరు ఆర్టీసీ డిపో నుంచి నూతనంగా అరకు-భద్రాచలం ఎక్స్‌ప్రెస్ సర్వీసును శనివారం ప్రారంభించారు. ఈ సేవలను ప్రజలు, సీతారామ భక్తులు సద్వినియోగం చేసుకోవాలని అరకులోయ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కోరారు. అరకులోయలో పాడేరు ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీనివాస్, వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, ప్రజాప్రతినిధులతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన సర్వీసును జెండా ఊపి ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల చిరకాల కోరికను తీర్చేందుకు గాను అలాగే శ్రీ సీతారాముల దర్శనార్థం భద్రాచలం చేరుకునేం దుకు గాను, రవాణా ప్రయాణాన్ని మెరుగుపరచడంలో భాగంగా అరకు నుంచి ప్రత్యేకంగా శ్రీ సీతారాముల సన్నిది ప్రాంతమైన భద్రాచలంకు నూతన బస్సు సౌకర్యంను కల్పించినట్లు తెలిపారు. 50 మంది ప్రయాణికులతో అరకు నుండి భద్రాచలంకు బయలు దేరే ఈ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సర్వీసు పాడేరు, చింతపల్లి, సీలేరు, చింతూరు మీదుగా వెలుతుందన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉద్దేశమని, దీనిలో బాగంగానే పుణ్యక్షేత్రాలకు, సందర్శిత ప్రాంతాలకు, మారుమూల గ్రామాలకు బస్సు సర్వీసులను నూతనంగా ఏపిఎస్ఆర్‌టిసి ప్రారంభిస్తున్నట్లు తెలియజేసారు. అరకు-భద్రాచలం సర్వీసుతో పాటు అరకు నుండి మారుమూల గ్రామాలకు త్వరలో 20 నుండి 60 బస్సులు ఏర్పాటు చేసే దిశగా పాడేరు డిపో ఆలోచన ఉన్నట్లు తెలియజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న పాడేరు ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అరకు నుండి భద్రాచలంకు పెద్దవాళ్ళకి 480 రూపాయిలు, చిన్న వాళ్ళకి 240 రూపాయిల ధరను నిర్ణయించామని, ఈ సేవలను ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు. దైవభక్తితో కూడిన ఆ శ్రీరాముని దర్శనానికి ఈ సర్వీస్ ప్రారంభించబడిందని, ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. అరకు-భద్రాచలం సర్వీసును ప్రయాణికులు ప్రోత్సహిస్తే మరో ఆరు నెలలు లేదా ఏడాదిలో మరో రెండు బస్సు సర్వీసులను ఏర్పాటు చేసుకోవచ్చునని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ బస్సులో సీట్లును పరిశీలించి, టిక్కెట్లు కొనుగోలు చేసి స్థానిక రెవెన్యూ కార్యాలయం వరకు ప్రయాణించారు. కాగా అరకు-భద్రాచలం నూతన బస్సు సర్వీసు అందుబాటులోకి రావడంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేసారు. వైసిపి నాయకులు దిలీప్, కిరణ్ కుమార్, ముఖీ చిన సాంబయ్య, శెట్టి వెంకటరావు, అప్పలస్వామి, కదలి శివ, నగేష్, అరకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్‌బి వెంకటేశ్వరావు, స్థానిక ఆర్‌టిసి సిబ్బంది కాపుగంటి గుప్త, తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర ప్రపంచంలో ఆర్ఎస్ బ్రదర్స్‌కు సాటి లేదు

విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

వస్త్ర ప్రపంచంలో ఆర్ఎస్ బ్రదర్స్ కు మరోటి చాటిలేదని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శనిఆరం ఆమె జగదాంబ జంక్షన్ వద్ద నూతనంగా ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నేటి తరానికి నేటి యువతకు అనుకూలంగా ఫ్యాషన్ టెక్నాలజీని ఉపయోగించి ఆర్ఎస్ బ్రదర్స్ విశాఖ నగరంలో నెంబర్ వన్ షాపింగ్ మాల్ గా పేరు తెచ్చుకోవడం తోపాటు తమ వ్యాపారాన్ని అంచలంచలగా వృద్ధి చేస్తూ ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నందుకు ఆర్ఎస్ బ్రదర్స్ యాజమాన్యాన్ని నగర మేయర్ అభినందించారు. పేద వర్గానికి అనుకూలమైన ధరలతో తమ వ్యాపారాన్ని అందరినీ మెచ్చే విధంగా ఆకట్టుకుంటున్న ఆర్ఎస్ బ్రదర్స్ విశాఖ నగరంలోని మరింత వృద్ధి చెందాలని కోరుకున్నట్లు మేయర్ తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ్, కార్పొరేటర్ కోడూరు అప్పల రత్నం ఆర్ఎస్ బ్రదర్స్ సంస్థ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న తుఫాను

7వ పేజీ తరువాయి..



సంబంధిత ఎస్ఐని ఆదేశించారు. ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇను తుఫాను సమయంలో ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేర్స్ వస్తే అందుకు అనుగుణంగా ఇన్వెంటర్ లెవెల్ ట్రాన్స్‌ఫార్మర్ సిద్ధం చేయాలన్నారు. వర్షం తరువాత విద్యుత్ వెనువెంటనే పునరుద్దరించాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి ఎస్ఇ పవర్ చార్జర్స్, పవర్ కట్టర్స్, పవర్ సాస్ తదితర పరికరాలతో సిద్ధంగా ఉండాలని కలెక్టరు ఆదేశించారు. అందరు టెలికాం ఆపరేటర్లు మొబైల్ సిగ్నల్స్‌కు అంతరాయం లేకుండా జనరేటర్స్ వంటి సదుపాయాలు ముందుగా ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. పౌరసరఫరాల శాఖాధికారులను రేషన్ సిద్ధంగా ఉంచాలని, రక్షిత కేంద్రాల్లో రేషన్ పంపిణీపై సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ జెడిని రైతులకు తుఫాను సమాచారం ఎప్పటికప్పుడు అందించాలని ఆదేశించారు. పొలాల్లో ఉన్న పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించేటట్లు రైతులకు సమాచారం అందించాలని అన్నారు. సైక్లోన్ రిలీఫ్ సెంటర్స్ అన్ని కండీషన్లో ఉంచాలని, శానిటేషన్ చేయించాలని రెవెన్యూ అధికార్లకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని మెడికల్ క్యాంప్ స్ పెట్టి మందులు అందుబాటులో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కేజీహెచ్, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ అన్ని కేంద్రాలు సన్నద్ధతతో ఉండానలి, ఆశా లైట్స్ అన్ని సిద్ధంగా ఉంచాలన్నారు. తహశీల్దార్లు అందరూ తుఫాను సమయంలో ప్రజలను అవసరం మేరకు సైక్లోన్ షెల్టర్లకు తరలించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించుటకు తగు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ పరిధిలో 25, గ్రామీణ ప్రాంతంలో 20 తుఫాను రక్షిత కేంద్రాలు గుర్తించినట్లు తెలిపారు. వీటిలో సుమారు యాభై వేల మందికి వసతి కల్పించవచ్చని అన్నారు. ఈ కేంద్రాల్లో భోజన ఏర్పాట్లు, లైటింగ్ సదుపాయం, మెడికల్ కిట్స్, దుప్పట్లు, మంచినీరు వంటి సదుపాయాలతో సిద్ధంగా ఉండానలి జీవీఎంసీ జోనల్ కమిషనర్లను ఆదేశించారు. ఎన్‌డిఆర్ఎఫ్ ఎస్టీ ఆర్ఎఫ్ దళాలు సిద్ధంగా ఉన్నాయని, అవసరం మేరకు వారి సేవలు తీసుకుంటామని అన్నారు. జెడ్పీ సీఈఓ ఎంపీడీవోలు, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ సహకారంతో గ్రామాల్లో తుఫాను సహాయక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామ వార్డు, సచివాలయ సిబ్బంది తుఫాను పట్ల అప్రమత్తం కలిగివిధుల్లో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. పోలీసు శాఖ అధికారులు తుపాను ఎదుర్కొనుటకు సిద్దంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ వెబెక్స్ సమావేశంలో రెవెన్యూ, జీవీఎంసీ, వ్యవసాయ శాఖ, ఆర్‌డబ్ల్యుస్, పంచాయితీరాజ్, జెడ్పీసీఈవో, రోడ్లు, భవనాలు, వైద్య శాఖ, ఏపిఇపిడిసిఎల్, సమాచార శాఖ తదితర శాఖల ఉన్నతాధికారులు మండల తహశీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

## కలెక్టర్, జీవీఎంసీలో తుఫాను కంట్రోల్ రూంలు ఏర్పాటు

- కలెక్టర్ తుఫాన్ కంట్రోలు రూం నెంబర్లు 0891-2590102, 0891-2590100
- జీవీఎంసీ తుఫాన్ కంట్రోల్ రూం నెంబర్లు ... టోల్ ఫ్రీ నెంబర్లు 180042500009
- కంట్రోల్ రూం నెం.0891-2869106 మిచాంగ్ తుఫాన్ కారణంగా కలెక్టరేట్,జీవీఎంసీ విభాగంలో తుఫాను, కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కలెక్టరేట్ కంట్రోల్ రూం. 0891-2590102, 0891-2590100, జీవీఎంసీ విభాగంలో టోల్‌ఫ్రీ నెం.180042500009 కంట్రోల్ రూంనెం. 0891-2869106 పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. తుఫాను సమాచారాన్ని పట్టణ ప్రజలు పొందవచ్చని, గ్రామాల్లో పరిస్థితులను తెలియజేయవచ్చని తెలిపారు.

# జనసేన, టిడిపి కలయికతో అధికారంలోకి వస్తాం

## - టికెట్ ఎవరికి ఇచ్చినా కట్టుబడి పనిచేస్తాం - వైసిపిని తరిమికొట్టడమే తుది లక్ష్యం

నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



పొత్తులో ఉన్నాం ... ఇష్టం లేకపోతే వెళ్ళిపోండని కానీ పక్కనే ఉంటూ వెన్నుపోటు పొడవవద్దంటూ సూచించిన నిర్ణయాలు పాటిం చాల్సిందేనని ఖరాఖండీగా జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాలు శిరసా వహించాల్సిం దేనంటూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వారాహి విజయయాత్ర వాలం టీర్సు కోర్ కమిటీ బోడపాటి శివదత్ తెలిపారు. పవన్‌కళ్యాణ్ నిర్ణయాల మేరకు పొత్తులో భాగంగా పార్టీ టికెట్ ఎవరికి ఇచ్చినా ఆ అభ్యర్థి గెలుపుపట్ల శక్తివంచ లేకుండా సైనికుల్లా పనిచేస్తామన్నారు. శనివారం మంగళగిరిలో జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్‌ను కలిసారు. పార్టీ ప్రయోజిత కార్యక్రమాలపై మాట్లాడారు. ఈసందర్భంగా శివదత్ మాట్లాడుతూ జనసేన, టిడిపి పొత్తులో భాగంగా కోటి గృహాలను సందర్శించి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన, యువగళం బాబు షూరిటీ జాబు గ్యారంటీ ఉమ్మడి మానిఫెస్టోపట్ల ప్రజలకు పూర్తిగా అవగాహన కలుగచేస్తున్నట్లు చెప్పారు. జనసేన టిడిపి కలయికలో రాబోయేదే మనప్రభుత్వంగా తెలిపారు. ఇప్పటికే ప్రజలు ఏపార్టీని అధికారంలోనికి తీసుకువస్తే మంచి జరుగుతోందన్న కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. ప్రజల బాగోగుల కోసమే పవన్ నిరంతరం మంచి ఆలోచనలు చేస్తుంటారని చెప్పారు. ప్రజలకోసం పరితపించే పవన్‌కళ్యాణ్ ప్రజలకు మంచిపరిపాలన అందించే క్రమంలో టిడిపితో పొత్తుపెట్టుకున్న సంగతి జగమెరిగిన సత్యంగా జనసేన రాష్ట్రపార్టీ కార్యదర్శి బోడపాటి శివదత్ ఈసందర్భంగా తెలియచేసారు.

# మెగా జాబ్‌మేళాలో 1828 మంది ఎంపిక

విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కలలను సాకారం చేయుటకు వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్‌ని సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో స్థిరపడాలని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్ రెడ్డి అన్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ప్రజల సమస్యలు గుర్తిస్తూ పరిష్కారానికి తండ్రికి తగ్గ తనయుడిగా ఆడారి ఆనంద్‌కుమార్ తనవంతు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈనేపథ్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో నిరుద్యోగ యువతీ యువకులతో మమేకమైన వారి సమస్యలను గుర్తించారు. దీనిలో భాగంగానే నిరుద్యోగాన్ని ప్రారద్రోలెందుకు తక్షణమే స్పందించి అందరి సహకారంతో విశాఖ వెస్ట్‌లో రెండు రోజులు పాటు 86కంపెనీలు పాల్గొనే విధంగా ఉద్యోగ మేళా ఏర్పాటు చేశామన్నారు. దీనిలో మొదటి రోజు 1256, రెండవ రోజు 572 మంది ఆయా ఆయా కంపెనీలో ఉద్యోగాలు పొందారు. అదేవిధంగా ఉద్యోగాలు పొందారు అదేవిధంగా ఉద్యోగాలు పొందని నిరుద్యోగులు ఎవరు నిరుత్సాహం చెందకుండా వారందరికీ ఆడారి ఆనంద్‌కుమార్ సొంత ఖర్చులతో నైపుణ్య శిక్షణ అందించి ఇదే రీతిలో మరొక జాబ్‌మేళాను ఏర్పాటుకు కృషిచేస్తామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య శిక్షణ అందించి ఇదే రీతిలో మరొక జాబ్ మేళాను ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ స్కిల్ కేస్ కెడింగ్ సిస్టమ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1992 స్కిల్ హాబ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా 25పార్లమెంట్ నియోజకవర్గాల్లో 26స్కిల్ కాలేజులు ఏర్పాటు చేశామన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలలో ఏపీ ఎస్ఎస్‌డిసి అకాడమిక్ విభాగంలో 2,40,979 శిక్షణ ఇవ్వటమే కాకుండా 1,35,184 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. దీంతో పాటు గ్రామ వార్డు సచివాలయాలు ఆరోగ్య విభాగంతో పాటు ఆర్టీసీల్లో 2 లక్షలు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాము వీటితో పాటు గ్రామ వార్డు సచివాలయాలు ఆరోగ్య విభాగంతో పాటు ఈ ఏడాది కల్పించాము వీటితో పాటు ఈఏడాది నాటికి మరో లక్ష ఉద్యోగాలు కల్పించనున్నాము అదే విధంగా సీడాప్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 27స్కిల్ కాలేజీల్లో 67 కోర్సులు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో ఈ ఏడాది 1162 మంది శిక్షణ పొందితే 1110 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఇంకా ఈ కోర్సులో 1676 మంది శిక్షణ పొందుతు న్నారు. ప్రధానంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజనలో దేశంలో తొలి ఐదు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానం సంపాదించింది. ప్లేస్మెంట్లో 2వ స్థానం సంపాదించడం చాలా హర్షనీయం వీటిలో రాష్ట్ర వ్యాప్తంగా 1,24,868 మంది శిక్షణ పొందితే 90,221 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. ఈజాబ్ డ్రైవ్‌ను విజయవంతం చేసిన స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ ప్రిన్సిపల్, ప్రిన్సిపల్ సెక్రటరీ పి. సురేష్‌కుమార్‌కి ఏపిఎస్ఎస్‌డిసి ఎండీ సీఈఓ ఎంకెవి శ్రీనివాసులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కలల స్వరాజ్యమైన స్కిల్ డెవలప్మెంట్ శాఖపై ప్రత్యేక దృష్టి సారించి ఇండస్ట్రీయల్‌కు అనుకూలంగా ప్రైవేట్ కంపెనీల్లో సైతం ఉచిత శిక్షణ ఇచ్చి నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. అనంతరం వైసీపీ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు రెహమాన్ మాట్లాడారు. ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ బెన్నీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ వైఎస్ఆర్‌టీయూసీ అధ్యక్షులు అంగ రాంప్రసాద్, నమ్మి శ్రీను, పలు కంపెనీలు ప్రతినిధులు వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# 23వ వార్డులో ఏపికి జగనే ఎందుకు కావాలంటే ..

7వ పేజీ తరువాయి..

మాట్లాడుతూ రాష్ట్రానికి జగనన్నే మరోసారి అవసరం అని మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99శాతం నెరవేర్చారన్నారు. రాష్ట్రంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించి గ్రామాల్లో సచివాలయాలు వాలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేశారని దీన్ని వారికి తెలియపర్చి ప్రజల సంక్షేమాన్ని కోరుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో 23వ వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి సత్యరెడ్డి, క్లస్టర్ 4జె సిఎస్ కన్వీనర్ పులగం శ్రీనివాస్ రెడ్డి వైకాపా ముఖ్య నాయకులు, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు గృహ సారధులు వైకాపా అభిమానులు కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు శనివారం విశాఖలోని ఋషికొండ వద్ద ప్రైవేట్ పార్టీ నిర్వహించడ జరిగింది. ఈ ప్రైవేట పార్టీలో పలువురు రాజకీయ నాయకులు, విశాఖలో జరుగుతున్న లెజెండ్ లీగ్ క్రికెట్ మ్యాచ్‌కు విచ్చేసిన అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్స్ పాల్గొని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈజన మ్మదినోత్స వ కార్యక్రమంలో మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాజీ ఎమ్మెల్యే విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ రాస్ టేలర్, జెస్సి రైడర్ జొనాథన్ బోథ, అశోక్ దిండా, పవన్ నేగి, కోచ్ మైకెల్ బెవాన్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు.

# పైపులైనుల అనుమతులు రద్దుచేయాలి

## -డిహెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు కృష్ణస్వరూప్

నక్కపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గ మత్స్యకార గ్రామాల వద్ద రసాయనిక వ్యర్థపదార్థాల పైపులైన్ల అనుమతులు ఇవ్వడం రద్దుచేయాలని దళితబహుజన పార్టీ (డిబిపి) జాతీయఅధ్యక్షులు, సుప్రీంకోర్టున్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్‌చేసారు. శనివారం ఈసంధర్భంగా వడ్లమూరి తెలియచేస్తూ ఈవిషయంపై ప్రభుత్వం అలాగే అనకాపల్లి జిల్లా కలెక్టర్ మత్స కారశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. హెటిరో, డక్కన్ కంపెనీల కారణంగా మత్స్యకార తీరప్రాంత గ్రామాలు కలుషితం అయ్యాయని మత్స్యకారులు చేపలవేటకు తీవ్రంగా నష్టం జరిగిందని దీంతో ఉపాధికి గండిపడి జీవనోపాధి కోల్పోయారన్నారు. క్యాన్సర్, బిపి, షుగర్, అస్తమా, కీళ్ళవ్యాదులు వంటి అనారోగ్య రుగ్మతలతో అనారోగ్యంతో ఆస్పత్రులను ఆశ్రయిస్తూ నానా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కంపెనీల రసాయనిక కాలుష్యం కారణంగా సముద్రంనకు 5 కిలోమీటర్ల ముందువరకూ చేపలు లభ్యం కావడంలేదన్నారు. ఈ తరహా పరిస్థితుల కారణంగా కాకినాడప్రాంతంలో ఉన్న బల్కుడ్రగ్‌కంపెనీ వ్యర్థపదార్థాల రసాయనాలను మత్స కారగ్రామాలు రేవువద్ద విడిచిపెట్టడానికి 30కిలోమీటర్ల మేరకు పైపులైను నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం మత్స్యకారుల బతుకు తెరవుపై దెబ్బకొట్టడమేనని అన్నారు. మత్స కారుల జీవితాలతో చెలగాటం ఆడటం వంటి చర్యలు మానుకోవాలని లేనిపక్షంలో దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటాలు చేస్థామని డిబిపి జాతీయ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్ చేసారు.

# అంగన్‌వాడీల నిరవధిక సమ్మె కరపత్రాలు ఆవిష్కరణ



రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగిలో ఒకటో తేదీన అంగన్‌వాడీల నిరవధిక సమ్మెపై కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సిఐటియు నాయకులు రామరాజు మాట్లాడుతూ అంగన్‌వాడీల్లో రాజకీయ జోక్యం ఉండరాదన్నారు. మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాల న్నారు. యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి మాట్లాడుతూ అన్ని యాప్‌లను ఒకే యాప్‌గా రూపొందించాలన్నారు. ప్రీస్కూల్స్‌ను బలోపేతం చేయాలన్నారు. 2017 సం.నుండి పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు. 10 డిమాండ్లను పరిష్కరించకపోతే నిరవదిక సమ్మెకు వెళ్తామన్నారు. ఈనెల 5 తేదీ వరకూ లబ్ధిదారులకు ప్రచారం, నల్లబాడ్జీలతో విధులకు హాజరు, 6తేదీన డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు ఇవ్వడం, 8 తేదీ వరకూ నల్లబాడ్జీలతో విధులకు హాజరు అవుతున్నట్లు ప్రకటనలో వెల్లడించారు. సిఐటియు నాయకులు పుట్టా రామరాజు, యూనియన్ నాయకులు కలింకోట వెంకటలక్ష్మి, చిన్నికుమారి, రమణి, వరలక్ష్మి, గౌరీపార్వతి, నూకరత్నం, వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 8న కింద్రలో భవానీల అగ్నిగుండం కార్యక్రమం

రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం కింద్ర గ్రామంలో ఈనెల 8 తేదీ శుక్రవారం రాత్రి భవానీల అగ్నిగుండం కార్యక్రమాన్ని భక్తులు సహకారంతో నిర్వహిస్తున్నట్లు గురుభవానీలు తోట సూరిబాబు, మాడెం కళ్యాణం తెలిపారు. ఈ అగ్నిగుండంలో పాల్గొనే భవానీలతో బాటు భక్తులు నియమాలను పాటించాలన్నారు.

# నేడు దూసరపాములో కంటి వైద్యశిబిరం

రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము దుర్గాదేవి ఆలయం వద్ద 3తేదీన ఆదివారం కాకినాడ అంజు కంటి ఆసుపత్రి వారి ఆద్వర్యంలో కంటి వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ చీడి శివ తెలిపారు. కంటి వైద్యశిబిరం ఉదయం తొమ్మిది గంటలు నుండి మద్యాహ్నం ఒంటి గంట వరకూ జరుగుతుందని హాస్పటల్ మేనేజర్ స్వామి వందనం అన్నారు. గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు సహాకారంతో జరిగే వైద్యశిబిరాన్ని వినియోగించుకోవాలని ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, యంపిటిసి నల్లా సత్యనారాయణ, వైసిపి నేతలు కనిగిరి రాజబాబు, మంతెన మునలయ్య కోరుచున్నారు.

# యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టాలి: జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

## ఓట్ల తొలగింపులో డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండాలి

అనకాపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ఓటర్ల జాబితాలో నమోదుకు కొత్తగా ఓటు హక్కు వచ్చే యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మునగపాక మండలం అరబ్బు పాలెం, అచ్యుతాపురం మండలం హరిపాలెం, రాంబిల్లి మండలం దార్ల భీమవరం గ్రామాలలో, యల మంచిలి పట్టణంలో జరుగుతున్న ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు తొలగింపుల ప్రక్రియను తనిఖీ చేశారు. ముఖ్యంగా ఓటర్ల తొలగింపు విషయంలో ఖచ్చితమైన డాక్యుమెంటేషన్ ఉండాలన్నారు. చనిపోయిన వారి విషయంలో పక్కాగా పంచనామా నిర్వహించి ఉండాలన్నారు. చేర్పులు, తొలగింపులు క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే పై అధికారులను అడిగి తెలుసు కోవాలన్నారు. బిఎల్ఓలు సమర్థవంతంగా పనిచేసే విధంగా పై అధికారులు వారికి దిశానిర్దేశం చేయాలన్నారు. పర్యటనలో గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి మంజులవాణి, యలమంచిలి నియోజకవర్గ ఈఆర్వో ఎస్డిసి మనోరమ, జనరల్ మేనేజర్ డిఐసి శ్రీధర్, తహశీల్దార్లు, డీటీలు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన బైరా దిలీప్ చక్రవర్తి

నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



యువగళం పాదయాత్రలో భాగంగా కాకినాడ జిల్లా పిఠాపురం వద్దకు చేరుకున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను బైరా ఫౌండేషన్ అధినేత, ప్రముఖ రాజకీయ నాయకులు బైరా దిలీప్ చక్రవర్తి మర్యాదపూర్వకంగా శనివారం కలసి పలు విషయాలు మాట్లాడారు. ఆయనతో పాటు బ్రహ్మానాయుడు కలిసిన వారిలో ఉన్నారు.

# జగన్ ముఖ్యమంత్రి కావాలని ఎవరు కోరుకోవడం లేదు

## యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ప్రగడ



మునగపాక, డిసెంబర్ 2 ప్రభాతవార్త

జగన్ ముఖ్యమంత్రి కావాలని ఎవరు కోరుకోవడం లేదని ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. మండలంలో ఒంపోలు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి కార్యక్రమానికి ప్రగడ నాగేశ్వరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలనలో రైతులకు ఎంతో మేలు చేశారని ఈ ప్రభుత్వం వచ్చాక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని, కానీ ఈ ప్రభుత్వం రైతులపై మొసలకన్నీరు కారుస్తూ రైతులను పట్టించుకోవడంలేదని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం చేస్తారని అన్నారు. మహిళలకు జిల్లా వ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తారని, బీసీ రక్షణ చట్టం తీసుకొస్తారని, నిరుద్యోగులకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తారని అన్నారు. వైసిపి పాలనకు చర్మ గీతం పాడాలని ఆయన అన్నారు. 2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలిపి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్,మాజీ వైస్ ఎంపీపీ ఉల్లింగల గోవిందు, ఉల్లింగల సంతోష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.

# నామవరంచర్చి వద్ద తళతళలాడుతున్న క్రిస్టమస్ స్టార్!





నక్కపల్లి/పాయకరావుపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త

క్రిస్టమస్ సందర్భంగా డిసెంబర్ నెల ప్రారంభం మొదటి రోజే పాయకరావుపేట మండలం నామవరం పాల్ సెంట్నరీ బాప్టిస్ట్ చర్చి నందు అతిపెద్ద స్టార్‌ను ఏర్పాటు చేశారు. పాస్టర్ బి.రత్నరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేశారు. ఏర్పాటు చేసిన ఇస్తారు. తళతళలాడుతూ క్రిస్మస్ నెలకు స్వాగతం పలుకుతున్నారు.

# మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా ప్రభాకర్..



నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

నక్కపల్లి మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి ప్రభాకర్ రావును జిల్లా కలెక్టర్ నియమించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో మాట్లాడారు కొన్ని విషయాలపై చర్చించారు. ఈ మేరకు ఆయనను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ కలిశారు. ఎండిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ అంబేద్కర్, ఏవో దెందుకూరి సీతారామరాజు, ఈవోపీఆర్డి సత్యనారాయణ, ఎలక్ట్రికల్ ఏఈ కృష్ణ, జేఈ నాగభూషణం, ఐసిడి ఎస్‌పిఓలు ఉన్నారు.

# వర్షాలు దృష్ట్యా వరి కోతలు వాయిదా వేసుకోండి

## రైతులకు సూచిస్తున్న వ్యవసాయ అధికారి

మాడుగుల డిసెంబర్ 2, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎం కె వల్లాపురం గ్రామంలో కోతకు వచ్చిన వరి పైరును శని వారం సందర్శించిన వ్యవసాయ అధికారులు వాతావరణ శాఖ వారి తుఫాను హెచ్చరికల నేపథ్యంలో వరి కోతలు వాయిదావేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే తెల రైతులకు పలు సూచనలు చేస్తూ వరి పంట గింజ గట్టిబడి కోతకు సిద్దముగా వున్నట్లయితే సత్వరమే వారికోత యంత్రన్ని ఉపయోగించి కోత కోసి, వచ్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతములో వర్షమునకు తడవకుండా ఆరబెట్టు కోవాలన్నారు. తగినన్ని టార్పలిన్ ,పాలిథిన్ పట్టాలను పూర్తి స్థాయిలో అందుబాటులో పెట్టుకోవడం, తుఫాను వెలిసిన తరువాత ఆ ధాన్యమును ఆరబెట్టుకునే విధముగా చూసుకోవలనీ సూచించారు. వరి పంట కోసి పనలు చేనులో వుండే పరిస్థితులలో తక్షణమే పనలను కట్టలు కట్టి గూడు, కుప్పలు పోసి పంటను వర్షములు నుండి తడవకుండా చూసుకోవాలన్నారు. తడిసిన పనలలో మొలకలు రాకుండ 5% ఉప్పు ద్రావణన్ని పిచికారీ చేసి ధాన్యం మొలకతకుండా జాగ్రత్తపడవలెనని రైతుంగానికి పలు సూచనలు చేయడమైనదనీ మండల వ్యవసాయ అధికారి సూచించారు.

# రాయితీపై రబీ పంట విత్తనాలు పంపిణీ



మాడుగుల డిసెంబర్ 2, ప్రభాతవార్త

మాడుగుల రైతు భరోసా కేంద్రంలో శనివారం ఆర్బిక చైర్మన్ కే శ్రీధర్ ఆధ్వర్యంలో రవి పంటకు అవసరమైన రైతు విత్తనాలను సర్పంచ్ ఎడ్ల కళావతి చేతులు మీదగా అందజేశారు. రవి పంట కాలానికి సంబంధించి మినుములు 30 క్వింటాళ్లు, పెసర ఐదు గంటలు, వరిలో శ్రీ ధృతి, నెల్లూరు మసూరి 50 క్వింటాళ్ల విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. కాబట్టి అవసరమైన రైతులు తమ పాస్ పుస్తకాలు తీసుకొని రైతుబరుష కేంద్రానికి రావాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం వాసుదేవరావు, ఆర్‌బి కే సిబ్బంది బి.జ్యోతి, టిఎంవి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# గుడి నిర్మాణానికి గవిరెడ్డి విరాళం

మాడుగుల, డిసెంబర్ 2, ప్రభాతవార్త



మాడుగుల మండలం కే జే పురం గ్రామంలో శ్రీ దుర్గా దేవి అమ్మ వారి ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు శనివారం 10116 రూపా యలు విరాళంగా కమిటీ ప్రతినిధులకు అందజేశారు. అంతకు ముందు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు భీశెట్టి శ్రీనివాసరావు, చిన్నం లోవతల్లి దాలినాయుడు, గ్రామ అధ్యక్షులు రాపేటి జోగినాయుడు, కర్రి నాగమణి, బాబ్జి, చిట్టి నాయుడు, యల్లాపు రాము, గోవిందా, గుడి నిర్మాణ కమిటి సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు గవిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## వైవి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు



గాజువాక, డిసెంబర్ 2,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర వైకాపా ఇన్‌చార్జ్ తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి వారి క్యాంప్ ఆఫీసులో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో పూలు బొకే సత్కరించి అనంతరం స్టీల్‌ప్లాంట్ నిర్వాసితుల సమస్య, స్టీల్‌ప్లాంట్లో రిక్రూట్మెంట్, కాంట్రాక్ట్ లేబర్ పోస్టులు రిక్రూట్‌మెంట్ ఏర్పాటు చేయాలని వైవి సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగినది. స్టీల్‌ప్లాంట్ మేనేజ్మెంట్‌తో మాట్లాడి ఫర్మెంటు ఉద్యోగాలు రిక్రూట్మెంట్ చేసే విధంగా, అలాగే కాంట్రాక్టు ఉద్యోగాలు రిక్రూట్మెంట్ చేసే విధంగా, మేనేజ్మెంట్ తోని సంబంధించిన అధికారులతోని మాట్లాడి రిక్రూట్‌మెంట్ చేసి ఉక్కు నిర్వాసితులకు న్యాయం చేస్తానని వైవి సుబ్బారెడ్డి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, మార్పు శేషు, ప్రగడ శ్రీనివాస్, ప్రగడ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టబడిన వారికి తగిన గుర్తింపు ఉంటుంది

గాజువాక, డిసెంబర్ 2,ప్రభాతవార్త



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కాకినాడలో సాగిస్తున్న యువగళం పాదయాత్రలో విశాఖ జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి మొల్లి పెంటి రాజు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో విశాఖలో యువగళం పాదయాత్రలో విశాఖ ఉక్కు కార్మికులు నిర్వాసితు సోదరులతో మాట్లాడుతానని, పార్టీ కష్టకాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని, వచ్చే ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం తెలుగుదేశం, జనసేన కలిసి ఉమ్మడిగా పని చేయాలని అన్నారు. యువగళం పాదయాత్ర విశాఖలో ముగుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు రామ్ చినబాబు, ప్రధానకార్యదర్శి రవి నాయుడు, కాకినాడ తెలుగు యువత అధ్యక్షులు యనమల శివ కృష్ణ, స్టీల్ టిఎన్టియుసి ప్రధానకార్యదర్శి నమ్మి సింహాద్రి, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు పల్లా పెంటారావు, నక్కా సింహాచలం, శ్రావణ్ చౌదరి పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై భయం వద్దు : డా.కూటికుప్పల సూర్యారావు



పీఎం పాలెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా కంచరపాలెం డా.కూటికుప్పల సూర్యారావు ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎయిడ్స్ అవగాహన, మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. సుమారుగా 500 మంది రోగులను పరీక్షించారు డా.సూర్యారావు మాట్లాడుతూ ఎయిడ్స్‌ను ప్రారంభంలో గుర్తించి మందులు వాడితే పెద్ద ప్రాణాంతకమైన వ్యాధి ఏమి కాదని తెలిపారు. మెగా వైద్య శిబిరంనకు వచ్చిన సామాజిక ప్రజా వైద్యులు డా,కుప్పిలి సురేష్ బాబు డా.అచ్యుతరావు, సుభాదేవి తదితరులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు ఇచ్చి, రక్త పరీక్షలు ఉదయం 10గం.ల నుండి 1గంట వరకు చేశారు. సూర్యారావు వచ్చి డాక్టర్లు అందరికీ సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో డా.కుప్పిలి సురేష్ బాబు చేసిన అనేక సామాజిక ఉచిత వైద్య శిబిరాలు, కొవిడ్ వైద్య సేవలు, వృద్ధా ఆశ్రమ వైద్య సేవలు మరువలేనివి అని ప్రత్యేకంగా సన్మానించారు.

## పేదలను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్ : మాజీ కార్పోరేటర్ పోతిన హనుమంతరావు

పీఎం పాలెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



పేదలను గుర్తించిన ఒకేఒక్క ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని మాజీ కార్పోరేటర్ 5వ వార్డ్ వైసీపీ అధ్యక్షులు పోతిన హనుమంతరావు అన్నారు. శుక్రవారం మధురవాడ 5వ వార్డులోని 70వ సచివాలయం అయ్యప్పనగర్‌లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమంలో ఆయన వివిధ సంక్షేమ పథకాల రూపంలో జగనన్న ప్రభుత్వం అందజేసిన సంక్షేమ ఫలాల లబ్ధిని వివరించారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నూకవరపు బాబ్జీ, కన్వీనర్లు కూన రమణ, ముగడ రమణ, కాశ్మీర్ అప్పారావు, నూకవరపు గౌతమి, అప్పారావు పాల్గొన్నారు.

## రిఫరల్స్, ఎంసిహెచ్ సేవలపై సమీక్ష

పీఎం పాలెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, బాపూజీ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంను సందర్శించి అక్కడ సిబ్బందితో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్స్‌లో వచ్చిన రిఫరల్స్, ఎంసిహెచ్ సేవలపై సమీక్ష నిర్వహించారు. 12 వారాల లోపు గర్భిణీ స్త్రీల నమోదు చేయాలని, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డా.సలహాలు తీసుకోవాలని, ఎనిమియా మానిటరింగ్ టెస్ట్ చేయాలని, అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో ఉన్న గర్భిణుల నమోదు 100 శాతం అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులకు, ఎఎన్ఎంకు, స్టాఫ్ నర్స్‌లకు, ఆశాలకు డ్రెస్ కోడ్ పాటించాలని ఆదేశించారు. గర్భిణులను గుర్తించి టి.టి. అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ప్రణాళిక వేసుకుని సమయానుకూలంగా శతశాతం జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శన కి వెళ్ళినప్పుడు మూవ్మెంట్ రిజిస్టర్లో వివరాలు నమోదు చేసి వెళ్ళవలెను అని ఆదేశించారు. ఈ సందర్భంలో డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది, నాగభూషణం, ఎంసిహెచ్‌ఈఓలు పాల్గొన్నారు.

## చిన్న రామభద్రపురంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ

నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ శాసనసభ్యురాలు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండలంలోని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంపై పెద్ద ఎత్తున శుక్రవారం రాత్రి గ్రామ శాఖ అధ్యక్షులు కొరిబిల్లి గణేష్, మాజీ ఎంపీటీ దేవర సత్యనారాయణ నాయకత్వంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకంతో ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్లు, రైతు ఆర్థిక సహాయం, ఇంటింటికి మంచి నీరు పథకం వెళ్లి మీ భవిష్యత్తుకి మేము గ్యారెంటీ అంటూ చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుద్దాం 2024లో ముఖ్యమంత్రిగా చూసేటట్లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రతి బూత్ ఇన్చార్జిలు 40 కుటుంబాలకు ఒక్కొక్కరు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొరిబిల్లి గణేష్, దేవర సత్యనారాయణ, సూరిబాబు, రామకృష్ణ, అప్పారావు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక..





నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

నక్కపల్లి మండల యుటిఎఫ్ నూతన అధ్యక్షులుగా డిఆర్ కే.శాస్త్రి, ప్రధాన కార్యదర్శిగా జి.మహేష్‌లను సీనియర్ ఉపాధ్యాయ నాయకులు పి.రాజేష్ సమక్షంలో నిర్వహించిన ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యల పైన రాజీలేని పోరాటం చేద్దామని తీర్మానం చేశారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. సంఘ గౌరవ అధ్యక్షులు కెవి రామచంద్ర రావు, అసోసియేట్ అధ్యక్షులు బి.నాగమణి, అసోసియేట్ విజిఎస్ సూరిబాబు, ట్రెజరర్ కెవి సత్యనారాయణ, జిల్లా కౌన్సిలర్లుగా పి.వెంకట్రావు, గార రాజబాబు, సత్యనారాయణ, వై.వెంకటరమణ, ఎస్.సౌజన్య, మండల కార్యదర్శులుగా ఆర్. మణి, కె.గోవింద, ఎంఎస్ఎల్ ప్రశాంతి, జెపి దుర్గాప్రసాద్, జెసిహెచ్ ప్రవీణ్, గణేష్ చంద్ర, కె.జయరాజు, జి.రాజు, పీవీఎంఎం రాజేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్గా రాఘవేంద్ర, ఆడిట్ కమిటీ సభ్యులుగా జూనియర్ మాదెం సత్యనారాయణ, సీపీఎస్ కమిటీ కన్వీనర్గా ఎం.జె.నాయక్, సభ్యులుగా ఎ.మోహన్, టి.జె.శ్రీశాంతి, బి.నానాజీ, ఉన్నత పాఠశాలల సెక్రటరీలుగా జెడ్పీహెచ్ఎస్ దేవవరం, జెడ్పీహెచ్ఎస్ జానకయ్యపేట (శ్రీకాంత్, జెడ్పీహెచ్ఎస్ చినదొడ్డిగల్లు, ఎంఎన్ఎస్, జెడ్పీహెచ్ఎస్ గొడిచెర్ల దేవేంద్ర అశోక్‌రావు, జెడ్పీహెచ్ఎస్ వేంపాడు మోహన్, జెడ్పీజెహెచ్ఎస్ పద్మావతి, జెడ్పీహెచ్ఎస్ పెదబొడ్డుగల్లు చిన్నారావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప మండల పూజలు



గొలుగొండ, డిసెంబర్ 2, ప్రభాతవార్త

గొలుగొండ మండలం పాకలపాడు గ్రామంలో ఏటిఎపిఎస్ అందరి బంధువులు అయ్యప్ప సేవకులు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప మండల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నలబది దినములు పాటు జరిగే కార్యక్రమంలో భాగంగా అంబలం పూజ, మహా అన్నదాన కార్యక్రమం, పేటతుళ్ (గిరిజన సాంప్రదాయ నృత్యం) నిర్వహించారు. అంబలం పూజ కార్యక్రమంలో అభిషేకం, పడిపూజ కనుల పండుగగా చేశారు. అన్నదాన కార్యక్రమంలో సుమారు మూడు వేల మంది భక్తులు పాల్గొన్నారు. గ్రామంలో అయ్యప్ప భక్తులు స్వామి వారి మండపం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. నలభై రోజులూ గ్రామంలో పూజలు భజనలు నిర్వహించారు. అలాగే పేటతుళ్ నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో స్వామి వారిని వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. రంగుల పూలతోని స్వామి శరణం శరణం అయ్యప్ప అంటూ శరణాలు పలుకుతూ భక్తి పారవశ్యంతో నాట్యం చేశారు.

## ఎయిడ్స్ అవగాహన ర్యాలీ..



నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని గొడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని శుక్రవారం ఉదయం నిర్వహించారు. వైద్యులు సుకన్య, ఎస్ఎస్వి కృష్ణ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నిర్మూలన కృషి చేయాలని కోరారు.

## చందనాడలో పౌర హక్కుల దినోత్సవం



నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

సమాజంలో నివసించే అన్ని వర్గాలు వారు వారికున్న హక్కులను ఏ విధంగా సాధించుకోవచ్చు అనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు దళితువాడలో ఏర్పాటుచేసిన పౌరుహక్కుల దినోత్సవం గురువారం రాత్రి నిర్వహించారు. మండలంలోని చందనాడలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వం పరిధిలో ఉన్న కార్యక్రమాలను ఈ విధంగా ఉపయోగించుకోవాలి అనే విషయం పైన తహశీల్దార్ అంబేద్కర్ పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసరావు, ఎంఈఓ నరేష్, వెల్ఫేర్ అధికారి, పోలీస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ కార్యదర్శి పాల్గొన్నారు.

## గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకల్లో టిడిపి నేత కల్లేపల్లి



నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు సందర్భంగా తన నివాసంలో ఉమ్మడి జిల్లా మాజీ టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ పార్టీ నాయకులు కల్లేపల్లి చిన్న అప్పల రాజు (బాబ్జిరాజు) కేక్ కట్ చేసి గంటా శ్రీనివాసరావు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయనతోపాటు పార్టీ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, అల్లు నరసింహ మూర్తి, మెరుగు నాగేశ్వర రావు, కర్రీ వెంకట సత్యనారాయణ, గొర్ల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, ప్రగడ జగదీష్, నల్లల దొరబాబు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జితోపాటు పలు వురు శుక్రవారం రాత్రి విశాఖలోని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన ఓటర్ నమోద కార్యక్రమాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి

నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నూతన ఓటరు నమోద ప్రక్రియని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రాలను శనివారం మండల పరిషత్ ప్రత్యేక అధికారి ప్రభాకర్‌రావు పరిశీలించారు. మండలంలోని రాజయ్యపేట గ్రామంతోపాటు పలు కేంద్రాలను పరిశీలించిన డిఎల్ఓ, డిఎల్ఎలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు అర్హత కలిగిన ఏ ఒక్కరిని విడిచిపెట్టొద్దని అవగాహన కలుగజేసి ఇంటింటికి వెళ్లి నమోదు చేయాలని ఆదేశించారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ అంబేద్కర్, డిటి నీరజ, ఎన్నికల డిటి తాతాచార్యులు సారధ్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, రెవెన్యూ కార్యదర్శి మూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు పిక్కి గంగరాజు, వైకాపా నాయకులు యజ్జల అప్పలరాజు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖలో కాంట్రాక్ట్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

అనకాపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, ప్రాజెక్టు అసిస్టెంట్, బ్లాక్ కోఆర్డినేటర్ ఉద్యోగాలకు కాంట్రాక్టు పద్ధతిన అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శాఖ పథక సంచాలకులు కే.అనంతలక్ష్మి తెలిపారు. మొదటి రెండు ఉద్యోగాలు అనకాపల్లిలోను, బ్లాక్ కో-ఆర్డినేటర్ రావికమతంలో పనిచేయవలసి ఉంటుందన్నారు. ఈ ఉద్యోగాలు కాంట్రాక్టు పద్ధతిన నియామకం ఉంటుందని, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్‌కు 25-40సం. మధ్య వయసు ఉండాలని, డిగ్రీ లేదా కంప్యూటర్ సైన్స్ లేదా ఐటీ ఉత్తీర్ణత ఉండాలని, అప్లికేషన్ మెయింటెనెన్స్ అండ్ సపోర్ట్‌లో 2సం.ల అనుభవం, స్థానిక భాషలో చక్కగా మాట్లాడడం రాయడం వచ్చి ఉండాలని, కంప్యూటర్ విజ్ఞానం కలిగి ఉండాలని, ఫీల్డ్ వర్క్ చేయవలసి ఉంటుందని, స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ప్రాజెక్టు అసిస్టెంట్ 25 నుండి 40 సం.ల మధ్య వయసు, పర్యవేక్షక నైపుణ్యం సామర్థ్యసముపార్జన (కెపాసిటీ బిల్డింగ్)లో 2సం. పనిచేసిన అనుభవం స్థానిక భాషలో మాట్లాడడం, రాయడంతో పాటు ఆంగ్లంలో కూడా ప్రావీణ్యత కలిగి ఉండాలన్నారు. బ్లాక్ కోఆర్డినేటర్ ఉద్యోగానికి 25 నుండి 40సం.ల వయసు, డిగ్రీ పూర్తి చేసి ఉండాలని సాంకేతికత, సాఫ్ట్వేర్ అప్లికేషన్స్‌లో 2 సం.ల అనుభవం, స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఈ ఉద్యోగాలు సంవత్సరకాలం(12 నెలలు)కు మాత్రమే భర్తీ చేయబడతాయని, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టులకు రాష్ట్ర విధానం వర్తించదని బ్లాక్ కో-ఆర్డినేటర్ పోస్ట్‌కు ఓసి మహిళ క్యాటగిరి అని వివరించారు. అర్హత నిర్ణయ ప్రమాణాలు తదితర పూర్తి వివరాలు దరఖాస్తుఫారం కొరకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.అనకాపల్లి.ఏపి.నిక్.ఇన్‌లో లభ్యం అవుతుంద న్నారు. అర్హత ధృవపత్రాల నకళ్ళు గెజిటెడ్ అధికారి అటస్టేషన్ చేయించి పూర్తిచేసిన దరఖాస్తుతో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత కార్యాలయం ప్లాట్ నెంబర్3, విశాఖ ఫైనాన్స్ సంక్షేమ సంఘం ఎదురుగా నూకాలమ్మ గుడి రోడ్డు గవరపాలెం అనకాపల్లి వారికి 14న సా.5గం.లలోపు అందేలా పంపించాలన్నారు.

## నారా లోకేష్ యువగళం పాదయాత్రను జయప్రదం చేద్దాం..

### ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా భావించండి : కొప్పిశెట్టి వెంకటేష్

నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



ప్రతిష్టాత్మంగా జరుగుతున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర పాయకరావుపేట నియోజకవర్గంలో టిడిపి మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత నాయకత్వంలో ఈనెల ఆరోవ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. టిడిపి కార్యాలయంలో శనివారం పార్టీ ముఖ్య నాయకులు సమావేశంలో పాదయాత్ర వివరాలపై పెద్దఎత్తున చర్చించారు. అన్ని గ్రామాల నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను ఘన స్వాగతం పలికేందుకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనితమ్మ నాయకత్వంలో నక్కపల్లి మండలంలో పాయకరావుపేట నుంచి మంగళవారం, గోపాలపట్నం మీదుగా ఆరో తేదీ సాయంత్రానికి గునుపూడి-బంగారమ్మ పేట సెంటర్స్ వద్దకు చేరుకుంటారని అక్కడ వేలాది మంది కార్యకర్తలతో లోకేష్ ఘన స్వాగతం పలికేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధం కావాలని, ఆ బాధ్యత ప్రతి నాయకులు గ్రామస్థాయిలో తీసుకోవాలని సూచించారు. అక్కడి నుంచి డిఎల్ పురం చేరుకుని రాత్రి అక్కడ బస్సు చేసి ఏడో తేదీ ఉదయం మూలపర్ర, అమలాపురం మీదుగా మత్స్యకారుల గ్రామమైన రాజయ్య పేటకు చేరుకొని అక్కడ జరిగే బీసీ సభలో మాట్లాడిన అనంతరం హెటిరో మీదుగా ఉపమాక చేరుకొని ఉపమాక వెంకటేశ్వర స్వామి దర్శనం చేసిన అనంతరం నక్కపల్లి ఎస్సీ కాలనీ మీదుగా జాతీయ రహదారి కలుపుకొని ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు వద్ద 8న జరిగే బహిరంగ సభలో మాట్లాడుతారని తెలిపారు. ఇంత ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గ్రామాలు గ్రామాలుగా తరలి వచ్చేటట్లు కృషి చేయాలని వెంకటేష్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా మండల పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, వైబోయిన వెంకటరమణ, కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి, నానేపల్లి రాఘవులు, గోసల శ్రీకాంత్ రాగిణి వెంకటరమణ, గింజల లక్ష్మణరావు, దేవర సత్యనారాయణ, గోసల చిన్న తాతారావు, పిక్కి శ్రీను, గంగరాజు, గొణగాల రామకృష్ణ, మీసాల ఉమామహేశ్వరరావు, అయినంపూడి అప్పలరాజు, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, అడ్డూరి లోవ రాజు, కొప్పిశెట్టి వీరబాబు, నడిగట్ల వెంకటరమణ ఉన్నారు.

## పోలింగ్ బూత్‌లో ఓటర్ల నమోదు ప్రక్రియ పరిశీలన

యలమంచిలి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో బాలికోన్నత పాఠశాలలో 42 నుండి 48 పోలింగ్ బూత్‌లో ఓటర్ల నమోదు ప్రక్రియను అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిఎల్ఓ లతో ఓటర్ల జాబితాలో నమోదుకు కొత్తగా వార్డు హక్కు వచ్చే యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులు ఆదేశించారు ముఖ్యంగా ఓటర్ల నమోదు చేర్పులు మార్పులు తొలగింపులు పత్రినా తనిఖీ చేశారు. వాటర్‌లో తొలగింపు విషయంలో కచ్చితంగా డాక్యుమెంటేషన్ ఉండాలన్నారు చనిపోయిన వారిలో విషయంలో పక్కాగా పంచనామా నిర్వహించి ఉండాలన్నారు. చేర్పులు తొలగింపులను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎటువంటి ఒత్తిడి గురికాకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని అన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే పై అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. బిఎల్‌వోలు సమర్థవంతంగా పనిచేసే విధంగా పై అధికారులు వారికి దిశా నిర్దేశం చేయాలన్నారు. సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాని యలమంచిలి నియోజకవర్గ ఈఆర్వో ఏ ఎస్ డి తహశీల్దార్ రాణి అమ్మాజీ ఎండిఓ డిప్యూటీ తహశీల్దార్ పాల్గొన్నారు.




పాయకరావుపేటలో శనివారం జరిగిన సమరసత సేవా ఫౌండేషన్ ర్యాలీలో బైరా ఫౌండేషన్ అధినేత బైరా దిలీప్ చక్రవర్తి పాల్గొన్న దృశ్యం ఆయనతోపాటు రాష్ట్ర బిజెపి నేత మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ తదితరులు ఉన్నారు. (పాయకరావుపేట- ప్రభాతవార్త)

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేయాలి : జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి

అనకాపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



ఓటర్ల నమోదు పక్కాగా జరగాలని ముఖ్యంగా కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతపై కేంద్రీకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె నగరపాలక ఉన్నత పాఠశాలలో ఉన్న 201 నుంచి 207 నెంబర్ల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఏమైనా ఫిర్యాదులు వచ్చినట్లయితే వాటిని వెంటనే పరిశీలించాలన్నారు. 9వ తేదీలోగా అర్హత వున్నవారినందరినీ ఓటర్ల జాబితాలో నమోదు చేయాలన్నారు. పర్యటనలో అనకాపల్లి ఆర్డీవో ఏ.చిన్నికృష్ణ, హెచ్‌డిటి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి మృతి..



నక్కపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని దేవవరం శివారు వడ్డీ మెట్ట జాతీయ రహదారిపై ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు ఎస్సై ఏ.విభూషణరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు నుంచి శ్రీకాకుళం సోనాలిక షోరూం కు తీసుకు వెళ్తున్న క్రొత్త ట్రాక్టర్‌ను వెనుక నుంచి వస్తున్న ఐచర్ వ్యాన్ శనివారం ఉదయం ఢీ కొట్టడంతో ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ నడుపుతున్న గుంటూరు జిల్లా రొంపిచర్ల మండలం మాచవరం గ్రామానికి చెందిన బండి భాస్కర్ రెడ్డి (35) మృతి చెందాడు .బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీతంలో ఘనంగా జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవ వేడుకలు



మాధవధార, డిసెంబర్ 2, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాయత్రి విద్యా సంస్థల విశ్రాంత ప్రొఫెసర్ ఏ.కామేశ్వర రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన విద్యార్థులను ఉద్దేశిస్తూ మెరుగైన ప్రపంచం కోసం కీలక సవాళ్లను ఎదుర్కుంటూ కాలుష్యాన్ని తగ్గించడానికి మార్గాలను కనుగొనడం, పర్యావరణ పరిరక్షణ, మొదలుగు విషయాల గురించి అవగాహన కల్పించారు. సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, ఇటువంటి అవగాహన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ కాలుష్య నియంత్రణ మార్గాలను అన్వేషించాలని, కాలుష్యరహిత సమాజం కోసం తమ వంతు కృషి చేయాలని విద్యార్థులను కోరారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు నూతనంగా ఆలోచించి దేశాభివృద్ధికి దోహదపడేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.జి.రవికిషోర్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్తీక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు మూల రాము

మాధవధార, డిసెంబర్ 2, ప్రభాతవార్త



కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కార్తీక వన భోజన కార్యక్రమాన్ని శనివారం మాధవధారలో గల మాధవ స్వామి దేవాలయం ఆవరణలో 50, 51వ వార్డుల తెలుగుదేశం పార్టీ నాయకులు మూల రాము ఘనంగా నిర్వహించారు. మాధవధార తదితర ప్రాంతాల నుంచి వనభోజనా కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 800 వందల మందికి వన భోజనాన్ని ఏర్పాటు చేశారు.

## దివ్యాంగులకు చట్టసభల్లో, నామినేటెడ్ పదవుల్లో ప్రవేశం కల్పించాలి



### ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ మూల వెంకటరావు

మాధవధార, డిసెంబర్ 2, ప్రభాతవార్త

దివ్యాంగులకు చట్టసభల్లో, నామినేటెడ్ పదవుల్లో ప్రవేశం కల్పించాలని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ ఛైర్మన్ మూల వెంకటరావు అన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటివి దివ్యాంగులకు అందని ద్రాక్షవలే మిగులుతున్నాయి. దివ్యాంగులకు 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టసభలలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలి. ఆర్టికల్ 14 నుండి 19 వరకు సమాజంలో పౌరులందరూ సమానమేనని ఎలాంటి వివక్షలు ఉండరాదని పేర్కొన్నారు. ఇవేవీ కూడా దివ్యాంగులకు దక్కడం లేదు. సమాజంలో నేటికీ వారిని ద్వితీయ శ్రేణి పౌరుల్లాగానే బ్రతకాల్సి వస్తుంది. దివ్యాంగులు అంటేనే చిన్న చూపు చూస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, ఉద్యోగ నియమకాలలో నాలుగు శాతం రిజర్వేషన్‌లు అమలు చేయడం లేదు. ప్రమోషన్లు,బదిలీల్లో మొదటి ప్రాధాన్యత కల్పించాలి. ఆరోగ్య అసమానతల వలన దివ్యాంగులు మెరుగైన వైద్యం పొందడంలో వెనకబడి ఉన్నారు. సుగమ్య అభియాన్ భారత్ చట్టం దివ్యాంగులకు పూర్తిగా ఉపయోగపడాలి. ప్రభుత్వ విద్య సంస్థలలోనే కాదు పేరొందిన ప్రైవేట్ విద్యాసంస్థల్లో కూడా వారికి రిజర్వేషన్లు, పూర్తిగా ఫీజులు చెల్లించనవసరం లేకుండా చేయాలి. ఫిలిపియన్స్, దుబాయ్, యూ ఏఈ తదితర దేశాల్లో నిర్వహిస్తున్న మోడల్ డిజేబిలిటీ మనదేశంలో కూడా చేపట్టడం వలన దివ్యాంగులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆర్టికల్ 41 ప్రకారం దివ్యాంగులకు ఆర్థిక స్వావలంబన కల్పించి వారి అభివృద్ధి పని కల్పించే బాధ్యత ప్రభుత్వానిదే అని పేర్కొంది. ఈరోజు డిసెంబర్ మూడో తేదీన మనం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకుంటున్నాము. దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం, రైల్వే, విమాన ప్రయాణలలో సౌకర్యాలు, అంత్యోదయ రేషన్ కార్డులు, నామినేట్ పదవుల్లో, చట్టసభలలో రిజర్వేషన్లు, సామాజిక భద్రత, మహిళా దివ్యాంగుల రక్షణ ఇటువంటి అన్ని సదుపాయాలను దేశ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా అమలు అయ్యే దిశగా నిర్దేశం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ తరపున రాష్ట్ర కాంగ్రెస్ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుతున్నట్లు తెలిపారు.

## అల్లూరి పోరాట ప్రాంతాలను పరిరక్షించండి

అడ్డతీగల,డిసెంబర్2, ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు నడయాడి, పోరాటం సాగించిన ప్రాంతాలను, స్మారక చిహ్నాలను పరిరక్షించుకోవాలని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు అన్నారు. శనివారం స్థానిక శ్రీ వినాయక తాపీ పనివారల సంక్షేమ సంఘం భవనంలో జరిగిన రంపచోడవరం డివిజన్ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆవిర్భావ సభకు అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ అల్లూరి చరిత్రలో ప్రధాన ఘట్టాలు రంపచోడవరం డివిజన్లోనే జరిగాయని, డివిజన్లో రంపచోడవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ల పై అల్లూరి దాడులు చేయడం జరిగిందని,అడ్డతీగల మండలం పైడిపుట్ట గ్రామం అల్లూరికి ప్రధాన స్థావరంగా ఉండేదని,అక్కడే ఆయన తపస్సు చేసిన తపస్సు కొండ, గిరిజనుల సమస్యల పరిష్కారం చేసే రచ్చబండ ఉందని, అల్లూరి దాడి చేసిన ఆనాటి అడ్డతీగల పోలీస్ స్టేషన్, అల్లూరి తుది పోరు సాగించిన రాజవొమ్మంగి మండలం కొండపల్లి తదితర ప్రాంతాలు రంపచోడవరం డివిజన్లోనే ఉన్నాయని వీటిని పరిరక్షించుకుని కాపాడుకోవాలని పడాల వీరభద్రరావు అన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం, మారేడుమిల్లి, గంగవరం, వై.రామవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి నుండి వచ్చిన ప్రతినిధులతో సభ నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతన కార్యవర్గ అధ్యక్షులుగా చోడిశెట్టి సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా వాడపల్లి శేషాచార్యులు, లోతా రామారావు, ప్రధాన కార్యదర్శిగా లంకా ప్రసాద్, అధికార ప్రతినిధులుగా దంగేటి సత్తిబాబు, సోమిరెడ్డి రాజు, రామన శ్రీనివాస్, కోశాధికారిగా పోలిశెట్టి అచ్యుత్, న్యాయ సలహాదారులుగా డి.శ్రీధర్, కార్యవర్గ సభ్యులుగా గుల్లల సురేష్ బాబు, నమ్మి వరప్రసాద్, పోలురాజు శ్రీనివాస్ రెడ్డి, చాగంటి ఆదినారాయణ, పాశం శేషగిరిరావు, లింగం పెద్దకాపు, తలారి శ్రీను, చెల్లూరి ప్రసాద్ ఎన్నికైనట్లు తెలిపారు.

## కొత్తపాలెంలో తాగునీరు మోటర్ రిపేరు



గొలుగొండ, డిసెంబర్ 2, ప్రభాతవార్త

పాత మల్లంపేట పంచాయతీ శివారు కొత్తపాలెం గ్రామానికి తాగునీరు అందించే మోటర్ రిపేరు కావడంతో శనివారం సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. తాగునీరుకి ఇబ్బందులు లేకుండా ప్రజలందరికీ నిరంజన్ ఉద్దేశంతోనే మరత్తుకు వచ్చిన వెంటనే రిపేర్ చేయించి తగినీరును పునరుద్ధరించామని ఆమె అన్నారు. ప్రజలకు ఏం కావాలో వాటిపై దృష్టి సారించి తమ పంచాయతీలో ఉన్న అన్ని గ్రామాలకు ఇటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ భర్త గెడ్డం ఆనంద్ తెలిపారు. అలాగే ప్రజలు కూడా ఏ సమస్యలు ఎదురైనా సర్పంచ్ దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి అవసరమైన చర్యలను అధికారులతో మాట్లాడి సరి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కొత్తపాలెం గ్రామ పెద్దలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నాగులాపల్లి శ్రీసాంబమూర్తి శూలాల మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

### పోస్టర్ ఆవిష్కరిస్తున్న శాసనసభ్యులు కన్నబాబు



మునగపాక డిసెంబర్ 2 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన మునగపాక మండలం నాగులాపల్లి గ్రామంలో శ్రీసాంబమూర్తి శూలాల మహోత్సవం ఈనెల 4న మూడో కార్తీక సోమవారం అత్యంత వైభంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా ఉత్సవ కమిటీ పోస్టర్‌ను యలమంచిలి శాసనసభ్యులు కన్నబాబు రాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మళ్ళ కాశీసురేష్ యువ నాయకులు బొడ్డేడ బుజ్జి,మోరా రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కాండ్రేగుల ప్రకాష్, ఆంద్ర మల్లేష్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# భజన చేసే వాళ్లకి పోస్టింగ్ ... చేయని వాళ్లకి ఊస్టింగ్...!



## బొంకుల దిబ్బ - బాతాఖానీ...



విజయనగరం, ప్రభాతవార్త ప్రతినిధి

ఉమ్మడి కార్యాచరణ విషయంలో టీడీపీ-జనసేన నాయకులు చెప్పిన మాటలు మూన్నాళ్ళ ముచ్చటకే పరిమితమయ్యాయి."ఇంతన్నాడు..అంతన్నాడోయ్..గంగరాజులా" ఉత్తర ప్రగల్భాలయ్యాయి. టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలంతా కలిసి ఒకే వార్డులో ఒకే చోట ఒకే సమయంలో కార్యక్రమం నిర్వహించాలని గత నెలలో సాక్షాత్తూ అశోక్ బంగ్లాలోనే ఆయన సమక్షంలోనే ఇరు పార్టీల నాయకులూ నిర్ణయించారు. ఈ క్రమంలో ఆ యా పార్టీల నాయకులు భారీ డైలాగులు కూడా వదిలారు. కానీ ఇవన్నీ " పెళ్ళి నాటి మాట యాన్నాళ్ళ నాడుండదనే" సామెతలా అయిపోయాయి. తూచ్...అనుకున్నారో ఏమో గానీ... ఆ యా పార్టీలకు చెందిన చాలా మంది నాయకులు మాత్రం " తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ" అనే విధంగా మొఖం చాటేస్తున్నారు. కొంత మంది మాత్రం ఎవడో ఏదో అనుకుంటాడనే మొహమాటంతో అప్పుడప్పుడూ కనిపిస్తూ, మీడియాకి ఫోజులిస్తూ స్వంత పార్టీల వాళ్ళతోటే బిల్డప్ బాబాయిలనిపించుకుంటూ నవ్వుల పాలవుతున్నారు..వయోభారంతో పెద్దాయన అశోకుడు రోజూ ఈ కార్యక్రమంలో పాల్గొనలేకపోవచ్చు...జనసేన వీర మహిళ పాలవలస యశస్వి రాష్ట్ర నాయకురాలు కాబట్టి ఆ స్థాయి రాజకీయాల్లో పార్టీ వ్యవహారాల్లో బిజీగా ఉండి ఉండొచ్చు..కానీ అప్పుడలా అనుకునా ్నం కాబట్టి ఇప్పుడిలా చేయండని కింది స్థాయి వాళ్ళకి గైడ్ లైన్ ్స ఇవొచ్చు కదా...కానీ కనీసం ఇది కూడా చేయడం లేదు...ఎందుకూ అంటే " ఆకాశంలో కాకులెన్ని అంటే ఎవడూ ఖచ్చితంగా ఎలా చెప్పలేడో " ఇది కూడా అలాగే కాబట్టి...ఈ నేపథ్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం అభాసుపాలవుతోంది..ఏ వార్డులో ఎవరు ఎవర్ని పిలవాలో, ఎవరు ఎవర్ని పిలుస్తారో, ఎవరు ఎవరితో తిరుగుతున్నారో, ఎందుకు తిరుగుతున్నారో ఎవడికీ అర్థం గాక అటు టీడీపీ-జనసేన అభిమానులు జుత్తు పీక్కుంటున్నారు.. ఆ మధ్య గురాన అయ్యలు చేతి చమురు వదులుతున్నప్పటికీ రోజూ ఏదో ఒక కార్యక్రమం చేస్తూ పార్టీకి కాస్తో కూస్తో హైప్ క్రియేట్ చేశారు...అయితే, ఈ మధ్య జరిగిన పరిణామాలు, స్వంత పార్టీకి చెందిన యశస్వి నుంచి పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానం అందకపోవడం లాంటి పరాభవాన్ని చవిచూశాక ఆయన కూడా సైడయిపోయి సైలెంట్ మోడ్‌లోకి వెళ్ళిపోయారు..ఆమె నాన్ లోకల్-మేం లోకల్ నినాదంతో యశస్వి మీద అసంతృప్తి అస్త్రం వదిలిన తర్వాత కూడా, ఇది సాక్షాత్తూ జన సేనాని పవన్ కళ్యాణ్ దాకా వెళ్ళిన తర్వాత కూడా పార్టీ హై కమాండ్ ఆవిడకే కీలక బాధ్యతలు అప్పగించడాన్ని జిల్లా కేంద్రంలోని కొంత మంది జన సైనికులు, వీర మహిళలు జీర్ణించుకోలేకపోతున్నారు.. తమ పరిస్థితి "మహారాజా అంటే మరో రెండు తన్నండి" " వందంగా తయారైందని నసుక్కుంటున్నారు..అందుకే మధ్యలో మనకెందుకీ ఆయాసం అనుకుంటూ వాళ్ళు కూడా మేము సైతం అంటూ అయ్యలు బాటలో నడిచారు...

ఇక టీడీపీలో కూడా పరిస్థితి దాదాపు ఇలాగే ఉంది. మేమేం తక్కువ తినలేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి సంబంధించి పార్టీ హై కమాండ్ ఓ టైమ్ టేబుల్ ఇచ్చింది. ఆ షెడ్యూల్ ప్రకారం జిల్లా కేంద్రంలో ఏ రోజు ఏ డివిజన్‌లో కార్యక్రమం నిర్వహించాలనే ప్రణాళిక ముందుగా రూపొందించడంలో పార్టీ బాధ్యులుగా చెలామణీ అవుతున్న నాయకులు విఫలమయ్యారు. కానీ వాడికో ఎందుకు, వీళ్ళతో ఎందుకు అంటూ పనికి రాని పంచాయితీలు చెయ్యడంలో మాత్రం సక్సెస్ అయ్యారు. ఇదే పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుల్లోనూ, క్యాడర్‌లోనూ గందరగోళానికీ, అయోమయానికి దారితీసింది. పిలిస్తే వెళతాం-లేకపోతే మానేస్తాం-మన స్వయంగా పార్టీ నాయకులు, కార్యకర్తలే ఒకసింగా కామెంట్ చేస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ పరిస్థితి, కార్యక్రమం నిర్వహణ "ఎవడి గోల వాడిదే" అనే చందంగా తయారైంది..పైగా టీఎన్ఎస్ఎఫ్ క్యాడర్ మధ్య జరుగుతున్న బిగ్ ఫైట్ పరాకాష్టకు చేరింది. భరత్-మాదుగుల భానుప్రకాష్‌ల మధ్య డైలాగ్ వార్ ముదిరి పాకాన పడింది. వాయిస్ మెసేజ్‌లతో పరిధి దాటి సంభాషించడం,పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయడం లాంటి పరిణామాలు కూడా జరిగాయి...భానుప్రకాష్‌ను ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తొలగించి ఆ సా ్థనంలో భరత్‌ను నియమించడం లాంటివి కూడా జరిగిపోయాయి...ఎవరిది తప్పో, ఎవరిది ఒప్పో అనే విశ్లేషణ జరిగిందో లేదో గానీ కనీసం ముందస్తు నోటీసు కూడా ఇవ్వకుండా ఊస్టింగ్‌లు, పోస్టింగ్‌లు జరిగిపోయాయి...అమరావతిలో ఉన్న పార్టీ పెద నాయుళ్ళకి విజయనగరంలో ఉన్న రాయుళ్ళు ఏం చెప్పారో, వాళ్ళేం విన్నారో, ఏం అర్థమైందో...ఇలాంటి పరిణామాలు క్యాడర్‌కి ఎలాంటి సంకేతమిస్తాయో ఇక్కడున్న అశోక్ బాబుకి, అక్కడున్న లోకేష్ బాబు, చంద్రబాబులకే తెలియాలి...!

## యువత మేలుకో... ఓటు నమోదు చేసుకో...



గజపతినగరం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని జనసేన మండల పార్టీ అధ్యక్షుడు మునకాల జగన్నాథరావు కోరారు. శనివారం మండలంలోని సాయి సిద్దార్థ, శ్రీకృష్ణ డిగ్రీ కళాశాలలో ఓటు నమోదుపై విస్తృతంగా ప్రచారం చేపట్టి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ఓటు నమోదు చేసుకుని, వినియోగించుకోవాలని సూచించారు. ఓటు నమోదు కోసం గ్రామంలోని బిఎల్ఒలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాంబాబు, సిబ్బంది నారాయణరావు పాల్గొన్నారు.

## 220 లీటర్ల నాటుసారాను పట్టుకున్న పోలీసులు



పాచిపెంట, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ఒరిస్సా నుంచి నాటుసారాను శాంత్రో కారు మీద అక్రమంగా రవాణా చేస్తున్న కె.నాగేశ్వరరావును పట్టుకున్నట్లు స్థానిక ఎస్.ఐ ప్రకృద్దీన్ విలేకర్లకు తెలిపారు. నాటుసారా అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి మండలం చాపరాయవలస గ్రామానికి చెందిన వ్యక్తిని ఎస్.ఐ తెలిపారు. 22 క్యాన్లతో కారులో అక్రమ రవాణా చేస్తుండగా సమాచారం మేరకు మెగా పెట్టి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. వానంతో పాటు ప్లాస్టిక్ క్యాన్ల సారాను సీజ్ చేసి ఆయనపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

## ఏం సాధించారని యాత్రలు... జాతరలు

పార్వతీపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



వైసిసి ప్రభుత్వం ఏం సాధించిందని ఈ జాతర యారతలతో కాలం గడుపుతుందని బారతీయ జనతాపార్టీ ఎస్సీ మోర్చా మీడియా కన్వీనర్ సురగాల ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన తన స్వగృహంలో విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తనని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి గుర్తించి, రాష్ట్ర ఎస్.సి సెల్ అధ్యక్షుడు గుడిసే దేవానంద్ అధ్యక్షతన భారతీయ జనతాపార్టీ ఎస్.సి మోర్చా మీడియా కన్వీనర్‌గా ఎన్నుకోవడం ఎంతో సంతోషమన్నారు. అలాగే రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. పిఎం మోడి నాయకత్వంలో యువకులందరూ పార్టీ కోసం కష్టపడి ఎస్.సి మోర్చా కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. బిజెపిలో ఎస్.సిలకు మంచి ప్రాధాన్యత ఉందని అందుకు నిదర్శనంగా మొన్న తెలంగాణలో పిఎం మోడి మాదిగ పోరాట సమితి అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను సొంత తమ్ముడులా అక్కున చేర్చుకుని మీకు నేనున్నానంటూ భరోసా ఇవ్వడమే నిదర్శనమన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం వైఎస్సార్‌సిపి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కేంద్రం నుంచి వచ్చే పథకాలను, ఎస్.సి నిధులను పక్కదోవ పట్టించి ఎస్.సి కార్పొరేషన్ నిర్వీర్యం చేస్తున్నారన్నారు. తాము సీఎం జగనో ్మహన్‌రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తున్నది ఏమిటంటే మీరు రాష్ట్రాన్ని ఎలాగో అధోగతి పాలు చేశారు. మీరు ఏం సాధించారని ఈ సామాజిక బస్సు యాత్రలు, జాతరలు అని అన్నారు. ఒక ఎస్సీగాని ఎస్టిగాని కాపు, మైనారిటీ వర్గాలలో ఎవరిని నువ్వు అభివృద్ధి ఏశానని, నీ హయాంలో ఎవరు అభివృద్ధి అయ్యారన్నది చెప్పాలన్నారు. మన రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కూడా వైసిపి ప్రభుత్వంపై ఆ ప్రభుత్వం చేస్తున్న అవినీతి పనులపై ఎప్పకప్పుడు మీటింగ్‌లలో ప్రశ్నిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాతలారా తుఫాన్‌పై జాగ్రత్త వహించండి...



గజపతినగరం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ఈ నెల మూడో తేదీ నుంచి ఆరో తేదీ వరకు కోస్తాంధ్రకు తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంటుందని, దీనిప రైతులకు గత కొద్ది రోజులుగా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు గజపతినగరం వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.మహరాజన్, మండల వ్యవసాయాధికారి సి.హెచ్. ధనలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మండలంలోని కొత్తబగ్గాం గ్రామంను సందర్శించి రైతులకు తుఫాన్ హెచ్చరికపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. గత కొద్ది రోజులుగా రైతులను తుఫాన్‌పై అప్రమత్తం చేస్తున్నామన్నారు. రానున్న నాలుగు రోజులు రైతులు వరి కోతలను నిలిపివేయాలని కోసిన పంటలకు కుప్పలుగా వేయాలని, నూర్పిడి చేసిన పంటను తడవకున్న టార్పాలిన్‌తో సురక్షితంగా భద్రపరచాల్సి ందిగా రైతులకు సూచించారు.

## గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

రామభద్రపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకుని అబ్దుల్ కలాం వంటి వారుగా తయారవ్వాలని గ్రామ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ కోరారు. శాఖా గ్రంథాలయం రామభద్రపురంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకల కార్యక్రమంలో భాగంగా హాజరై ముందుగా పుస్తక ప్రదర్శన చేయడం జరిగిందని, తదుపరి విద్యార్థులందరిచే సామూహిక స్వీపటనం చేయించారు. అనంతరం ఈ ముగింపు కార్యక్రమంలో వ్యాసరచన, క్విజ్ పోటీలు, వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. పూడివీడి ఎంపిపి స్కూల్ ఉపాధ్యాయురాలు విజయగౌరి మాట్లాడుతూ ఇలాంటి పోటీలు ఎప్పటికప్పుడు నిర్వహించినట్లయితే విజ్ఞానంను సంపాదించుటకు విద్యార్థులలో పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల సంఘం నాయకుడు చొక్కాపు రామారావు, రగంథాలయ నిర్వహణ అధికారి బి.సత్యవాణి, పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలి



పాచిపెంట, డిసెంబర్ 2, ప్రభాతవార్త

తుఫాన్ కారణంగా రేపటి నుంచి మూడు రోజుల పాటు బారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు పంటలను రక్షించుకునేందుకు తగు చర్యల ను చేపట్టాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు సూచించారు. మండలంలో శనివారం మోసూరు, పాంచాలి, గురువు నాయుడుపేట, క్యారంగి తదితర గ్రామాలలో తుఫాన్ వర్షాలకు తీసుకోవాల్సిన ముందుస్తు చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు అన్ని రైతు భరోసా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులను కలిసి కోసి ఉన్న వరి పంటలను కుప్పలు వేయించారు. ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులు పొలాలల్లో కోసి ఉన్న వరి పంటను కుప్పలు వేసుకోవాలని అలాగే వరి కోతలను మూడు రోజుల పాటు వాయిదా వేసుకోవాలని తెలిపారు. నీటి నిల్వను తట్టుకోలేని మొక్కజొన్న, పొగాకు పంటలకు దిగువ ప్రాంతంలో నీరు పోయే విధంగా చిన్న కాలువలను ఏర్పాటు చేసుకోవాలని రైతులకు కోరారు. ఇప్పటికే వరి కొయ్యలలో అపరాలు జల్లిన పొలాల్లో కూడా మొలకలు కుళ్ళిపోకుండా డ్రైనేజీ కాలవ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గిన తరువాత పత్తి మొక్కజొన్న వంటి పంటలలో తెగుళ్ళు వచ్చే అవకాశం ఉన్నందున 500 గ్రాములు కాపరక్షక్ క్లోరైడ్ లేదా 200 గ్రాముల కార్బెండజిమ్ పౌడర్‌ను ఒక కేజి మల్టీకేతో కలిపి పిచికారి చేసుకుని 25 కిలోల యూరియాతో పాటుగా 15 కిలోల పోటాషియం మొక్కకి వేసుకోవడం ద్వారా అధిక వర్షాలు నుంచి పంటలను రక్షించుకోవడమే కాకుండా స్థిరమైన దిగుబడులు పొందవచ్చని తెలిపారు. అలాగే అందరూ గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ మూడు రోజులు పాటు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు మరుపల్లి విద్యార్థులు

గజపతినగరం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



గత నెల 26,27,28 తేదీలలో గుంటూరు జిల్లా నరసారావుపేటలో జరిగిన 33వ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో విజయనగరం జిల్లా జట్టు కాంస్య పతకం సాధించగా, ఈ పోటీల్లో మండలంలోని మరుపల్లి ఉన్నత పాఠశాలలో 8వతరగతి చదువుతున్న కనిమెరక కార్తీక్ జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రదానపాధ్యాయురాలు నాగమణి తెలిపారు. కార్తీక్ ఈ నెల 13,14,15 తేదీల్లో కర్ణాటక రాష్ట్రం చిరుతూర్‌లో జరిగే జాతీయస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. అలాగే గత నెల 21,22,23వ తేదీల్లో నంద్యాలలో జరిగిన కర్నూలు జిల్లా అండర్ 19 స్కూల్‌గేమ్స్‌లో తుపాకుల రవి జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. తుపాకుల రవి మరుపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివి ఇక్కడే శిక్షణ పొందినట్లు పి.డి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఎంపికైన విద్యార్థులను శిక్షకులు పిడి సత్యనారాయణ అభినందించారు.

## ఓటర్ల జాబితా సవరణ సక్రమంగా నిర్వహించాలి



గుర్ల, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సవరణ సక్రమంగా నిర్వహించాలని రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు తెలిపారు. శనివారం తెట్టంగి గ్రామంలో బూత్ నెంబర్ 226,227లలో చనిపోయిన వ్యక్తులను వివాహం అయిన వారిని అలాగే వేరే గ్రామంలో ఉన్న ఓటర్లను తొలగించటకు, కొత్త ఓటర్ల చేర్పులు పై బూత్ లెవెల్ అధికారులతో సమావేశంలో పాల్గొన్న ఆయన పలు సూచనలు ఇచ్చారు. మండ లంలో ప్రతీ గ్రామంలో ఓటర్ల జాబితా సవరణ సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఓటర్ల సవరణ పార్టీ ప్రమేయం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. నియోజకవర్గ ఐటిడీపి అధ్యక్షుడు నాగులపల్లి నారాయణరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గేదెల లక్ష్మనాయుడు, మండల ఎస్.సి సెల్ అధ్యక్షుడు పాండ్రంకి శ్రీను పాల్గొన్నారు.

## తోటపల్లిలో ప్రత్యేక పూజలు



గరుగుబిల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

కార్తీకమాసం మూడో శనివారం నాడు శ్రీస్వామి వారి దేవస్థానం నందు విశేష పూజలు ఆలయఅర్చకులు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి వి.వి.సూర్యనారాయణ అన్ని ఏర్పాట్లు చేశారు. తదుపరి దర్మప్రచార కార్యక్రమంలో భాగంగా కోలాటం కిచ్చాడ పంచాయతీ పట్టయిదొరవలస గ్రామం శ్రీ ఆంజనేయ భక్త బృందంచే నిర్వహించారు. తదుపరి అన్నదాన ద్వారపురెడ్డి శ్రీనివాసరావు జ్యోతి దంపతులచే నిర్వహించారు. ఈ కార్యక్రమాలందు దేవస్థానం చైర్మన్ మర్రాపు సత్యనారాయణ దర్మకర్తల మండలి సభ్యుడు గంటెడ సింహచలంనాయుడు, శ్రీ కుసుమూరు సాగర్, గౌరీశంకర్‌పాత్రో, బోను వాగ్దేవి, బుడ్డేపు ఇందుమతి పాల్గొన్నారు.

## తుఫాన్ హెచ్చరికలతో రైతన్నల్లో ఆందోళన

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రానున్న రెండు రోజుల్లో తుఫాన్ ముప్పు పొంచి ఉన్నట్లు తుఫాన్ హెచ్చరికల కేంద్రం ప్రకటించడంతో ఏజెన్సీలోని గిరిజన రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాలు నడుమ నష్టాలు పాలైన గిరిజన రైతన్నలకు ఇంతో అంతో చేతికి అంది వచ్చిన వరి పం కూడా తుఫాన్ కారణంగా అపారనష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతన్నలు మరింత ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఏజెన్సీలో ఖరీఫ్ వరి పంట పొట్టదశలో ఉండగా తగినంత వర్షాలు కురవకపోవడంతో పంట నష్టం వాటిల్లగా కొద్దోగొప్ప చేతికి అంది వచిచన పంట కూడా ఈ తుఫాన్ వల్ల నీటి పాలయ్యే అవకాశం ఉందని రైతన్నలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తొలి దశలో పండిన పంటలను రైతన్నలు కోతలు చేపట్టి నూర్పులు ముగించగా మరో వారం రోజుల్లో కోతకు అంది వచ్చి ఇంటికి చేరాల్సిన బెంబేలెత్తి పోతున్నారు.

## టీడీపీ నేత మరణం పార్టీకి తీరని లోటు : గొంప కృష్ణ



శృంగవరపుకోట, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని సంతగైరమ్మపేట టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ గొగాద అప్పారావు మరణం పార్టీకి తీరని లోటని రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి గొంపకృష్ణ తెలిపారు. అప్పారావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. అప్పారావు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గొంపకృష్ణ శనివారం గ్రామంలో అప్పారావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ మేరకు అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అప్పారావు కుటుంబ సభ్యులను ఓదారుస్తూ టీడీపీ పార్టీకి ఆయన ఎనలేని సేవలు అందించారని ఎంత కష్టం వచ్చినా పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుందని గొంపకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, వినాయకపల్లి సర్పంచ్ గనివాడ సన్యాసినాయుడు, టీడీపీ నాయకులు వెంకటరావు, బొబ్బిలి శ్రీను, అప్పలనూరి, శ్రీనివాసరావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు సవరణ నమోదుకు నేటితో ఆఖరు



మక్కువ, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ఓటు నమోదు స్పెషల్ క్యాంపైన్ నేటితో ముగియనుందని 18 నిండిన యువతీ, యువకులు ఓటు నమోదును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల తహశీల్దార్ ఎ.సూర్యనారాయణ అన్నారు. నేటితో నమోదు సవరణ పూర్తి కానుందన్నారు. మండలంలో మొత్తం 53 మంది బిఎల్ఒల వద్ద శనివారం 238 మంది నమోదు చేసుకున్నారని పాఠం 6,7,8 నమోదు చేసుకునేందుకు ఆదివారమే ఆఖరి రోజు అని తహశీల్దార్ తెలిపారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.

## భవన కార్మికుల సభ ... మండల కమిటీ ఎన్నిక

లక్కవరపుకోట, డిసెంబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని చెరుకు కాటా వద్ద శనివారం భవన నిర్మాణ కార్మికుల మొదటి మహాసభ భవన నిర్మాణ కార్మికుల మండల గౌరవ అధ్యక్షుడు తరణి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మినే సూర్యనారాయణ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు గాడి అప్పారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి మధుర రమణ పాల్గొన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ప్రభుత్వం కార్మికులకు ఇవ్వాల్సిన ఇన్సూరెన్స్ ఇతర పథకాల డబ్బులు ఎందుకు ఇవ్వలేదో వాటి కోసం సిఐటియు ఎ.విధమైన పోరాట చేసింది తెలియజేశ్వారు. ఈ మహాసభలో మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షుడు తరణి వెంకటరమణ అధ్యక్షుడు జామి శ్రీరాములు, కార్యదర్శి జామి గణేస్, అధ్యక్షుడు పట్నాల సన్యాసిరావు, కోశాధికారి రామోజీ హరి, ఆర్గనైజేర్ సెక్రటరీ దు:ఖ ఈశ్వరరావు, ఎనిమిది మంది సభ్యులు మొత్తం ఎన్నుకోవడం జరిగింది. మొత్తం 14 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వచ్చి భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై తహశీల్దార్ కల్యాణ్‌చక్రవర్తికి వినతి పత్రం అందజేశారు. మహిళా కార్మికులు సత్యవతి మధ్య సంతోషి, పోరాడ కొండ, కొండమ్మ, జామి సీతమ్మ తదితరులతో కలిసి మండల మహాసభ సుమారు 150 మంది పాల్గొన్నారు.

## టీడీపీ మ్యానిఫెస్టో వివరాలను ప్రజలకు తెలియజెప్పాలి

### నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల, డిసెంబర్ 2, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రూపొందించిన మ్యానిఫెస్టో వివరాలను ప్రజలకు తెలియజెప్పాలని టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని బొప్పడాం గ్రామంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి జరిగిన 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమానికి బంగార్రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామస్తులకు భవిష్యత్తుకు గ్యారంటీ బాండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపికి మద్దతుపలికి సిఎంగా చంద్రబాబునాయుడును గెలిపించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బొంతు వెంకటరమణ, గ్రామ నాయకుడు పరశురామ్, బొంతు గోవిందరావు, అంబళ్ల సత్యనారాయణ,సూర్యనారాయణ, బంగారునాయుడు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గుషినిలో మాధవమ్మ పేరంటాలు గుడి ప్రారంభం



నెల్లిమర్ల, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని గుషిణి గ్రామంలో మాధవమ్మ పేరంటాలు గుడి శనివారం ప్రారంభమయింది.ఈ ఆలయాన్ని నిర్మించిన మాధవమ్మ తల్లిదండ్రులు రెడ్డి లక్ష్మనాయుడు, భవాని పూజా కార్యక్ర మాలతో, శాస్త్రోక్తంగా ప్రారంభించారు. అలాగే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆలయ ప్రారంభోత్సవానికి డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ ముఖ్య అతిధిగా హాజరయి తొలి భక్తుడిగా అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా చనమల్లు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు గ్రామంపైన , ప్రజలపైన ఎళ్లవేళలా ఉండాలని అన్నారు. పేరంటాలు గుడి ప్రారంభ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్య లో హాజరై పూజలుచేశారు. అలాగే మొక్కులు చెల్లించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనవరి మాసాంతంలోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి



### మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు

నెల్లిమర్ల, డిసెంబర్ 2, ప్రభాతవార్త

జనవరి మాసాంతంలోగా జగనన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా హౌసింగ్ ప్రోజెక్టు డైరెక్టర్ వి.శ్రీనివాసరావు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లను ఉద్దేశించి మాట్లాడారు. వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలన్నీ పూర్తి కావాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి లబ్దిదారులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జి.రామారావు, నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, హౌసింగ్ ఎ.ఇ రొంగలి పవన్‌కుమార్, వర్ ్క ఇనస్పెక్టర్ బి.మురళి, ఇంజినీరింగ్ అసిస్టె ంట్‌లు, వార్డు ఎమినిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తుఫాన్ దృష్ట్యా రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలి

### మండల వ్యవసాయాధికారిణి పూర్ణిమ



నెల్లిమర్ల, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ముంచుకొస్తున్న తుఫాన్ దృష్ట్యా వరి పంటను కాపాడుకునేందుకు రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని మండల వ్యవసాయాధికారి ఎం.పూర్ణిమ సూచించారు. మండలంలోని సీతారామునిపేట, తంగుడుబిల్లి, జోగిరాజుపేట గ్రామాల్లో ఆమె శనివారం పర్యటించి రైతులతో మాట్లాడారు. నూర్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతంలో ఉంచుకోవాలని, వర్షానికి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తగినన్ని టార్పాలిన్,పాలిథిన్ పట్టాలను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. తుఫాన్ వెలసిన తర్వాత ఆ దాన్యాన్ని తిరిగి ఎండబెట్టుకోవాలని అన్నారు. వరి పంట కోసి ఆరబెట్టి ఉంచిన వరికంకులను తక్షణమే కుప్పలు వేసుకోవాలని అన్నారు. తడిసిన వరి కంకుల్లో మొలకలు రాకుండా 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి గ్రామ వ్యవసాయ సహాయకులుకు అవగాహన కల్పించినట్లు ఆమె వెల్లడించారు. మెట్ట పంటలు అయినటువంటి ఖరీఫ్ పత్తి, పంట చేనుల్లో వర్షపు నీరు నిల్వకుండా నీరు వేగంగా బయటకు కొట్టుకు పోయే విధంగ చేల గట్లలో ఎక్కువ సంఖ్యలో వాలుకు నిలువుగా గండ్లు చేయాలని సూచించారు.

emptpy file:Layout 1 1/1/02 5:59 AM Page 1



# ఊర మాస్ డప్పుల హోరు..

టాలీవుడ్ హీరో నితిన్ తాజాగా ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ అనే చిత్రంతో రాబోతున్నారు. ఈ చిత్రం







ఈనెల 8న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ప్రమోషన్స్‌తో అయితే చిత్రయూనిట్ సభ్యులు పాజిటివ్ వైబ్రేషన్స్ అయ్యేలా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, ట్రైలర్ సాంగ్స్ హైలెట్‌గా నిలిచాయి.. ఈసినిమా మంచి కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు యాక్షన్ ఎలిమెంట్స్‌తో కూడ ఆకట్టుకుకోబోతున్నట్టు తెలుస్తోంది.. నితిన్‌కు జోడీగా శ్రీలీల హీరోయిన్‌గా నటించింది.. ఇక మరొక పాట కూడ త్వరలో విడుదల చేయబోతున్నారు.. ఓలే ఓలే అమ్మాయి అనే పట ప్రోమోను రిసెంట్‌గా విడుదల చేశారు. అద్భుతమైన స్పందన వచ్చింది..ఈ పాటలో నితిన్, శ్రీలీల ఇద్దరూ కూడ మాస్ స్టెప్పులతో ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.. నితిన్ ప్రతిసినిమాలో కూడ డాన్స్‌తో కూడ డిఫరెంట్‌గా ఆకట్టుకుంటున్నారు. ఆయనకు జోడీగా శ్రీలీల కవటంతో వీరి కలయిక విజిల్స్ వేయించేలా ఉందని అన్పిస్తోంది. ఇకహారీష్ జయరాజ్ ఈసినిమాకు సంగీతం అందిస్తున్నారు. రామ్‌మిరియాల పాడిన ఈపాట డిసెంబర్ 4న విడుదల చేయబోతున్నారు..వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఆకట్టుకుంటున్న విశాల్ 'రత్నం' ఫస్ట్‌షాట్ టీజర్

మాస్ హీరో విశాల్ కొత్త సినిమా 'రత్నం'.. స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ , జీస్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈమూవీకి హరి దర్శకత్వం వహించారు. కళ్యాణ్ సుబ్రహ్మణ్యం, అలంకార్ ప్యాండన్ సహనిర్మాతలుగా తెరకెక్కుతున్న ఈచిత్రంలో విశాల్ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్.. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. తాజాగా ఈచిత్రం టైటిల్‌తోపాటు, ఫస్ట్‌షాట్ టీజర్‌ను విడుదల చేశారు. ఇందులోప్యూర్ గూస్ బంప్స్ స్టఫ్‌లా కన్పించింది. తలని



నరికిన రక్తంతో టైటిల్ రావటం, ఆ రక్తమే రత్నం అనే టైటిల్‌గా మారటం మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉంది..వివేక్ పాటలు రాశారు. సముద్రఖని, యోగిబాబు, గౌతమ్ వాసుదేవ్ మీనన్ వంటివారు నటించారు..

# తెలుగు ప్రేక్షకులకు థాంక్స్: దిల్ రాజు

రణ్‌బీర్ కపూర్ రష్మిక హీరో హీరోయిన్లుగా సందీప్ వంగా దర్శకత్వంలో రూపొందిన చిత్రం యానిమల్.. డిసెంబర్ 1న విడుదలై ఈచిత్రం బ్లాక్‌బస్టర్ టాక్‌తో బాక్సాఫీసు వద్ద మంచి కలెక్షన్లు రాబడుతోంది.. ఈసందర్భంగా ఈసినిమాను తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసిన ప్రముఖ



నిర్మాత డిస్ట్రిబ్యూటర్ దిల్‌రాజు మీడియాతో మాట్లాడారు.. 2023 తమకెంతో కలిసొచ్చిందన్నారు. మంచి విజయాలు సాధించటం ఎంతో హ్యాపీగా ఉందన్నారు. ఈఏడాది ఇంకా హాయ్ నాన్నను కూడ డిస్ట్రిబ్యూట్ చేయబోతున్నామన్నారు. యానిమల్ సినిమా విషయానికొస్తే బాగా కనెక్ట్ కావటంతోతొలి రోజున మూవీ రికార్డు కలెక్షన్లను సాధించిం దన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ తొలిరోజు పదిహేను కోట్ల మేరకు గ్రాస్ కలెక్షనక్ల వచ్చాయన్నారు. ఇక ఈ రోజు, రేపు కూడ ఫ్లో ఎక్కువగా ఉంటుందన్నారు.సక్సెస్ ను టీం ఎంజాయ్ చేస్తోందన్నారు ఇంతలా సినిమాను ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులు ధన్యవాదాలు తెలిపారు.

ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం పిండం.. ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈచిత్రాన్ని నిర్మించారు. ఈసినిమా డిసెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుందఇ.. ఈ నేపథ్యంలోయూనిట్ ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచింది.. శనివారం నిర్మాత యశ్వంత్ దగ్గుమాటి మీడియాతో మాట్లాడారు.

**'పిండం' ప్రయాణం ఎలా మొదలైంది?**

నా పేరు యశ్వంత్. నాకు యుఎస్‌లో ఐటీ కంపనీలున్నాయి.. ఎప్పటి నుంచో సినిమా చేయాలని ఉంది..మంచి కథతో సినిమా చేద్దామని ఇండియాకు వచ్చాం. మొదటం వేరే కథ అనుకున్నాం.. అయితే దర్శకుడికి అనుకోకఉండా ఈ కథ ఆలోచన వచ్చింది...

## 'పిండం' అద్భుతమైన కథ:



వారం రోజుల్లోనే కథ పూర్తిచేసి పిండం అనే టైటిల్ చెప్పారు. మీ అందరిలాగానే మేంకూడ మొదట టైటిల్ విని ఆశ్చర్యపోయాం.. అయితే ఒక జీవి జన్మించాలంటే పిండం నుంచే రావాలి. మరణం తర్వాత పిండం పెడ తారు.. జననంలోనూ, మరణంలోనూ ఉంటుంది కాబట్టి పిండం టైటిల్ పెట్టడంలో తప్పే ముంది? సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులకు కూడ మనం ఈ టైటిల్ ఎందుకు పెట్టామో అర్థమ వుతుందని దర్శకుడు చెప్పారు.. కథ ఓకే అనుకున్నాక పనులన్నీ చకచకా జరిగిపోయాయి.. జూన్‌లోషూటింగ్ ప్రారంభమైంది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు మొదలు పెట్టాం.

**సినిమా ఎలా ఉండబోతుంది?**

మిగతా హారర్‌చిత్రాలతోపోలిస్తే.. ఇది భిన్నంగా ఉంటుంది. ఈ తరహాలోసినిమా రావటం ఇదే మొదటిసారి.. ఈసినిమాకు పిండం టైటిలే సరైనది.. దానిచుట్టూనే కథ తిరుగుతుంది. సహజంగా ఉంటుంది చిత్రం. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుంది. వరుసగా విభిన్న చిత్రాలు చేస్తాం.

**కొత్త నిర్మాతగా ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొన్నారా?**

100 కోట్లు కాదు.. 1000 కోట్లు ఉన్నా సినిమాచేయటం అంత తేలికకాదు.. వందల మందితో కలిసి పనిచేయాల్సి ఉంటుందఇ. అన్నీ కలిసి రావాలి.. అపుడే వాటంతట అవి పనులు జరుగుతాయి.. లేదంటే ఎన్ని కోట్ల డబ్బులున్నా ఇబ్బందులు పడాల్సి వస్తుంది.. అలాగే షూటింగ్ సమయంలో సినీ కార్మికులకు చూసి బాధ కలిగింది. తెల్లవారుజామున వచ్చి రాత్రి వరకు గొడ్డు చాకిరి చేస్తే వారికి తక్కువ డబ్బులే వస్తాయి.. అయినప్పటికీ సినిమా మీద ఇష్టంతో వారి పనిచేస్తుంటారు.. .నేను వారి జీవితాలను మార్చలేకపోవచ్చు.. కానీ నాతో కలిసి పనిచేసిన ప్రతిఒక్కరినీ నా వాళ్లగానే భావిస్తాను.

**సినిమా అవుట్‌పుట్ చూసుకున్నాక ఏమన్పించింది?**

సినిమా మేం అనుకున్న దానికంటే చాలా బాగా వచ్చింది.. దర్శకుడు మాకు చెప్పిన దానికంటే తక్కువ రోజుల్లోనే పూర్తిచేసి, మంచి అవుట్‌పుట్ ఇచ్చారు..




నాచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ హాయ్‌నాన్న.. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ మొదటిప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈచిత్రంతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బేబీ కియారా ఖన్నా కీలకపాత్రలో కన్పిస్తోంది.. ఈచిత్రాన్ని మోహన్ చెరుకూరి (సివిఎం) , డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీ ఎత్తున నిర్మించారు.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది... ఈచిత్రం ఈనెల 7న తెలుగు, తమిళ,కన్నడ, మలయాళ,హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.ఈ నేపథ్యంలో దర్శకుడు శౌర్యువ్ మీడియాతో మాట్లాడారు.

**మీ నేపథ్యం చెప్పండి? హాయ్ నాన్న జర్నీ ఎలామొదలైంది?**

మాది వైజాగన.. నాన్న రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారు. అమ్మ గృహిణి. తమ్ముడు, చెల్లి ఉన్నారు. నాకు ఎలాంటి సినిమా నేపథ్యం లేదు.. ఇంట్లో వాళ్ల మెడిసిన్ చేయమని చెప్పారు. అయితే సినిమాపై ఇష్టంతో పరిశ్రమలోకి రావటం జరిగింది. కన్నడ, తెలుగు సినిమా జాగ్వార్, అర్జున్‌రెడ్డి రీమేక్ ఆదిత్యవర్మ చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేశాను..నాలుగేళ్ల క్రితం కథ రాసుకున్నాను. వైర ఎంటర్‌టైన్ మెంట్స్ ప్రొడ్యూసర్స్‌కు చెప్పిన పుడు వారికి నచ్చింది.. నాని గారికి పరిచయం చేశారు.. నాని గారికి చెప్పినపుడు ఆయనకు చాలా నచ్చింది.. వెంటనే చేస్తా నని చెప్పారు.. ఆరె నెలల పాటు ప్రీప్రొడక్షన్ వర్క్ జరిగిం ది.. తర్వాత షూటింగ్ మొదలు పెట్టాం.

**నాని కథ ఒప్పుకున్న తర్వాత కథలో మార్పులు చేశారా?**

నాని గారికి కథ చెప్పిన తర్వాత ఆయన ఎలాంటి మార్పులు చెప్పలేదు.. నేను మాత్రం కొన్ని

## 'హాయ్ నాన్న' గుడ్‌ఫ్యామిలీ మూవీ:



మార్పులు చేసుకున్నాను.. ప్రతి సీన్ విషయంలో చాలా కేర్ తీసుకున్నాను.

**నాని కథ ఓకే చేశారంటే కథలో చాలా బలం ఉండాలి.. మీకథలో బలం ఏమిటని భావిస్తున్నారు?**

నా ప్రధాన బలం ఎమోషన్.. తండ్రి కూతురు మధ్య అనుబంధం,.అలాగే మృణాల్ పాత్రలో ఉన్న బాండింగ్ ..అలాగే ఈ కథ అంతా దేనిపై ఆధారపడి వెళుతుందనేది కోర్‌స్ట్రెంత్.. ఆ ఎమోషన్ కారణంగా నాని గారు ఈ కథను ఒప్పుకున్నారని భావిస్తున్నాను..

**ట్రైలర్ చూస్తుంటే హాయ్ నాన్నలో సంతోషం సినిమా ఛాయలు కన్పించాయి? స్ఫూర్తి ఉందా?**

లేదండీ.. సంతోషం కంటే ముందు కుచ్ కుచ్ హోతాహై ఉంది. సింగిల్ ఫాదర్ మళ్లీ ప్రేమలో పడ్డాడని అనగానే ఈ సినమాలన్నీ గుర్తుకు వచ్చేస్తాయి. అయితే హాయ్ నాన్న మాత్రం కంప్లీట్ డిఫరెంట్‌గా ఉంటుంది.. ఇది ఫిక్షనల్ స్టోరీ... అయితే పూర్తిగా ఫిక్షన్ అని చెప్పలేం.. జీవితంలో సమాజంలో పరిశీలించిన అంశాలు ఇందులో ఉంటాయి.

**ఇపుడు వైలెన్స్, గన్స్,యాక్షన్ సినిమాలు వస్తున్నాయి.. ఇలాంటి తరుణంలో హాయ్ నాన్న తీసుకురావటం ఎలా అన్పించింది?**

హాయ్ నాన్న లాంటి క్లీన్ ఎంటర్‌టైనర్ చేయటానికి కారణం ఇదే. మనం చెప్పాల్సిన బలమైన ఎమోషన్ ఇదే.. ఇందులో డబుల్ మీనింగ్ డైలాగులు లేవు.. హింసలేదు.. ఇది చాలా క్లీన్.. ఎమోషనల్ ఫ్యామిలీ మూవీ... న్యూక్లియర్ ఫ్యామిలీ స్టోరీ... ఎమోషనల్‌గా మొద్దుబారుతున్న ఈ సమయంలో హాయ్ నాన్న లాంటి సినిమాలు రావాలి.

**మృణాల్ ఠాకూర్ చాయిస్ ఎవరిది?**

మృణాల్ ఠాకూర్ చాయిస్‌నాదే.. పాత్ర రాసినపుడే ఆమెను అనుకున్నాను.. మృణాల్ నటించిన తుఫాన్ చూశాను. అందులో ఆమె నటన చాలా నచ్చింది. హాయ్ నాన్న లో హీరోయిన్ పాత్రలోచాలా లేయర్స్ ఉంటాయి.. ఇందులో ఏడ్చే సన్నివేశాలు చాలా ఉన్నాయి.. అలా ఏడిస్తే కూడ ఎవరు అందంగా కన్పిస్తారని ఆలోచిస్తున్నపుడు నాకు మృణాల్ ఠాకూర్‌కన్పించింది.

**శ్రుతిహాస్ స్క్రీన్ స్పేస్ ఎలా ఉంటుంది? సర్‌ప్రైజ్‌లు ఉంటాయా?**

ఇందులో శ్రుతిహాసన్ గారికి పాత్రకు ఉండాల్సిన ప్రాధాన్యత ఉంటుంది. ఇప్పటి వరకైతే ఆ పాత్ర గురించి ఇంత మాత్రమే చెప్పాలి.. ఒకటిరెండు సర్‌ప్రైజ్ పాత్రలు ఉంటాయి.

**నిర్మాత సపోర్ట్ ఎలా ఉంది? వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌తోజర్నీ గురించి?;**

నిర్మాతలు చాలా గొప్పగా సపోర్ట్‌చేశారు.మోహన్, విజయేందర్‌గార్ల వంటి నిర్మాతలు దొరకటం చాలా ఆనందంగా ఉంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో జర్నీచాలా మెమోరబుల్. విజయేందర్‌రెడ్డిగారు నాకు బ్రదర్‌లాంటి వారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ మై హోం.

**భవిష్యత్‌లో ఎలాంటి కథలు చేయాలనుకుంటున్నారు? మీ బలం ఏంటి?**

కొన్ని కథలు ఉన్నాయి.. ఈసినిమా విడుదలైన తర్వాత కొంత సమయం తీసుకుని ఆలోచిస్తాను. నా బలం ఎమోషన్... కమర్షియల్ సినిమాల్లో కూడ ఎమోషనే కీలకం.

# 'మెమోరీస్' మ్యూజిక్ వీడియో



నారాయణ అండ్ కో చిత్రం తర్వాత యువనటుడు సుధాకర్ కోమాకుల మెమొరీస్ అనే బహు భాషా మ్యూజిక్ వీడియోతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సాంగ్‌ను సుధాకర్ తన సొంత బ్యానర్ ముఖ మీడియాలో నిర్మించారు.. యుఎస్‌ఏ లో శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో ఈ పాటన రియల్ వరల్డ్ ఫుటేజ్.. 2డి యాని మేషన్‌తో కలిపి చిత్రీకరించారు.. మెమొరీస్ వీడియో సాంగ్‌ను తెలుగు, తమిళ, మలయాళ,కన్నడ హిందీ భాషల్లో నిర్విత వైబ్స్ ఫ్యాన్సీ రేటుకు ఈ సాంగ్ రైట్స్‌ను సొంతం చేసుకోవటం విశేషం. వర్ధమాన ఫిలిం మేకర్ అన్వేష్ భాష్యం దర్శకత్వంలో ఈ సాంగ్ తెరకెక్కింది.. రుణ్ చంద్రశేఖర్ కంపోజ్ చేశారు. తెలుగులో ఈపాటకు రాహుల్ సిప్లిగంజ్ గాత్రం అందించగా, కన్నడలో వాసుకి వైభవం పాడారు. సుధాకర్ కోమాకుల నేతృత్వంలో నిర్మించిన ఈ సాంగ్ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసేవిధంగా ఉంది.

# బాక్సాఫీసు బ్లాస్ట్...

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్‌కపూర్ , దర్శకుడు సందీప్‌రెడ్డి వంగ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం యానిమల్.. అంచనాలకు తగ్గట్టుగా విడుదలైన మొదటిరోజు డీసెంట్ టాక్ సొంతం చేసుకుంది. మొత్తానికి బాక్సాఫీసువద్ద సాలిడ్ కలెక్షన్లు రాబట్టుకుంటోంది..తొలిరోజు 100 కోట్లకు పైగా కలెక్షన్స్ అందుకుంటుందని ముందుగానే హడావుడి కన్పించింది. అయితే అంతమించి



అన్నట్టు విడుదలైన రోజున ఈసినిమా కలెక్షన్లు రాబట్టటం విశేషం.. గతంలో ఎన్నడూలేని విధంగా రణబీర్‌కపూర్ సినిమా ఓపెనింగ్స్ అందుకుంది.దీంతో మరోవైపు సందీప్‌రెడ్డి రేంజ్ కూడ ఈసినిమా తో మరింత పెరిగిందని అంటున్నారు. అంతేకాదు అత్యధిక స్థాయిలో టాప్ కలెక్షన్లు అందుకున్న హీరోగా కూడరణబీర్ బాలీవుడ్ ఇండస్ట్రీలోఒక సెన్సేషన్ క్రియేట్ చేశారు. మొదటి రోజు యానిమల్ సినిమా ఊహించని స్థాయిలో 116 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ అందుకుందని మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు.దీంతో ఇందుకు సంబంధించిన వివరాలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి..

# సిల్క్‌స్మితగా చంద్రిక రవి

80,90 దశకంలో గ్లామరస్ తారగా సిల్క్‌స్మిత వెలుగొందారు. గ్లామరస్ పాత్రలు, పాటల్లో మెరిసిన ఆమె పీక్ పీరియడ్‌లో బిగ్గెస్ట్ క్రౌడ్ పుల్లర్‌గా అలరించారు.. సిల్క్ స్మిత అసలు పేరు వడ్లపాటి విజయలక్ష్మి.. ఆమె జయంతి పురస్కరించకుని సిల్క్‌స్మిత బయోపిక్‌ను దర్శకుడు జయరామ్ ప్రకటించారు. ఇటీవల వీరసింహారెడ్డి సినిమాలో స్పెషల్‌సాంగ్‌లో అలరించిన చంద్రిక రవి సిల్క్‌స్మిత క్యారెక్టర్ చేస్తున్నారు. ఎస్‌టిఆర్ఐ సినిమాస్ పై ఎస్‌బి విజయ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వి.మ హాస్ట్రీ అమృతరాజ్ సమర్పిస్తున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో ఈ ప్రాజెక్టును ప్రకటిం చటమే కాకుండా మేకర్స్ చంద్రిక రవి పాత్రను సిల్క్‌స్మితగా పరిచయం చేశారు.. ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో అచ్చం సిల్క్‌స్మిత లాగే కన్పించారు. చీర ధరించి, నుదుటిపై బిందీ, సొగసైన కళ్లతో గోళ్ల



కొరుకుతూ ప్రజెంట్ చేసిన లుక్‌లో సిల్క్‌స్మితగా ప్రేక్షకులను మురిపించారు. సిల్క్‌స్మిత కుటుంబ సభ్యుల ఆశీర్వాదంతో మేకర్స్ సిల్క్‌స్మిత ' ది అన్‌బోల్డ్ స్టోరీ' ని ప్రపంచానికి చెప్పనున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

# జోష్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం

సినీ, సామాజిక ప్రతిభకు జోష్ ఎక్సలెన్స్ అవార్డులు పట్టంకడుతున్నాయి. తెలుగు ఫిల్మ్‌ఛాంబర్‌లో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు.. తొమ్మిదేళ్లుగా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెయ్యని ఈ అవార్డుల వేడుక ఎంతోమంది కళాకారులను ప్రోత్సహిస్తూ సంజోష్




తగరం చేస్తున్నందుకు గర్వించదగ్గ విషయం అన్నారు.. కార్యక్రమంలో తెలుగు ఫిల్మ్‌ఛాంబర్ వైస్ ప్రెసిడెంట్ ముత్యాల రామదాసు, హీరోయిన్ నేహా, జోష్ అవార్డ్స్ ఎక్సలెన్స్ అధినేత సంజోష్ తగరం మాట్లాడారు. కార్యక్రమంలో జర్నలిస్టు దయ్యాల అశోక్, ప్రొడ్యూసర్ ముస ఆలీఖాన్, సోషల్ వర్కర్ శ్రీవేణి, సీనియర్‌నటుడు దొరస్వామి, మైఖేల్ సిద్ధు, సోషల్ వర్కర్ జ్యోతి, నంబూరి లక్ష్మీకుమారి, సంతోషిన చక్ర తులసి తదితరులు పాల్గొన్నారు.

# అందాల ఐశ్వర్యం



దక్షిణాది బ్యూటీ ఐశ్వర్యమీనన్ నటనతోపాటు, అందంతో ప్రేక్షకులను చేరువైంది.. తెలుగులో చాలా కాలంగా ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. ఇటీవల నిఖిల్‌కు జోడీగా స్పై అనే మూవీ నటించింది.. అభినయం, అందంతో ప్రేక్షకులకు కనువిందుచేసింది. హీరోయిన్‌గా సినిమా లతో బిజీగాఉన్నప్పటికీ సోషల్‌మీడియాలో కాస్తంతా యాక్టివ్‌గానే ఉంటుందనే సంగతి తెలిసిందే. తాజాగా ఆమె ఒక తమిళ వెబ్‌సిరీస్‌లోకూడ నటించి అభిమానులకు సర్‌ప్రైజ్‌అందించింది. సోషల్ మీడియాలో అందాల విందు వడ్డించేస్తూనే ఉంది. అంతేకాదు అందంగా కన్పించేందుకు స్కిన్‌షో చేయటం ఈభామకు మాత్రమే చెల్లింది. తాజాగా మరోసారిఅందాలను ఆరబోస్తూ కుర్రకారుకు కనువిందు చేసింది.. పొట్టి స్కర్ట్‌లో జలకాలాడుతూ ఫొటోలకు ఫోజులిచ్చింది. ఇక అభిమానులు ఊరు కుంటారా?.. సముద్రం అందాలతో పోలిస్తే అమ్మడి అందం మరింత ఎక్కువగా ఉందంటూ కామెంట్లు పెట్టటం మొద లెట్టారు. కెరీర్ పరంగా చూస్తే మల యాళంలో ఒక సినిమా, తమిళ,తెలుగు ఫిల్మ్‌మేకర్స్‌తో కొన్ని ప్రాజెక్టులు చర్చల దశలోఉన్నాయని తెలిసింది.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం



ఆముదాలవలస, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకే సాధ్యమవుతుందని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోర గోవిందరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సంపతిరావు మురళిరావు అన్నారు. శనివారం పురపాలక సంఘం పరిధి 20వ వార్డు వెంగళరావు కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని యువతకు ఉపాధి లేక వలస పోవల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కార్పొరేషన్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. స్థానిక సంస్థలకు వచ్చే కేంద్ర నిధులు దారి మళ్లించడంతో స్థానిక ప్రగతి నిలిచిపోయిందని, మంత్రులు ఎమ్మెల్యేలు మాటలే తప్పా పని కనిపించడం లేదని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీకి అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బ్రోచర్లును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రెడ్డి గౌరీ, నాయకులు రెడ్డి రాంబాబు, గడ్డపు రమణ, స్థానికులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం అందరి కోసం : ఏపిఎం

ఆముదాలవలస, డిసెంబర్ 2, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతంలో యువత సెల్‌ఫోన్‌లకు, చెడు వ్యసనాలకు బానిస కాకుండా శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఐదు స్థాయిలలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం 15 ఏళ్లు పూర్తయిన అందరి కోసమని వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కూర్మారావు తెలిపారు. శనివారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమంలో పురుషులతో పాటు మహిళలు కూడా ఎక్కువస్థాయిలో తమ పేర్లు స్థానిక సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘ సభ్యుల పిల్లలందరినీ క్రీడా స్ఫూర్తితో ఎక్కువ మందిని భాగస్వాములుగా చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో విజేతలను మండలస్థాయిలో, మండలస్థాయిలో విజేతలను నియోజకవర్గ స్థాయిలో, నియోజకవర్గస్థాయి విజేతలను రాష్ట్రస్థాయిలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. మండల సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, క్లస్టర్ కోఆర్డినేటర్లు, విఓఏలు, గ్రామ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి : తహాశీల్దార్ సరోజిని



మెళియాపుట్టు,, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మీచాంగు తుఫాను సమీపిస్తున్న తరుణంలో ప్రస్తుతం రైతులు కోతను వాయిదా వేసుకోవాలని సూచించారు. 3, 4, 5 తేదీల్లో అధికంగా వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. అలాగే వరి కోతలు కోసినవారు వరి చేలును జాగ్రత్తగా కుప్పలు కట్టి టార్పాలిన్లు కప్పుకోవాలని తెలిపారు. నూర్పిడి చేసిన ధాన్యాన్ని సురక్షితమైన ఎత్తయిన ప్రదేశాల్లో నిల్వ చేసి టార్పాలిన్లు కప్పుకోవాలని రైతులకు తెలిపారు. ఈసందర్భంగా పట్టుపురం, శాఖారాపురం రైతుల కళ్లాల వద్ద నూర్పిడి చేసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి దానకర్ణుడు, వ్యవసాయ సహాయకులు శరత్ జయలక్ష్మి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఐఐఎఫ్ఎల్ సమస్తా బాండ్ల ద్వారా రూ.వెయ్యి కోట్లు సమీకరణ

### సంవత్సరానికి 10.50 శాతం వరకు రిటర్న్ ఆఫర్లు

సరుబుజ్జిలి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ఇండియాలో అతిపెద్ద నాన్ బ్యాంకింగ్ మైక్రో ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ వ్యాపార వృద్ధి, మూలధన వృద్ధి కోసం తన తొలి పబ్లిక్ ఇష్యూ సెక్యూర్డ్ బాండ్ల ద్వారా రూ.వెయ్యి కోట్లు వరకు సమీకరించనుంది. బాండ్లు 10.50 శాతం వరకు, అధిక స్థాయి భద్రతను అందిస్తాయి. ఇష్యూ డిసెంబర్ 4, 2023న ప్రారంభం కానుంది. డిసెంబర్ 15, 2023న ముగియనుంది. ఐఐఎఫ్ఎల్ సమస్తా అనేది ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్‌లో ఒక భాగం. ఇది రూ.73,066 కోట్ల నిర్వహణలో ఉన్న రుణ ఆస్తులతో ఇండియాలో అతిపెద్ద రిటైల్-కేంద్రీకృత ఎన్బీఎఫ్సీలలో ఒకటి.

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలంటూ ఆదేశాలు



కొత్తూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్దేశించిన ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని స్థానిక మండల పరిషత్ అధికారిణి ఎం.పావని ఆదేశాలు జారీ చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో జరిగిన అత్యవసర సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 1 నుంచి 2024 జనవరి 31 నాటికి 60 రోజుల్లో జిల్లాలో 15,600 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉండగా మండలంలో 347 ఇళ్లు త్వరితగతిన టార్గెట్ ప్రాప్తికి పూర్తి చేయాలని అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించినట్లు తెలిసింది. సమీక్షా సమావేశంలో మండల హౌసింగ్ ఏఈ గణేష్ నిర్మాణాలు వేగవంతానికి అవసరమైన సూచనలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అందజేశారు. కొత్తూరు ఎంపీడీఓ ఎం.పావని, హౌసింగ్ ఏఈ గణేష్‌లతో సహా మండలానికి చెందిన సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

## స్పెషల్ క్యాంపెయిన్‌డే తనిఖీల్లో జిల్లా జాయింట్ కలెక్టర్



ఆముదాలవలస, డిసెంబర్ 2, ప్రభాతవార్త

జిల్లా మరియు నియోజకవర్గం స్థాయిలో జరిగిన రాజకీయ పార్టీల సమావేశంలో వచ్చిన ఫిర్యాదులపై మరియు స్పెషల్ క్యాంపెయిన్‌డే తనిఖీలో భాగంగా శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ఆమదాలవలస మండలంలో గల పోలింగ్ కేంద్రం 4 (రామచంద్రాపురం), 5 (పొన్నంపేట), 11 (దన్నానపేట) మరియు బూర్జ మండలం పోలింగ్ కేంద్రం 216 (కొండపేట) తనిఖీ చేశారు. ఫిర్యాదులపై సమగ్ర విచారణలో భాగంగా డబుల్ ఓట్లు వుంటే తప్పకుండా ఓటరు అనుమతి తీసుకుని ఒక ఓటు తొలగించాలని, నమోదు కాని అర్హులు గల యువతి యువకులకు ఓటరులుగా నమోదు చేయాలని, చనిపోయిన ఓటర్లు ఎవరైనా ఉంటే తొలగించాలని బిఎల్‌ఓలకు సూచనలు ఇచ్చారు.

## ఆసుపత్రి వద్దకే పెన్షన్ పంపిణీ... మానవత్వం చాటిన వాలంటీరు



సంతబొమ్మాళి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

అసలే పేదరికం దీనికి తోడు అనారోగ్యం, కదల్లేని స్థితిలో ఆసుపత్రిలో ఉన్న లబ్ధిదారునికి సొంత ఖర్చులతో జిల్లా కేంద్రం వెళ్లి పింఛను ఇచ్చి మానవత్వం చాటారు. సంతబొమ్మాళి పంచాయతీ వెంకటాపురం గ్రామానికి చెందిన కొర్రాయి చిట్టమ్మ పక్షవాతంతో బాధపడుతూ చికిత్స కోసం శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక వాలంటీర్ కర్రి లక్ష్మణరావు, తోటి వాలంటీర్ గున్న దినేష్‌తో కలిసి 50కిలోమీటర్లు దూరంలో ఉన్న ఆసుపత్రికి వెళ్లి ఆమెకు పింఛను అందించాడు. గ్రామంలో లేకపోయినా ఇంత దూరం వచ్చి ఈ సమయంలో పింఛను అందించడంతో బాధితురాలుతో పాటు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. వాలంటీర్ చేసిన పనికి సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## సచివాలయాలు తనిఖీ చేసిన డిడిఓ



సంతబొమ్మాళి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలో భావనపాడు, నౌపడ-2 సచివాలయాలను డిడిఓ అలివేలు మంగమ్మ శనివారం తనిఖీ చేశారు. రికార్డులను సచివాలయ యాప్‌లను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. సమయపాలన పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల బూత్‌లను పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించగా డిడిఓ నౌపడ పంచాయతీ సెక్రటరీ రవి గైర్హాజరు కావడం గమనించారు. పంచాయతీ కార్యదర్శి రవి ఎటువంటి సెలవు ధరఖాస్తు పెట్టకుండానే అనుమతులు తీసుకోకుండానే గైర్హాజరైనట్లుగా ఆమె పరిశీలించారు. వివరాలు తెలుసుకునేందుకు ఫోను చేసినా పంచాయతీ కార్యదర్శి రవి స్పందించలేదని ఆమె తెలిపారు. ఈఓపిఆర్‌డి గోపాలరావు పత్రిక బృందం వివరణ కోరగా నౌపడ డిడిఓ రవి తనకు ఎటువంటి సమాచారం లేదని, ఎటువంటి అనుమతులు తీసుకోలేదని ఆయన తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులలో పెడతామన్నారు. ఈ కార ్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మిచింగ్ తుఫాన్ ప్రభావంతో ముందస్తు చర్యలు

రాజాం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ముంచుకొస్తున్న మిచుంగ్ తుపాన్ ప్రభావంతో మండల పరిధిలో ఉన ్న అన్ని గ్రామాలు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ఉండేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తు చర్యలు చేపడుతున్నామంటూ స్థానిక రెవెన్యూ అధికారులు తెలిపారు. మండలంలో ఉన్న అన్ని సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేసామని, హెల్ప్ లైన్ నెంబర్లు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామని రాజాం తహాశీల్దార్ రాజు తెలిపారు.

## మండలంలో ఓటర్ వెరిఫికేషన్



సంతకవిటి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలో సంతకవిటి, వాసుదేవపట్నం, గొల్లవలస, కాకరాపల్లి, మందరాడ, వాల్తేరు, గరికపాడు, మండకురిటి తదితర గ్రామాల్లో శనివారం బూత్ ఇన్‌చార్జ్‌లు ఓటర్ వెరిఫికేషన్ చేశారు. పెళ్లయిన వాళ్లని, చనిపోయిన వాళ్లని ఓటరు లిస్ట్ నుంచి తొలగించడం జరిగింది. చనిపోయిన వారి లిస్టు ప్రతి గ్రామ సచివాలయం సెక్రటరీకి లిస్ట్ ఇవ్వడం జరిగింది. అలాగే డబుల్ ఎంట్రీ ఓటర్లను తొలగించడం జరిగింది. ప్రతి పంచాయతీలో చనిపోయిన వారిని తొలగించాలని మండల అధ్యక్షుడు గట్టు భాను సూచించడం జరిగింది.

## సజావుగా కుంబిడి యాత్ర జరిగేందుకు సన్నాహాలు

### 30మంది పోలీసులతో బందోబస్తు -కుంబిడి గ్రామాన్ని సందర్శించిన డీఎస్పీ



వీరఘట్టం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

వీరఘట్టం మండలంలోని గిరిజన గ్రామమైన కుంబిడి ఇచ్ఛాపురంలో ఎండల మల్లికార్జునస్వామి ఆలయంలో కార్తీకమాసంలో మూడో సోమవారం జరిగే కుంబిడి యాత్రను ప్రశాంతంగా జరిపించేందుకు సన్నాహాలు చేసినట్లు పాలకొండ డిఎస్పీ జీవి కృష్ణారావు విలేకర్లకు తెలిపారు. ఆయన శనివారం కుంబిడి గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా మాట్లాడారు. ఈ యాత్రకు 30మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. యాత్రకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు నిఘా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ యాత్రకు ప్రజలు కూడా పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. యాత్రలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. డిఎస్పితో వీరఘట్టం ఎస్సై ఎం.వి.రమణ, సిబ్బంది ఉన్నారు.

## గిరిజన గూడల్లో బాబు ష్యూరిటీ ... భవిష్యత్తు గ్యారెంటీ



వీరఘట్టం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని రాయిమాను గూడ, ఏలిసిపురం గిరిజన గూడల్లో శనివారం పాలకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ అంశాలను వివరిస్తూ ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబునాయుడు రావల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర పరిస్థితులను అధ్యయనం చేస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడేనని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడుని గెలిపించుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన సక్రమార్గంలో ఉండాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా మళ్లీ రావాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి డర్రు సుందరరావు, కూరంగి అప్పారావు, కూరంగి నాగేష్, కొండగొర్రి చక్కయ్య, సోమేష్, కేశవ, పువ్వుల సోములు, ఆరిక ధర్మారావు, పువ్వుల రామకృష్ణ, పువ్వుల నీలయ్య, బిడ్డిక నారాయణ, మండంగి శ్రీను, పువ్వుల బలరాం, ఆరిక రవణమ్మ, మండల ముఖ్య నాయకులు, గ్రామపెద్దలు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఎల్ఓలు విధులను సక్రమంగా నిర్వహించాలి

### పలువురికి షోకాజ్ నోటీసులు : ఐటిడిఎ పీఓ కల్పనాకుమారి



వీరఘట్టం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

బిఎల్‌ఓలు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని ఐటిడిఎ పీఓ కల్పనాకుమారి అన్నారు. శనివారం వీరఘట్టం మండలంలోని పలు పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. తలవరం గ్రామంలోని 280, 281, 282 పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో నిర్లక్ష్యంగా విధులను నిర్వహిస్తున్న ముగ్గురు బిఎల్‌ఓలు భీమన్నదొర, వసుధ, నారాయణరావు లకు సూపర్‌వైజర్‌లకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. అనంతరం బొడ్లపాడులోని 271 పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. అక్కడి బిఎల్‌ఓ, సూపర్‌వైజర్‌ల విధులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వారిద్దరికీ షోకాజ్ నోటీసు జారీ చేశారు.

## ముందస్తుగా 32 టన్నుల ధాన్యం కొనుగోలు



వీరఘట్టం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

కలెక్టర్ ఆదేశాల మేరకు తుపాన్ ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలోని తెట్టంగి గ్రామంలో శనివారం కొనుగోలుకు సిద్ధంగా ఉన్న 32 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు మండల వ్యవసాయాధికారి జె. సౌజన్య విలేకర్లకు తెలిపారు. ఈ ధాన్యం కొనుగోలుకు వీరఘట్టం మండల ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు జెండా ఊపి ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, తెట్టంగి గ్రామ సర్పంచ్ అలజంగి విజయమ్మ, ఉపసర్పంచ్ పొట్నూరు పరిశినాయుడు, ఎంపీటీసీ సతివాడ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

రేగిడి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలో గల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక వ్యవసాయ అధికారి జి.మురళీకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈ నెల 4, 5 6 తేదీల్లో రానున్న తుపాను నేపథ్యంలో అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలో గల రైతులను అప్రమత్తం చేయడం జరిగిందని వ్యవసాయాధికారి జి.మురళీకృష్ణ తెలిపారు. ఈ నెల 4, 5, 6 తేదీల్లో తుపాను కారణంగా రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలని తెలిపారు. వరిచేను కుప్పలపై టార్పలిన్లు కప్పుకోవాలని రైతులకు సూచించారు. కోసిన వరిన కుప్పలుగా పెట్టుకోవాలని తెలిపారు. మండలంలో గల అన్ని సచివాలయాల వ్యవసాయ సిబ్బందికి అప్రమత్తంగా ఉండి రైతులకు రానున్న తుపాను నేపథ్యంలో అప్రమత్తం చేయాలని అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయాధికారి మురళీకృష్ణతో పాటు సిబ్బంది ఉన్నారు.

## ప్రాణాలైన ఇస్తాం గ్రానైట్ తవ్వితే ఒప్పుకోం : సిపిఐ నాయకులు



కంచిలి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

గిరిజనుల కోసం ప్రాణాలైనా ఇస్తాం గాని గ్రానైట్ పేరిట కొండలను తవ్వితే ఒప్పుకోమని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సాలిన నారాయణస్వామి అన్నారు. శనివారం కంచిలి మండలం నువాగడ పంచాయతీ పరిధిలో గ్రానైట్ కోసం కొండ తవ్వకాలను అడ్డుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ గిరిజన గ్రామాల్లో ప్రజలు వ్యవసాయం చేసుకుంటూ జీవితాన్ని గడుపుకుంటున్నారని, కొంత మంది గ్రానైట్ తవ్వకాల కోసం ఈప్రాంతంలో కొండలను తవ్వకాలు జరిపితే మాత్రం సహించేది లేదని అన్నారు. అవసరమైతే ప్రాణాలను సైతం త్యాగం చేస్తామని అన్నారు. ఈ కొండల్లో గల విలువైన వస్తు సంపదతో తామంతా జీవనం సాగిస్తున్నామని, అలాగే ఈ కొండల్లో అంతరించిపోతున్న అటవీ జంతువులు ఉంటున్నాయని అన్నారు. నిత్యం ఎన్నో వింత పక్షులు ఈ కొండల్లో నివాసం ఉంటున్నాయని చెప్పారు. గ్రానైట్ తవ్వకాలు జరిపితే వృక్ష సంపదతో పాటు జంతువులు హరించి పోతాయని అలాగే చుట్టుప్రక్కల ప్రాంతాల్లో పంట పొలాలు నాశనమైపోతాయని అన్నారు. దీంతో పాటు ఎఐవైఎస్ మండల నాయకుడు ఐనింటి లోకనాథం, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమం కోసం భారత్ వికసిత్ సంకత్ప యాత్ర



సోంపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త

సోంపేట మండలం బారువ పంచాయతీ పరిధిలో జరిగిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర సందర్భంగా పలాసపురం క్లస్టర్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ రైతు కాళిదాసు తాను ఆచరించిన పద్ధతులతో మేలైన దిగుబడులు, ఆరోగ్యకరమైన ఆహారం పొందడంతో పాటు నేలతల్లి ఆరోగ్యం కాపాడటం కోసం నావంతు సాయం చేస్తానని నా తోటి రైతులకు ఇందులో భాగస్వామ్యం చేస్తానని తెలిపారు. ఎంఎఓ ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకతను వివరించారు. యూనిట్ ఇన్‌చార్జ్ మాట్లాడుతూ భూతాపం పెరుగుటకు వాతావరణంలో మార్పుల ప్రభావం, వ్యవసాయం, ఆరోగ్యంపై తీవ్ర నష్టం కలిగించే అవకాశం ఉంది. అదే విధంగా రైతు సంక్షోభం, పర్యావరణ సంక్షోభం, నేల సేంద్రియ కర్బనం కోల్పోవడం, అడవులు నరికివేత, మితిమీరిన వాయు కాలుష్యం అన్నింటికి కూడా ప్రకృతి వ్యవసాయం వలన మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, కుమారి, స్వాతి, మహేష్, జయలక్ష్మి, మహిళా సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## కొత్తలింగూడుకు పాఠశాల భవనం మంజూరు చేయండి : జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి



సంతబొమ్మాళి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం కొత్తలింగూడు ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుందని, కొత్త భవనం మంజూరుకు చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి శనివారం జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ పాఠశాల భవనం పెచ్చులూడుతూ ప్రమాదకరంగా మారిందని, అనేకసార్లు పెచ్చులూడి విద్యార్థులపై పడ్డాయని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి పాఠశాల భవనం నిర్మించాలని ఆయన కోరారు.



# శ్రీకాకుళం వార్త

25

## అచ్చెన్నాయుడు హయాంలోనే టెక్కలి అభివృద్ధి

కోటబొమ్మాళి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గంలో 2014 నుంచి 2019 వరకు జరిగిన అభివృద్ధి టెక్కలి నియోజకవర్గం ప్రజలతో పాటు జిల్లాలోని ప్రతి వ్యక్తికి తెలుసునని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. టెక్కలిలోని ఆర్‌డిఓ కార్యాలయం, రైల్వేగేటు నుంచి అంబేద్కర్ జంక్షన్ మెయిన్ స్ట్రీట్ మెళియాపుట్టి రహదారి అలాగే అంబేద్కర్ జంక్షన్ నుంచి ఇందిరాగాంధీ జంక్షన్ రహదారి, జగతిమెట్ట నుంచి పాత జాతీయ రహదారిని నాలుగు వరుసల రహదారితో పాటు ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం, జాతీయ రహదారికి ఆనుకుని సమగ్ర తాగునీటి ప్రాజెక్టు, రైతు బజారు, చేపల బజారు, ఇండోర్ స్టేడియం, అంబేద్కర్ కాంస్య విగ్రహం, పార్కు అభివృద్ధి, అంబేద్కర్ భవన్, ఎన్‌టిఆర్, ఎర్రన్నాయుడు పార్కులు, జిల్లా ఆసుపత్రి మరియు ప్రతి వీధికి సిమెంట్ రోడ్డుతో టెక్కలి గణనీయమైన అభివృద్ధి చెందిందని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ఈ విషయం టెక్కలి ప్రజలు గుర్తు చేసుకుని ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2014లో వచ్చిన హుదూద్ తుపాన్ కారణంగా నిరాశ్రయులైన వారి కోసం వివిధ రహదారులు విస్తరణలో వసతి కోల్పోయిన వారి కోసం స్వదేశీ మత్స్యకారులకు టెక్కలిలో కంద్రవీధిలో ఉన్న ఎంతో మంది నిరాశ్రయుల కోసం టెక్కలిలో 192, సంతబొమ్మాళిలో 176, కోటబొమ్మాళిలో 192 మొత్తం 560 హుదూద్ గృహాలు అప్పట్లో అక్రమార్కుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను సేకరించి యుద్ధప్రాతిపదికన గృహాలను నిర్మించడం జరిగిందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. నిజమైన నిరాశ్రయులను అప్పటి జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓ, రోడ్లు భవనాల అధికారులు, రెవెన్యూ,పంచాయతీ యంత్రాంగం, సంయుక్తంగా విచారణ జరిపి జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. నేడు ఆ జాబితాను పక్కన పెట్టి వారి అనుచరులకు, పార్టీ కార్యకర్తలకు లక్షల్లో అమ్ముకుని అవినీతికి పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు.

## పిహెచ్‌సిని ఆకస్మిక సందర్శన



కోటబొమ్మాళి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని తిలారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డెప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఎం.ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రుల్లో అమలవుతున్న వివిధ జాతీయ కార్యక్రమాలు అమలు తీరును పరిశీలించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధులు ఆసుపత్రి అభివృద్ధికి ఖర్చు చేయాలని ఆదేశించారు. పర్యవేక్షణ సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ గ్రామస్థాయి సిబ్బందికి సూచనలు ఇవ్వాలని ప్రభుత్వం ప్రతిపాదించిన లక్ష్యాలను అమలయ్యేలా సిబ్బంది పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించిన పలు రికార్డులు, వైద్యపరికరాలు, మందులు, శానిటేజర్ అంశాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మినీష, డెప్యూటీ పారామెడికల్ అధికారి వాన సురేష్, సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఓటర్ల జాబితా సమగ్ర పరిశీలన



కోటబొమ్మాళి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో శనివారం జరిగిన ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమంలో భాగంలో అధికారులు ఆయా బూత్‌లలో బిఎల్‌ఓలు సంబంధిత పార్టీ ప్రతినిధులతో సమగ్ర పరిశీలన నిర్వహించారు. కోటబొమ్మాళిలో బూత్ నెంబరు 306లో సిఎస్‌డిటి రాము హాజరయ్యారు. కొత్తవి 15 వరకు నమోదు కాగా వేరే గ్రామాలకు వలస వెళ్లిన వారిని గుర్తించారు. బిఎల్‌ఓ ఉపేంద్ర,పార్టీ ప్రతినిధి ఉన్నారు. అలాగే కిష్టిపురం పంచాయతీ బలరాంపురం 253 బూత్‌లో ఓటర్ల జాబితా ఫోటోల మార్పులు, అక్షరదోషాలు బిఎల్‌ఓతో అక్కడ ప్రతినిధులు పాల్గొని మార్పులు చేపట్టారు. బూత్ నెంబరు 252లో సమగ్ర పరిశీలన జరిగింది

## పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసిన జిల్లా కోశాధికారి లోతుగెడ్డ

### 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి : లోతుగెడ్డ



కొత్తూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో వైఎస్సార్ పార్టీ గెలుపునకు తన వంతు ప్రచారాన్ని వైకాపా జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ముమ్మరం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం మండల కేంద్రమైన కొత్తూరులోని తన స్వగృహమందు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్‌తో వైఎస్సార్ సీపీ పార్టీ తరపున చేయబోయే కార్యక్రమాలు గురించి చర్చలు జరిపి పార్టీ కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు. టీడీపీ దుష్ప్రచారాలను బలంగా వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో నాయకులకు తప్పుడు ఓట్లు ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని సూచిస్తూ 18 ఏళ్లు నిండిన వారి కొత్త ఓట్లు చేర్పించడానికి ఇదే చివరి అవకాశం అని ఆయన తెలిపారు. జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు కొత్తూరు మాజీ సర్పంచ్ లోతుగెడ్డ తాతబాబు, వైఎస్సార్ సీపీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు కొంచాడ వెంకటరమణ, బోర సింహాద్రినాయుడు, శిమ్మ మధు, వలురౌతు ఆఫీస్‌రావు, అగతముడి రంజిత్, సవర రామకృష్ణ, సవర ఫల్గుణరావు, సవర మల్లేష్, పుచ్చ అప్పారావు, సనపల కోటేశ్వర రావు, కోయిలాపు శ్రీనివాసరావు, పొడ్డిని సింహాచలం, బిల్లింగి సంజీవరావు, అగతముడి నాగేశ్వ రరావు, కర్లెమ్మ మాజీ సర్పంచ్‌లు పడాల వెంకటకృష్ణ, కొండాన రామకృష్ణ, వమ్మరవిల్లి శ్రీను, కరణం మాధవ రావు, దారపు రామకృష్ణ, కూన అర్జునరావు, పప్పల లక్ష్మినారాయణ, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

## మహిళా రైతు సేద్యంలో ప్రకృతి వ్యవసాయ పంటకోత ప్రయోగం



సంతబొమ్మాళి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరుకు చెందిన చోడవరపు రవణమ్మ అనే మహిళా రైతు సేద్యంలో ప్రకృతి వ్యవసాయ పంట కోత ప్రయోగం జరిపినట్లు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది వరకు ఆర్‌జిఎల్ (2537) విత్తనాలను విత్తనబంతులుగా తయారుచేసి నేరుగా భూమిలో విత్తనాలు వేసుకోవడం జరిగిందన్నారు. ఈ పంటలో 50 కేజీలు ఘనజీవామృతం, నవధాన్యాలు వేసు కుని ద్రవ జీవా మృతం నాలుగు సార్లు, గట్ల చుట్టూ కంది, బంతి కూర గాయలు వేసుకుని ఎటువంటి రసాయనిక ఎరువులు, పురుగు మందులు లేకుండా సేద్యం చేయడం జరిగిందన్నారు. విత్తన బంతులు తయారు చేసి నేరుగా విత్తనాలు వేసుకునే విధానం ఇదే మొదటిసారని వచ్చే సంవత్సరానికి ఈ దిగుబడిని ఉదారించుకుని రైతులతో వేయించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఎంటి సూర్య నారాయణ తెల్పగా చేశారు. ఎంటి సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు రవణమ్మ, శ్రీలత, ఫార్మర్ సైంటిస్ట్ సుభాషిణిలతో పాటు పలువురు రైతులు హాజరయ్యారు.


**పబ్లిక్ నోటీసు**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు అథారిటీ (SEIAA), విజయనగరం జిల్లా, మెరకముడిదాం మండలం గరుగుబిల్లి గ్రామంలోని సర్వే నెం.1 లోని ముదునూరి ప్రదీప్ వర్మ గారికి ప్రతిపాదిత క్వార్ట్ జైట్ క్వారీకి పర్యావరణ అనుమతులు తేదీ. 29.11.2023 న మంజూరు చేసినది. సదరు అనుమతులు ఈ.సి ఐ.డి నెం. EC23B001 AP198188 ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ వెబ్సైట్ "environmentclearance.nic.in" లో అందుబాటులో ఉంది.

**పబ్లిక్ నోటీసు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు అథారిటీ (SEIAA), విజయనగరం జిల్లా, మెరకముడిదాం మండలం, భీమవరం గ్రామంలోని సర్వే నెం.127 లో శ్రీ రుద్రరాజు విజయ రాజు గారికి ప్రతిపాదిత క్వార్ట్ జైట్ క్వారీకి పర్యావరణ అనుమతులు తేదీ. 29.11.2023 న మంజూరు చేసినది. సదరు అనుమతులు ఈ.సి ఐ.డి నెం. EC23B001 AP156515 ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ వెబ్సైట్ "environmentclearance.nic.in" లో అందుబాటులోఉంది.

03-12Pg10exB:Layout 1 1/1/02 5:53 AM Page 1



# ప్రొటీస్‌తో సిరీస్‌కు షమీ డౌటే!




**ముంబయి:** దక్షిణాఫ్రికాతో టూర్‌కువెళుతున్న టీమిండియాలో స్టార్ పేసర్‌మహ్మద్ షమీ దూరం అవుతుండటంతో భారత జట్టుకు షాక్ తగిలిందనే చెప్పాలి. టెస్ట్ సిరీస్‌కు మాత్రమే ఎంపికయినషమీ ప్రస్తుతం చీలమండ గాయంతో బాధపడుతున్నాడు. ప్రస్తుతం ఆతడు ముంబయిలోని స్పోర్ట్స్ ఆరోథపెడిక్ స్పెషలిస్టువద్ద చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం. దక్షిణాఫ్రికాతో టీమిండియా రెండు టెస్టులు ఆడనుండగా తొలిమ్యాచ్ ఈనెల 26న ప్రారంభం అవుతుంది. ఈ బాక్సింగ్‌డే టెస్ట్‌కు షమీ అందుబాటులో ఉండటం అనుమానంగా మారింది. ఈ సిరీస్‌కు 16 మంది సభ్యులతోకూడిన జట్టును అజిత్ అగార్కరఖ్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ ప్రకటించింది. బిసిసిఐ ప్రకటనలోనే మహ్మద్‌షమీ ఫిట్‌నెస్ అంశం ప్రస్తావించింది. ఆతడు పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తేనే మ్యాచ్ ఆడతాడని కూడా ప్రకటించింది. అయితే చీలమండ గాయం మైదానంలో అయింది కాదని కొన్నాళ్లుగా చీలమండలో పెరిగిన గాయం స్పోర్ట్స్ ఆర్తోను కలిసేందుకు షమీ ముంబయికి వచ్చాడు. చికిత్స తర్వాత నేరుగా ఎన్సీయేకు వెళ్లి రీహ్యాబిలిటేషన్ తీసుకుంటున్నాడని కొందరు చెపుతున్నారు. బాక్సింగ్‌డే టెస్ట్ సమయానికి కోలుకోకపోతే సెలక్టర్లు ఆతడిని జట్టునుంచి తప్పించక తప్పదు. అందువల్లనే పరిమిత ఓవర్ల సిరీస్‌కు షమీని ఎంపికచేయలేదు. వన్డే ప్రపంచకప్‌లో 24 వికెట్లు తీసిన షమీ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇక దక్షిణాఫ్రికాకు భారత్ టీమ్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్; రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్‌కిషన్, కెఎల్‌రాహుల్; రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహనమద్ సిరాజ్, ముఖేష్‌కుమార్; మహనమద్ షమీ, జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణలుంటారు.

# మహిళా ప్రీమియర్‌లీగ్‌కు సర్వంసిద్ధం

## వేలానికి 30 స్లాట్లు

## 165 మంది పేర్లనమోదు

**న్యూఢిల్లీ:** టాటా మహిళాప్రీమియర్‌లీగ్ రెండో ఎడిషన్ వేలానికి సంబంధించి జాబితాలను విడుదలయ్యాయి. మొత్తం 165 మంది క్రికెటర్లు తమ పేరు నమోదుచేసుకున్నారు. ఈనెల 9న ముంబయి వేదికగా ఈ వేలం జరుగుతుంది. మొత్తం 165 మందిలో 104 మంది భారత క్రికెటర్లు కాగా 61 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. మరో 15 మంది అసోసియేట్ దేశాలనుంచి కూడా తమ పేర్లు నమోదుచేసుకున్నారు. అయితే 56 మంది మాత్రమే క్యాప్డ్ ప్లేయర్లు అయితే 109 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు ఉన్నారు. జాతీయ జట్టు తరపున ఆడినవారిని క్యాప్డ్‌ప్లేయర్లు, నేషనల్ టీమ్‌కు ఆడనివారిని అన్‌క్యాప్డ్‌గా పరిగణిసానతరు ఐదు ఫ్రాంచైజీ జట్లు వేలంలో పాల్గొంటాయి. 30 స్లాట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. వీటిలోనూ 9 స్లాట్లుఓవర్సీస్ ప్లేయర్లవే. ఢిల్లీకేపిటల్స్ మూడు స్లాట్లకోసం 2.25 కోట్లు, గుజరాత్ జైయింట్స్ పది స్లాట్లకోసం 5.95 కోట్లు, ముంబయి ఇండియన్స్ ఐదు స్లాట్లకోసం 2.1 కోట్లు, ఆర్సీబీ ఏడు స్లాట్లకోసం 3.35 కోట్లు, యూపి వారియర్స్ ఐదు స్లాట్లకోసం నాలుగు కోట్లను వెచ్చించనున్నాయి. దీంద్రా డాటిన్, కిమ్ గార్త్ అత్యధికంగా రూ.50 లక్షలతో వేలంలోకి వస్తున్నారు. గత ఏడాది డాటిన్‌ను 60 లక్షలకు గుజరాత్ కొనుగోలుచేసింది. డాటిన్‌ప్లేస్‌లో జట్టులోకి వచ్చిన గార్త్‌ను కూడా గుజరాత్ వదిలేసింది. మరో నలుగురు ప్లేయర్లు 40 లక్షలతో తమ పేరునమోదుచేసుకున్నారు. కనీసం పదిలక్షలతోకూడిన క్రికెటర్లు వేలంలోకి వచ్చారు.







# నాలుగైదేళ్లు నా కెరీర్‌లో బ్లాక్‌డేస్!

## -రవిచంద్రన్ అశ్విన్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా పర్యటనకు టీమిండియా సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ ఎంపికయ్యాడు. పరిమిత ఓవర్ల సిరీస్‌లకు కాకుండా టెస్టులకు మాత్రమే ఎంపికయ్యాడు. వరల్డ్‌కప్ టీమ్‌లో ఉన్నప్పటికీ కేవలం ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడాడు. మెగా టోర్నీకి ఎంపికవుతాడని ఎవ్వరూ అనుకోలేదు. నాలుగేళ్లనుంచి జట్టులో సుస్థిరమైన స్థానం సాధించడంలో ఇబ్బందులు పడుతున్నాడు. తాను మానసికంగా ధృఢంగా మారేందుకు నిపుణులసాయం కూడా తీసుకున్నట్లు అశ్విన్ తెలిపాడు. క్లిష్టపరిస్థితులు ఎదురయినపుడు ఇబ్బంది పడకుండా తట్టుకోగల సమర్థుడినేమీ కాదు. నాలుగైదేళ్లు నా కెరీర్‌లో గడ్డురోజులను చవిచూసానని అన్నాడు. మానసికంగా లంగా మారేందుకు నిపుణులు, ఇతరుల సాయం తీసుకున్నా. తానిప్పుడు ఎంతో ఆత్మవిశ్వాసంతో ఉన్నానని, క్రరికెటర్‌గా వచ్చే ఐదేళ్లు ఎలా ఉండాలనే దానిపై ఎప్పటికప్పుడు సిద్ధమవుతానని అన్నాడు. దానికోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటానన్నాడు. బానయంటింగ్‌లోనూ నాభాగస్వామ్యం అవసరమని భావించినపుడు యుఎస్‌ఎ వెళ్లి బేస్‌బాల్‌తోకూడా ప్రాక్టీస్‌చేసానన్నాడు ఎప్పుడయితే ఆసక్తి పోతుందే ఆక్షణమే గేమ్‌కు వీడ్కోలు చెపుతానన్నాడు. అందరికీ ధననయవాదాలు చెప్పేసి జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభిస్తానని అశ్విన్ అన్నాడు. వన్డేప్రపంచకప్‌ఫైనల్‌లో అశ్విన్‌కు ఛాన్స్‌వస్తుందని భావించినా కెపన్టెన్ రోహిత్‌మార్పులు లేకుండా సెమీస్ జట్టుతోనే బరిలోకి దిగాడు. ఫైనల్‌లో ఆడకపోవడంపై వందలాదిగా సందేశాలు వచ్చాయని, ఒకదశలో ఫోన్ పక్కన పెట్టేశానని అన్నాడు ఛాన్స్‌వస్తే ఫైనల్‌లో ఆడేందుకు తానెప్పుడూ సిద్ధమేనన్నాడు.

# ఒకే ఇంటినుంచి ఇద్దరు గ్రాండ్ మాస్టర్లు




**చెన్నై:** అంతర్జాతీయ చదరంగంలోభారత ప్లేయర్లు ప్రజ్ఞానంద, ఆతడి సోదరి వైశాలిలు అరుదైన ఘనత సాధించారు. ఒకే ఇంటినుంచి ఇద్దరు గ్రాండ్ మాస్టర్లుగా అవతరించి రికార్డు సృష్టించారు. అంతర్జాతీయ చెస్ ఫెడరేషన్ ర్యాంకులప్రకారం వైశాలి 2500ప్లస్ రేటింగ్ పాయింట్లు సాధించి గ్రాండ్ మాస్టర్‌గా వచ్చింది. ఇప్పటికే ఆమె సోదరుడు ప్రజ్ఞానంద గ్రాండ్ మాస్టర్‌గా మారాడు. దీనితో ఒకే ఇంటినుంచి ఇద్దరు గ్రాండ్ మాస్టర్లు ఉన్నట్లయింది.

చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్, కోనేరు హంపి, హారిక ద్రోణవల్లి, బారువా, పెంద్యాల హరికృష్ణ తదితరుల చెంత ఇపుడు వైశాలిచేరింది. తెలుగు చెస్ ప్లేయర్లు హంపి, హారిక తర్వాత మూడో మహిళాగ్రాండ్ మాస్టర్‌గా వైశాలి నిలిచింది. తమిళనాడునుంచి తొలి మహిళా గ్రాండ్ మాస్టర్ మాత్రం వైశాలినే. తమిళనాడు సీఎం వైశాలికి శుభాకాంక్షలు తెలిపారు. వీరిద్దరూక్యాండెట్స్ టోర్నీకి అర్హత సాధించి రికార్డు సృష్టించారన్నాడు. చెస్‌ను క్రీడగా ఎంచుకోవాలనే వారికి నువ్వే స్ఫూర్తి అని తమిళనాడులోమహిళా సాధికారతకు నీవే నిదర్శనమని స్టాలిన్ కొనియాడారు.

# 100 మీటర్ల దూరం వెళ్లిన రింకూ సిక్సర్

**రాయ్‌పూర్:** టీమిండియా నయాబ్యాటింగ్ సెన్సేషన్ రింకూసింగ్ కొత్త రికార్డు సాధించాడు. నాలుగో టి20లో రింకూసింగ్ 29 బంతులతో నాలుగు ఫోర్లు రెండు సిక్స్‌లతో 46 పరుగులుచేసాడు. శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ వంటి బలమైన వికెట్లు పడిన సమయంలోక్రీజులోకి వచ్చిన రింకూ అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. టీమిండియా 174 పరుగులుచేయడంలో కీలకం అయ్యాడు. అయితే ఆమ్యాచ్‌లో రింకూ కొట్టిన ఓ సిక్సర్ ఏకంగా 100 మీటర్ల దూరం వెళ్లింది. దీనితో ఈసిరీస్‌లో భారీ సిక్సర్ కొట్టిన ఆటగాడిగా రింకూ సింగ్‌నిలిచాడు.

మ్యాచ్ అనంతరం తన పవర్‌హిట్టింగ్‌కు గల సీనరకెట్‌ను రింకూ బయటపెట్టాడు. రోజూ వ్యాయామం చేయడం, మంచి ఆహారాన్ని తీసుకోవడమే తన బలానికికారణమని అన్నాడు. మ్యాచ్‌ముగిసాక రింకూసింగ్, జితేష్ శర్మలు పరస్పరం మాట్లాడుకుంటూ నేను నీతో కలిసి జిమ్‌చేస్తున్నానని, మంచి ఫుడ్ తీసుకుంటున్నానని, బరువులు ఎత్తడంకూడా నాకిష్టం. అందుకే సహజంగా నాలో అంతపవర్ ఉంది అని రింకూ జవాబిచ్చాడు. మొత్తంగాచూస్తే 100 మీటర్ల దూరం రింకూసింగ్‌చేసిన సిక్సర్ అందరినీ ఆకట్టుకుంది.

# వాణిజ్యం

# ఎగుమతులపై భారత్ ఫోకస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** నైజీరియా, ఇథియోపియా, ఘనా వంటి సహారా ప్రాంత ఆఫ్రికా దేశాలు, ఇతరత్రా గల్ఫ్ దేశాలకు ఎగుమతులను పెంచుకోవడంపై భారత్ మరింతగా దృష్టిపెడుతోంది.



ఇందులో భాగంగా టారిఫ్‌యేతర అవరోధాలను తొలగించడంపై కేంద్ర వాణిజ్య శాఖ కసరత్తు చేస్తోంది. దీనికోసం గణనీయస్థాయిలో ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలున్న సహారా ప్రాంత దేశాలు, గల్ఫ్ దేశాల్లోని భారతీయ మిషన్‌లతో వర్చువల్ సమావేశాలు నిర్వహించినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఆయా దేశాలతో ఆర్థిక, వ్యాపార సంబంధాలు, ఎగుమతుల స్థితిగతులు, టారిఫ్‌యేతర అడ్డంకులు మొదలైన వాటి గురించి చర్చించినట్లు వివరించారు. సహారా ప్రాంత దేశాలకు సంబంధించి దక్షిణాఫ్రికా, భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2022-23లో దక్షిణాఫ్రికాతో మొత్తం 18.9బిలియన్ డాలర్ల వాణిజ్యం నమోదైంది. ఇందులో 8.5బిలియన్ డాలర్ల ఎగుమతులు ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో నైజీరియా 11.85బిలియన్ డాలర్ల వాణిజ్యం, 5.15 బిలియన్ డాలర్ల ఎగుమతులు, టోగో 6.6 బిలియన్ డాలర్ల వాణిజ్యం, 6 బిలియన్ డాలర్ల ఎగుమతులు, టాంజానియా 6.5 బిలియన్ డాలర్ల వాణిజ్యం, 3.93 బిలియన్ డాలర్ల ఎగుమతులు ఉన్నాయి. మిగతా ఆఫ్రికన్ దేశాల్లో మొజాంబిక్, అంగోలా, కెన్యా ఉన్నాయి. గల్ఫ్‌లో సౌదీ అరేబియా 52.76 బిలియన్ డాలర్లు, ఖతర్ 18.77 బిలియన్ డాలర్లు తదితర దేశాలతో అత్యధికంగా వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. ఎగుమతులకు ఊతమిచ్చే క్రమంలో ప్రధానంగా ఆహారం, ఎలక్ట్రానిక్స్, ఇంజినీరింగ్ వంటి రంగాలు, ప్రధాన మార్కెట్లపై దృష్టిపెట్టాలంటూ ఎగుమతిదార్లకు వాణిజ్య శాఖ సూచించింది. అలాగే అంతర్జాతీయంగా మరిన్ని ఎగ్జిబిషన్స్ వంటివి నిర్వహించవచ్చని పేర్కొంది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో ఎగుమతులు 7శాతం తగ్గి సుమారు 245 బిలియన్ డాలర్లకు, దిగుమతులు దాదాపు 9శాతం తగ్గి 392 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి.

# ముడిచమురుపై తగ్గనున్న విండ్‌ఫాల్ ట్యాక్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2 :** ముడిచమురుపై విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను ప్రతి టన్నుకు తగ్గిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. టన్నుకు 1300 నుంచి ఐదువేల రూపాయల వరకూ తగ్గించనున్నట్లు కేంద్రం సూచనప్రాయంగా వెల్లడించింది. ముడిపెట్రోలియంపై 1300 రూపాయలుగాఉంది. ఈ మొత్తం ఇపుడు ఐదువేల నుంచి 6300 వరకూ తగ్గించేందుకు కేంద్రం కసరత్తులుచేస్తోంది. అలాగే జెట్ ఇంధనంపై సుంకం కూడా కిలో లీటరుకు 1.06 లక్షలుగా ఉంది. ఇపుడు ఆ మొత్తాన్ని 1.11 లక్షలుగా పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేసింది. నడుస్తున్న ధరలను పరిగణనలోనికి తీసుకుని ప్రతి పక్షం రోజులకు ఒకసారి విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను సరిచేస్తుంటారు. ప్రస్తుతం ముడిచమురు ధరలు బ్యారల్‌కు 82 డాలర్లుగా నడుస్తున్న సంగతి తెలిసిందే. గత పక్షంలో ప్రభుత్వం ఈ పన్నును పెట్రోలియంపై 6300 నుంచి 9800 వరకూ తగ్గించింది. అదే డీజిల్‌పై లీటరుకు రెండు రూపాయల నుంచి రూపాయికి తగ్గించింది. ఇక ఎగుమతి చేసే జెట్ ఇంధనంపై పెట్రోలును ఎలాంటి మార్పులు చేయకుండానే ఉంచింది. కేంద్ర ప్రభుత్వం మొదటిసారిగా 2022 జులైలో ఈ పన్ను విధించింది.




పెరుగుతున్న ముడిచమురు ధరలను పరిగణనలోనికి తీసుకుని ఈ పన్ను వసూలు చేసింది. దేశీయ ముడిచమురుపై ఈ ట్యాక్స్‌ను ప్రపంచస్థాయి బెంచ్‌మార్క్ ధరలు బ్యారల్‌కు 75 డాలర్లు దాటి పెరిగితే వసూలుచేసానతరు. డీజిల్, ఎటిఎఫ్ పెట్రోలు ఎగుమతులపై సుంకం పడుతుంది. ఉత్పత్తుల మార్జిన్‌లు బ్యారెల్‌కు 20 డాలర్లు దాటితే ఈసుంకం పడుతుంది. ఆసియా ట్రేడ్‌లో శుక్రవారం ధరలు నష్టాల్లోనే ఉన్నాయి. బ్రెంట్ ముడిచమురరు ఫ్యూచర్ల ఫిబ్రవరినాటి ధరలనుచూస్తే 0.2శాతం దిగజారి బ్యారెల్‌కు 80.72 డాలర్లుగా ఉన్నాయి. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియేట్ ముడిచమురు ధరలు 0.2శాతం తగ్గి 75.84 డాలర్లుగా నడుస్తున్నాయి.

# కస్టమర్లకు పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు గుడ్‌న్యూస్

**ముంబై, డిసెంబరు 2:** బ్యాంకులో డబ్బులు దాచుకోవాలని భావించే వారికి గుడ్‌న్యూస్ అందించింది. స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ గడువును మరింత కాలం పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. దీని వల్ల బ్యాంకులో డబ్బులు ఎఫ్‌డి చేయాలని భావించే వారికి ఊరట కలుగుతుందని చెప్పుకోవచ్చు. ప్రభుత్వ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటిగా ఉంటూ వస్తున్న పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు తాజాగా గుడ్ న్యూస్ అందించింది. బ్యాంకు స్పెషల్ ఎఫ్‌డి స్కీమ్ టెన్యూర్ 444 రోజులు. ఈ పథకం గడువు సాధారణంగా నవంబరు 30తో ముగియాల్సి ఉంది. అయితే ఇప్పుడు దీని గడువును 2024 జనవరి 31వరకు పొడిగించారు. అంటేమరో రెండు నెలల పాటు ఈస్కీమ్ అందుబాటులో ఉంటుందని చెప్పుకోవచ్చు.




# సావరిన్ గోల్డ్ బాండ్లను ఇలా రిడీమ్ చేయండి!

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశంలోని దాదాపు అందరూ గోల్డ్‌లో ఇన్వెస్ట్ చేయడానికి ఆసక్తి చూపుతారు. అయితే ఫిజికల్ గోల్డ్ స్టోరేజ్, ఇన్సూరెన్స్ వంటి అదనపు బాధ్యతలు ఉంటాయి. కానీ ఇలాంటి ఇబ్బందులు ఏవీ లేకుండా ఫిజికల్ గోల్డ్‌కి ప్రత్యామ్నాయంగా వచ్చిన సావరిన్ గోల్డ్ బాండ్‌లు చాలా పాపులర్ అయ్యాయి. సావరిన్ గోల్డ్ బాండ్లు ఒక ప్రత్యేకమైన ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్. ఇందులో పెట్టుబడిదారుల ఫిజికల్ గోల్డ్ లేకుండానే గోల్డ్‌లో ఇన్వెస్ట్ చేయవచ్చు. ప్రభుత్వం జారీచేసిన, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్వహించే ఈ బాండ్లు మెచ్యూరిటీ తర్వాత నగదు అందిస్తాయి. పెట్టుబడిదారులు ఎస్‌జిబిలతో రెండు రిడమ్షన్ ఆప్షన్‌లు పొందుతారు. అవి ప్రీమెచ్యూర్ రిడమ్షన్, రిడమ్షన్ ఆన్ మెచ్యూరిటీ. బాండ్ జారీ చేసిన తేదీ నుంచి ఐదు సంవత్సరాల తర్వాత ప్రీ మెచ్యూర్ రిడమ్షన్ సాధ్యమవుతుంది. అయితే ప్రామాణిక మెచ్యూరిటీ పీరియడ్ ఇష్యూ తేదీ నుంచి ఎనిమిది సంవత్సరాలు. పూర్తి కాలానికి ముందు పెట్టుబడి నుంచి నిష్క్రమించాలని చూస్తున్న వారికి, ప్రీ మెచ్యూర్ రిడమ్షన్ ఆప్షన్ ఉంటుంది. కూపర్ పేమెంట్ తేదీకి ముప్పై రోజుల ముందు పెట్టుబడిదారులు సంబంధిత బ్యాంకు, ఎస్‌హెచ్‌సిఐఎల్ ఆఫీసులు, పోస్టాఫీసు లేదా ఏజెంట్‌ను సంప్రదించవచ్చు. కూపన్ పేమెంట్ తేదీకి కనీసం ఒక రోజు ముందు ఈ ప్రాసెస్ ప్రారంభించడం అవసరం. ప్రీమెచ్యూర్ రిడమ్షన్ ద్వారా వచ్చే ఆదాయం పెట్టుబడిదారు అందించిన బ్యాంకు అకౌంట్‌లో జమ అవుతుంది. బాండ్ మెచ్యూర్ కావడానికి ఒక నెల ముందు పెట్టుబడిదారులు ముందస్తు నోటీసు అందుకుంటారు. మెచ్యూరిటీ తేదీలో, మునుపటి మూడు పని దినాలలో బంగారం సగటు ముగింపు ధర ఆధారంగా లింక్ చేసిన బ్యాంకు అకౌంట్‌కు రిడమ్షన్ మొత్తం క్రెడిట్ చేస్తారు. రీపేమెంట్ తేదీకి ముందు మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛతతో బంగారం ముగింపు ధర సాధారణ సగటు ద్వారా రిడమ్షన్ ధర నిర్ణయిస్తారు. ఇండియా బులియన్ అండ్ జ్యుయెల్లర్స్ అసోసియేషన్ లిమిటెడ్ ఈ ధరలను ప్రచురిస్తుంది. ఎస్‌జిబిలకు టాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ ఉండదు. అయితే పన్ను చట్టాలను పాటించడం పెట్టుబడిదారుల బాధ్యత. ఎస్‌జిబి సురక్షితమైన పెట్టుబడి మార్గాన్ని అందిస్తున్నప్పటికీ, బంగారం మార్కెట్ ధర తగ్గితే కేపిటల్ లాస్ అయ్యే ప్రమాదం ఉంది. అయితే పెట్టుబడిదారులు మొదట్లో చెల్లించిన బంగారం యూనిట్లపరంగా నష్టపోరని గమనించడం చాలా ముఖ్యం.




# 5 బ్యాంకులపై ఆర్‌బిఐ జరిమానా

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించే సంస్థ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గత కొన్ని నెలలుగా ఆర్‌బిఐ చిన్న తప్పులను కూడా అస్సలు ఉపేక్షించడం లేదు. తాజాగా దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకుగా కొనసాగుతున్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బ్యాంకు ఆఫ్ అమెరికాతో పాటు మరో మూడు కో-ఆపరేటివ్ బ్యాంకులపై నిబంధనలు ఉల్లంఘించినందుకు చర్యలు చేపట్టింది. ఎన్‌ఆర్‌ఐల నుంచి డిపాజిట్లు సేకరణ విషయంలో రూల్స్ అతిక్రమించినందుకు హెచ్‌డిఎఫ్‌సి, బ్యాంకు ఆఫ్ అమెరికాలపై రూ.10వేల చొప్పున ఫైన్ విధించింది. ఇవి ఫెమా చట్టాలను ఉల్లంఘించాయని సెంట్రల్ బ్యాంకు పేర్కొంది. మానిటరీ పెనాల్టీ విధించడానికి ముందు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సదరు సంస్థలకు ముందుగా షోకాజ్ నోటీసులు జారీచేసింది. దీనికి సదరు బ్యాంకింగ్ సంస్థలు రాతపూర్వకంగా బదులిచ్చిన తర్వాత చర్యలు వచ్చాయి. ఇక కో-ఆపరేటివ్ బ్యాంకుల విషయానికి వస్తే ఇతర బ్యాంకులతో డిపాజిట్లను ఉంచడం విషయంపై గుజరాత్‌లోని ధృంగాధ్ర పీపుల్స్ కో-ఆపరేటివ్ బ్యాంకుపై రూ.లక్షజరిమానా విధించబడింది. అలాగే నిబంధనలు పాటించనికారణంగా బీహార్‌లోని పాట్లీపుత్ర సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకుపై రెగ్యులేటర్ రూ.1.50 లక్షల జరిమానా విధించింది. చివరిగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని మండల్ నాగరిక్ సహకారి బ్యాంకుకు నిబంధనలు పాటించనందుకు రిజర్వ్ బ్యాంకు 1.50 లక్షల రూపాయల జరిమానాను విధించింది.



# దేశంలో తగ్గిన నిరుద్యోగ రేటు..

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశవ్యాప్తంగా సెప్టెంబర్ త్రైమాసికంలో పట్టణ ప్రాంతాల్లో 15 యేళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారి నిరుద్యోగిత రేటు 6.6శాతానికి తగ్గింది. గతేడాది ఇదే కాలంలో ఇది 7.2శాతం నమోదైంది. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్‌ఎస్‌ఎస్‌ఒ) ప్రకారం, గత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో నిరుద్యోగిత రేటు 6.8 శాతంగా ఉండగా, ఏప్రిల్-జూన్‌లో 6.6శాతంగా ఉంది. పట్టణ ప్రాంతాల్లోని స్త్రీలలో 15 యేళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో నిరుద్యోగం రేటు 2023-24 ఆర్థిక సంవత్సరం జులై-సెప్టెంబర్‌లో 8.6శాతానికి వచ్చి చేరింది. యేడాది క్రితం ఇదే త్రైమాసికంలో 9.4శాతంగా ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్‌లో 9.1శాతం, జనవరి-మార్చిలో 9.2 శాతం, అక్టోబరు- డిసెంబర్ 9.6శాతం నమోదైంది. పట్టణ ప్రాంత పురుషులలో నిరుద్యోగిత రేటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై-సెప్టెంబర్‌లో 6శాతానికి తగ్గింది. యేడాది క్రితం ఇదే త్రైమాసికంలో ఇది 6.6శాతంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్‌లో 5.9శాతం ఉంది. 2022-23 జనవరి-మార్చిలో 6శాతం, అక్టోబర్-డిసెంబర్‌లో 6.5శాతంగా నమోదైంది. 2023 జులై-సెప్టెంబర్‌లో పట్టణ ప్రాంతాలలో 15 యేళ్లు, అంతకంటేఎక్కువ వయస్సు గల వ్యక్తుల్లో క్రియాశీల శ్రామికశక్తి 49.3శాతానికిపెరిగింది. యేడాది క్రితం ఇదే కాలంలో ఇది 47.9శాతంగా ఉంది. 2023 ఏప్రిల్-జూన్‌లో 48.8శాతం, 2022-23 ఆర్థికసంవత్సరం జనవరి-మార్చిలో 48.5శాతం, అక్టోబర్-డిసెంబర్‌లో 48.2శాతం నమోదైంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.